ది క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక
బుధవారం, అక్టోబర్ 30, 2024 | సంపుటి - 20 | సంచిక 34 | వెల - 4రూ | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## ఫ్యూచర్ సిటీకి వేగంగా కసరత్తు

**పలు రకాలుగా యంగ్ ఇండియా నమూనాలు**

**సిఎం రేవంత్ రెడ్డి కసరత్తు**

హైదరాబాద్ : ఫ్యూచర్ సిటీ పనులకు వేగంగా అడుగులు పడుతున్నాయి. భూసేకరణ, రహదారుల నిర్మాణానికి సంబంధించి ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయి. అంతర్జాతీయ ప్రమాణా లతో అధునాతన హంగులతో 'యంగ్ ఇండియా స్కిల్స్ యూని వర్సిటీ'ని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2లో

విలేకరులు కావలెను
అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న ది క్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును
రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
వివరాలకు సంప్రదించండి 6305584064

## మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్ కోసం

# వెనకడుగు వేసే ప్రసక్తి లేదు

## మూసీ ప్రాంతంలో పాదయాత్రచేస్తా



**దీపావళి ముందు జన్వాడలో సారాబుడ్లు**

**మద్యంతో కెటిఆర్ దీపావళి వేడుకలు**

**దావత్ అయితే క్యాసినో కాయిన్స్ ఎలా వచ్చాయి**

**తప్పు చేయకుంటే రాజ్ పాకాల ఎందుకు తప్పించుకున్నారు**

**నవంబర్ 1న మూసీ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేస్తాం**

**మల్లన్న సాగర్ నుంచి హిమాయత్ సాగర్‌కు నీటి తరలింపు**

**త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం**

**ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరిస్తాం**

**ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై విచారణ**

**విచారణ విషయంలో కక్షసాధింపు ఉండదు**

**మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ**

దీపావళి అంటే ఎవరైనా చిచ్చుబుడ్లు కాలుస్తారు. కానీ, జన్వాడ ఫామ్‌హౌస్‌లో మాత్రం సారాబుడ్లు బయటికొచ్చాయి. అనధికార విదేశీ మద్యంతో కేటీఆర్ దీపావళి జరుపుకొంటున్నారా? జన్వాడ ఫామ్‌హౌస్‌పై భారాస కట్టుకథలు హాస్యాస్పదం. ప్రభుత్వం చేసే మంచి పనులకు మీడియా సహకరించాలి.. అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల విందుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. మంగళవారం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు.

హైదరాబాద్ :

మాకు దీపావళి అంటే చిచ్చు బుడ్లు.. వాళ్లకు మాత్రం సారా బుడ్లు' అని విమర్శించారు. దీపావళి దావత్ అలా చేస్తారని తమకు తెలియదని ఎద్దేవా చేశారు. ఏమీ చేయకపోతే రాజ్ పాకాల ఎందుకు పారిపోయారని ప్రశ్నించారు. ముందస్తు బెయిల్ ఎందుకు అడిగారని నిలదీశారు. ఇంటి దావత్‌లో క్యాసినో కాయిన్స్, విదేశీమద్యం ఎందుకని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మూసీ పరివాహకంలో సమయం వచ్చినప్పుడు పాయాత్ర చేస్తా. అవసరమైతే వాడపల్లి నుంచి వికారాబాద్ వరకు పాదయాత్ర చేస్తా. భారాస అక్రమ సొమ్ముతో సామాజిక మాధ్యమాల్లో విష ప్రచారం చేస్తోంది. ఎంతో ఆలోచించి హైడ్రాను రంగంలోకి దించాం. హైడ్రాపై దేశమంతా తెలిసేలా భారాస ప్రచారం చేసింది. హైడ్రా వల్ల రియల్ ఎస్టేట్ పడిపోయిందనడం సరికాదు.. దేశ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో స్తబ్ధత వచ్చింది. సినిమాల్లో రాజమౌళి, వర్మ.. ఇద్దరిది వేర్వేరు స్టయిల్. రాజకీయాల్లో నా స్టైల్ నాది.. కేటీఆర్ స్టైల్ కేటీఆర్‌ది. రాజకీయంగా కేసీఆర్ పనైపోయింది. రూ.7.50 లక్షల కోట్ల అప్పులు కేసీఆర్ మిగిల్చి వెళ్లారు. రుణమాఫీలో సాంకేతిక 2లో

## వారం రోజుల్లో కెటిఆర్ క్షమాపణలు

# చెప్పాలి

### లీగల్ నోటీసులకు సమాధానం ఇచ్చిన బండి సంజయ్



హైదరాబాద్ : కేటీఆర్ లీగల్ నోటీసులకు కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటుగా సమాధానం ఇచ్చారు. నోటీసుల్లో కేటీఆర్ ఆరోపణలు అవాస్తవమని అన్నారు. కేటీఆర్ పేరును తాను ఎక్కడా ప్రస్తావించలేదన్నారు. కేటీఆర్ తన లీగల్ నోటీసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగతంగా ఎవరి పైన విమర్శలు చేయడం తన ఉద్దేశం కాదన్నారు.. రాజకీయాల్లో ఒకరినొకరు విమర్శలు చేసుకోవడం సహజమన్నారు. ఏడు రోజుల్లో కేటీఆర్ తన ఆరోపణలకు క్షమాపణలు చెప్పాలని లేకపోతే.. తాను చట్టపరమైన చర్యలు తీసుకుంటానని చెప్పారు. 2లో



## రైల్వే ప్రయాణికులకు ఇండియన్ రైల్వేస్ గుడ్‌న్యూస్

ఢాకా : దీపావళి పండగకు ముందు రైల్వే ప్రయాణీకులకు ఇండియన్ రైల్వేస్ గుడ్‌న్యూస్ చెప్పింది. దీపావళి పండుగ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో 200 కొత్త రైళ్లను ప్రకటించింది. పండగ వేళ దేశవ్యాప్తంగా ప్రజలు తమ స్వస్థలాలకు వెళ్తుంటారు. ఈ సమయంలో ఉండే రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వేస్ ఈ కీలక ప్రకటన చేసింది. ప్రయాణీకులను సురక్షితంగా, సకాలంలో వారి గమ్య స్థానాలకు చేర్చేందుకు ఈ రైళ్లను ప్రవేశపెట్టింది. దేశంలోని అన్ని ప్రాంతాలకు ఈ ట్రైన్స్ నడపనున్నట్టు పేర్కొంది. న్యూఢిల్లీ, పాట్నా, అహ్మదాబాద్, లక్నో, రోహ్‌తక్, పూణే 2లో

# డిసెంబర్‌లో మిగిలిన వారికీ రుణమాఫీ

**దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇళ్లు**

**పత్తి తూకంలో మోసం చేస్తే తోక కట్ చేస్తాం**

**మంత్రిపొంగులేటి సుధాకర్ రెడ్డి వెల్లడి**



ఖమ్మం : అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. మిగిలిన రైతులకు కూడా ఇది వర్తిస్తుందని అన్నారు. ఎవరైనా తమకు రుణమాఫీ జరగకుంటే అధికారులతో సంప్రదించాలని అన్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడారు. డిసెంబర్‌లోపే రూ.13 వేల కోట్ల రుణమాఫీ అమలు చేస్తాం అని అన్నారు. అర్హత ఉన్న పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను దీపావళి కానుకగా ఇవ్వబోతున్నాం. నాడు రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు ఎలా ఇళ్లు కట్టించారో ఇప్పుడూ అలాగే ఇస్తాం అని హామీ ఇచ్చారు. రైతులు తీసుకొచ్చిన పత్తిలో కోత విధిస్తే సహించేది లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వేబ్రిడ్జి కాటాలో తేడా వస్తే మిల్లు సీజ్ చేయిస్తామని హెచ్చరించారు. ఈ సంవత్సరం అధిక వర్షాలతో రైతులు పత్తి పంట నష్టపోయారు. అయితే రైతులకు నష్టం రాకుండా తొమ్మిది సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. ఇది రైతు పక్షపాత ప్రభుత్వం. వారికి ఎక్కడా ఇబ్బంది కలగకూడదని విప్లవాత్మక మార్పులు చేశాం. ఇప్పటికే రూ.18వేల కోట్ల రుణమాఫీ చేశాం. రుణమాఫీపై ప్రతిపక్షాలు కారుకూతలు కూస్తున్నాయి. సన్నరకం వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పాం.. ఇవ్వబోతున్నాం. ధాన్యంలో తేమ శాతం కోసం ఎండబెట్టుకుని తీసుకెళ్లాలి.

మిగతా 2లో

## పార్ముల ఈ కార్ రేస్ నిర్వహణలో

# నిధుల గోల్‌మాల్

**కెటిఆర్ వ్యక్తిగతంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహణ**

**నిధుల గోల్‌మాల్‌పై ఎసిబికి మున్సిపల్ శాఖ ఫిర్యాదు** 2లో




## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పొన్నం

**కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు రాకుండా చూడాలి**

### మంత్రి పొన్నం ప్రభాకర్



సిద్దిపేట : సన్న వడ్లకు ఈ సీజన్ నుంచే రూ. 500 బోనస్ ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. పత్తి, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు తూకం పేరిట రైతులను మోసం చేసే వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నవంబర్, డిసెంబర్ లోపు రూ. 2లక్షల లోపు రైతుల అందరికి రుణమాఫీ జరుగుతుందన్నారు మంత్రి పొన్నం. 2లో

# రేవంత్ ప్రభుత్వంతో అప్రమత్తంగా ఉండాలి



**తప్పుడు కేసులతో బెదిరింపులు తప్పడం లేదు**

**పార్టీ శ్రేణులకు కెటిఆర్ హెచ్చరిక**

హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తిగా విఫలమయ్యారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తమ వైఫల్యాలను, అవినీతిని ఎండగడుతున్నందుకు బీఆర్ఎస్ పార్టీ మీద వాళ్లు అసహనంతో ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తిచూపడంలో మద్దతు పలికిన బీఆర్ఎస్ నాయకులు, సోషల్‌మీడియా వారియర్స్‌కు ఈ సందర్భంగా కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. గత రెండు రోజులుగా మనం చూసింది సుదీర్ఘమైన రాజకీయ కక్ష సాధింపుల ప్రహసనంలో తొలి అంకం మాత్రమే అని కేటీఆర్ అన్నారు.రానున్న రోజుల్లో అనేక విధాలుగా బురదజల్లేందుకు ప్రయత్నిస్తారని చెప్పారు. అందుకే ఈ కుట్రలు, 2లో

# ఫ్యూచర్ సిటీకి వేగంగా కసరత్తు

దీని నిర్మాణానికి మెగా సంస్థ ముందుకు వచ్చింది. ఈ క్రమంలో సిఎం రేవంత్ సమక్షంలో ఒప్పందం కూడా జరిగింది. ఈ క్రమంలో ఇక పనులు కూడా వేగం పుంజుకోనున్నాయి. సిఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా దీనిని రూపొందించారు. అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. మెగా కంపెనీ రావడంతో నిర్మాణాలకు సంబంధించి పలు నమూనాలను సర్కారు తయారు చేయించింది. ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలతో యూనివర్సిటీ క్యాంపస్‌ను దేశంలో అందరి దృష్టిని ఆకర్షించేలా నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాజాగా ఆర్కిటెక్ట్ ఇంజినీర్లకు, నిర్మాణ బాధ్యతలు చేపట్టిన మేఘా కంపెనీ ప్రతినిధులకు సూచించారు. నవంబరు 6వ తేదీన పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఎనిమిది నుంచి పది నెలల్లోగా ఈ భవనాల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణానికి మేఘా కంపెనీ ఇటీవలే రూ.200 కోట్ల విరాళం అందించింది. అదానీ కంపెనీ సైతం రూ.100 కోట్ల విరాళం అందజేసింది. వీటితోపాటు వివిధ కార్పొరేట్ కంపెనీల భాగస్వామ్యం, విరాళాల ద్వారా సమీకరించిన నిధులతో కార్పస్ ఫండ్‌ను ప్రభుత్వం జమ చేస్తోంది. వీటితో యూనివర్సిటీ నిర్వహణకు భవిష్యత్తులో ఆర్థికపరమైన ఇబ్బంది తలెత్తకుండా చూడాలని ప్రభుత్వం భావిస్తోంది. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని మీర్‌ఖాన్‌పేట సమీపంలో దాదాపు 57 ఎకరాల విస్తీర్ణంలోని యూనివర్సిటీ స్థలంలో అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్‌తోపాటు.. అకడమిక్ బ్లాక్, వర్క్ షాప్‌లు, బాలికలు, బాలురకు వేర్వేరుగా వసతి గృహాలు, డైనింగ్ హాల్, స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. వీటితోపాటు ఆడిటోరియం, లైబ్రరీ, సువిశాల మైదానం, పార్కింగ్ ఏరియా ఉండేలా ఈ డిజైన్లు రూపొందించారు. సువిశాల ప్రాంగణంలో ఎక్కువ ఖాళీ స్థలం, పచ్చదనం ఉండేలా నమూనాలు తయారు చేయించారు. ఆరు వేల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ, వసతి సదుపాయాలు ఉండేలా క్యాంపస్‌లో నిర్మాణాలను చేపట్టనుంది. అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్లను అమర్చనున్నారు.వీటితోపాటు విద్యుత్తు వినియోగం తగ్గించేలా.. ఏసీల వాడకం లేకుండా కొన్ని భవనాల్లో గాలి, వెలుతురు ఉండేలా అధునాతన డిజైన్లు రూపొందించారు. స్కిల్స్ యూనివర్సిటీకి శంషాబాద్ విమానాశ్రయంతోపాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి సులభంగా చేరుకునేందుకు వీలుగా కొత్త రహదారి నిర్మించాలని టీజీఐఐసీ, హెచ్ఎండీఏ, రహదారులు భవనాల శాఖల అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్) ఎగ్జిట్ 13 రావిర్యాల నుంచి కొంగరకలాన్ మీదుగా మీర్‌ఖాన్‌పేట్.. అక్కడి నుంచి ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి వద్ద రీజనల్ రింగ్‌రోడ్‌ని అనుసంధానం చేస్తూ 40 కిలోమీటర్ల రహదారిని అందుబాటులోకి తీసుకుని రానున్నారు. ఈ రహదారిని ఓఆర్ఆర్‌లా 200 అడుగుల వెడల్పుతో నిర్మించనున్నారు. రావిర్యాల నుంచి ఆకుతోటపల్లి వరకూ ఉన్న మార్గంలో కొన్ని గ్రామాల నుంచి ఈ రహదారి వెళ్లనుండగా.. భూసేకరణపై రెవెన్యూ అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మొత్తంగా ఫ్యూటచర్ సిటీలో ఈ వర్సిటీ కీలకం కానుంది.

# అక్రమంగా ప్లాటు ఆక్రమణ...రిజిస్ట్రేషన్

### సబ్ రిజిస్ట్రార్ జ్యోతి అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

హైదరాబాద్ : అక్రమంగా ఆక్రమించిన భూమికి రిజిస్టర్ చేసిన సికింద్రాబాద్ సబ్ రిజిస్ట్రార్ జ్యోతిని జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేశారు. మేడ్చల్ కోర్టులో పోలీసులు మంగళవారం హాజరుపరచగా, 14 రోజుల పాటు రిమాండ్ విధించింది. సుభాష్ నగర్‌లో 200 గజాల స్థలాన్ని నకిలీ పత్రాలతో బీఆర్ఎస్ నేత పద్మాజా రెడ్డి కబ్జా చేయగా. బీఆర్ఎస్ హయాంలో కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసిన జ్యోతి నకిలీ పత్రాలతో ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేయడానికి సహకరించింది. కాగా ఇదే కేసులో ఇటీవల పద్మజా రెడ్డిని అరెస్ట్ చేసి పోలీసులు రిమాండ్‌కు తరలించారు. తాజాగా ఈ కేసులో జ్యోతిని పోలీసులు అరెస్ట్ చేసి ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నారు. ఓ ఖాళీ స్థలంపై కన్నేసిన కొందరు.. ఏకంగా ఆ స్థల యజమాని మృతి చెందినట్లు నకిలీ ధ్రువపత్రాన్ని సృష్టించారు. సబ్ రిజిస్ట్రార్ సాయంతో రిజిస్ట్రేషన్ పూర్తి చేశారు. ఇందులో కీలక సూత్రధారిగా ఉన్న బారాస మహిళా నేత, మరో ఐదుగురిని ఇప్పటికే అరెస్టు చేసిన పోలీసులు జ్యోతిని మంగళవారం అరెస్టు చేసి మేడ్చల్ కోర్టులో హాజరుపర్చగా న్యాయస్థానం ఆమెకు 14 రోజుల రిమాండ్ విధించింది. ఉప్పుగూడ హనుమాన్‌నగర్‌కు చెందిన లెండ్యాల సురేశ్‌కు సుభాష్‌నగర్-వెంకట్రాద్రినగర్‌లో 200 గజాల స్థలం ఉంది. ఆ స్థలం ఖాళీగా ఉన్నట్లు సుభాష్‌నగర్‌కు చెందిన భారాస మహిళా నేత పద్మజారెడ్డి, అలియాస్ కుత్బుల్లాపూర్ పద్మక్క(32) గుర్తించింది. హయత్‌నగర్‌కు చెందిన రేపాక కరుణాకర్(34)ను సంప్రదించింది. రూ.3.50 లక్షలు చెల్లించి నకిలీపత్రాల తయారీకి ఒప్పందం చేసుకుంది. ఇంటి యజమాని 1992లోనే మృతి చెందినట్లు మరణ ధ్రువపత్రం సృష్టించారు. రవిశంకర్ అనే వ్యక్తిని అతడి కుమారుడిగా సృష్టించారు. ఆధార్ కేంద్రం ఆపరేటర్‌గా గగనం నరేంద్ర(25) సహకారంతో హరీశ్ అనే వ్యక్తిని రవిశంకర్‌గా చూపించేందుకు నకిలీ పాన్‌కార్డు తయారు చేయించారు. దాంతో ఆధార్‌లో పేరు మార్పులు చేశారు. 2023 ఫిబ్రవరిలో కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం అప్పటి అధికారి జ్యోతి సాయంతో పద్మజారెడ్డి సోదరి నాగిరెడ్డి కోమలకుమారికి ఈ స్థలాన్ని రవిశంకర్ విక్రయించినట్లు రిజిస్ట్రేషన్ పూర్తి చేయించారు. నిందితుల వద్ద పోలీసులు నకిలీ పత్రాలు, ల్యాప్‌టాప్‌లు, స్కానర్ తదితర పరకరాలను స్వాధీనం చేసుకున్నారు. స్థల యజమాని లెండ్యాల సురేశ్ ఫిర్యాదుతో స్థలం కబ్జా బాగోతం బయటికొచ్చింది.

# తెలంగాణ పోలీసులకు దీపావళి శుభవార్త

### సరెండర్ లీవ్‌ల బడ్జెట్ రూ.182.48 కోట్లు విడుదల

హైదరాబాద్ : తెలంగాణ పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం దీపావళి శుభవార్త తెలిపింది. పోలీస్ సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్‌ల బడ్జెట్ రూ.182.48 కోట్లను మంజూరు చేసింది. సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టిల ఆదేశాల మేరకు ఆర్థికశాఖ ఉత్తర్వులను జారీ చేసింది. ఎంతోకాలంగా పోలీస్ సిబ్బంది ఎదురుచూస్తున్న సరెండర్ లీవ్‌లకు సంబంధించిన బడ్జెట్‌ను విడుదల చేయడంపై పోలీస్ అధికారుల సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. మిగిలిన బకాయిలను దశలవారీగా త్వరితగతిన మంజూరు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. ఇంతకాలం పోలీసు సిబ్బందికి సరెండర్ డబ్బులు సకాలంలో అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారాలు, సెలవులు, పండగలు... ఇతర ముఖ్యదినాల్లో సైతం పోలీసులు విధులు నిర్వహించాల్సి ఉంటుంది. గతేడాది జూలై, నవంబర్, ఈ ఏడాది జనవరికి సంబంధించిన డబ్బులు చాలా మంది పోలీసు సిబ్బందికి అందలేదు. నెలలో 30 రోజులూ డ్యూటీలో ఉండాల్సిందే. అందుకే వీరికి ప్రభుత్వం ప్రోత్సాహకంగా సరెండర్ లీవ్స్ పేరుతో ప్రోత్సాహకం అందిస్తోంది. దీనికి తోడు ఆరు నెలలుగా టీఏ, నాలుగేళ్లుగా డీఏలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సరెండర్స్‌పై ఆశలు చిగురిస్తున్నాయి. తాజాగా ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో పోలీసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్ కోసం

# వెనకడుగు వేసే ప్రసక్తి లేదు

లోపాలు ఉన్నవి మాత్రమే ఆగాయి. 10 నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. టీజీపీఎస్సీ నియామకాల్లో 90శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలకే. నాది చిన్నవయస్సు.. రాజకీయంగా ఇంకా భవిష్యత్తు ఉంది. అణచివేతతో ప్రజాగ్రహాన్ని మూటగట్టుకోలేను. అందరి విషయం లోనూ ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరిస్తాం అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై విచారణ జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విచారణ విషయంలో కక్షసాధింపు ఉండదని తేల్చిచెప్పారు. దర్యాప్తు సంస్థల నివేదికల ఆధారంగానే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. రాజకీయంగా నష్టం జరిగినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రజలకు చేయాలనుకున్న మేలు చేసి తీరతామని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. మూసీపై ముందడుగే.. వెనకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు. నిర్ణయం తీసుకునే ముందే వెయ్యిసార్లు ఆలోచిస్తామని అన్నారు. నిర్ణయం తీసుకున్నాక వెనక్కి తగ్గేదే లేదని తేల్చిచెప్పారు. నవంబర్ 1వ తేదీన మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు పనులు మొదలు పెడుతున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తొలుత బాపూఘాట్ నుంచి పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. నవంబరులో ప్రాజెక్టు పనులకు టెండర్లు పిలుస్తామని చెప్పారు. ప్రాజెక్టు పనులపై ప్రతిపక్షాలతో చర్చలకు సిద్ధమన్నారు. త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్టు సీఎం తెలిపారు. భారాస నేతలు మూసీ పునరుజ్జీవంపై అభ్యంతరాలను తెలియజేయాలి. నన్ను కలవడానికి ఇబ్బంది అయితే మంత్రులు, అధికారులను కలిసి చెప్పొచ్చు. బాపూఘాట్ నుంచి వెనక్కి 21 కి.మీ అభివృద్ధి చేస్తాం. మల్లన్న సాగర్ నుంచి మూసీకి నీరు తరలిస్తాం. మల్లన్నసాగర్ నుంచి గోదావరి నీటి తరలింపునకు నవంబరులో టెండర్లు పిలుస్తాం. మూసీ అభివృద్ధి అధ్యయనానికి నగర ప్రజాప్రతినిధులను పంపుతాం. నగర ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లను సియోల్‌కు పంపుతాం. మూసీ పునరుజ్జీవంపై కావాలనే చర్చకు తెరలేపాను. ఈ చర్చ కారణంగా ప్రజలకు అవగాహన కలిగింది. మూసీని బాగు చేసేవాడొకడు వచ్చాడని ప్రజలకు తెలిసింది. ఈ ప్రాజెక్టు ద్వారా పర్యాటకం అభివృద్ధి చెందుతుందని సిఎం రేవంత్ వివరించారు. మూసీ కోసం భూములిచ్చేవారికి వందశాతం సంతృప్తి చెందేలా ప్యాకేజీ ఇస్తాం. ప్రజలను కష్టపెట్టి భూములు తీసుకోబోం. .బాపూఘాట్ దగ్గర బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మిస్తామని తెలిపారు. బాపూఘాట్ దగ్గర అభివృద్ధి కోసం ఆర్మీ స్థలం అడిగామని చెప్పారు.15 రోజుల్లో ఎస్టీపీలకు టెండర్లు వేస్తామని తెలిపారు. మూసీ వెంట అంతర్జాతీయ వర్సిటీ, గాంధీ ఐడియాలజీ సెంటర్..రీక్రియేషన్ సెంటర్, నేచర్ క్యూర్ సెంటర్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. మల్లన్న సాగర్ నుంచి గోదావరి జలాలను తెచ్చి గండిపేటలో పోస్తామని తెలిపారు. దీనికి సంబంధించి ట్రంక్ లైన్ కోసం నవంబర్ మొదటి వారంలో టెండర్లు పిలుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రాజెక్టును ఎన్జీవోలు వ్యతిరేకిస్తే అర్థం ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస ఎందుకు వ్యతిరేకిస్తుందో అర్థం కావట్లేదు. కేటీఆర్ ప్రపంచస్థాయి మేధావిని అనుకుంటారు. మూసీని బాగు చేసే అంశంలో కేటీఆర్ తన ఆలోచనలు చెప్పొచ్చు. అంతర్జాతీయ అవగాహన ఉన్న ఆయనకు మూసీని ఎలా బాగు చేయాలో తెలియదా? ఈ ప్రాజెక్టుపై కేటీఆర్ నుంచి సలహాలు ఆహ్వానిస్తున్నా. కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల తమ ప్రతిపాదనలు తెలపాలి. నేను ఫుట్‌బాల్ ప్లేయర్‌ని.. గేమ్ ప్లాన్‌పై నాకు స్పష్టత ఉంది. 55 కి.మీ మూసీ పునరుజ్జీవం పూర్తయితే అద్భుతనగరం ఆవిష్కృతమవుతుందని వివరించారు. ముఖ్యమంత్రి అవ్వాలనుకున్న నా కల నెరవేరింది. ముఖ్యమంత్రి పదవి కంటే పెద్ద కలలు నాకు వేరే ఏమీ లేవు...అందువల్ల వచ్చిన అవకాశంతో మంచి చేయాలన్న సంకల్పంతో ఉందుకు సాగుతున్నామని అన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినా.. నేను రుణమాఫీ చేశా. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నాం. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం.. ఫీజు రీయింబర్స్ మెంట్ చేశాం అని అన్నారు.

# వారం రోజుల్లో కెటిఆర్ క్షమాపణలు చెప్పాలి

ఒటీఆర్ నోటీసులకు బదులిచ్చా..తిరిగి తాను కూడా నోటీసులిస్తానని బండి సంజయ్ చెప్పారు. బూతులు తిట్టే వాళ్లు నోటీసులివ్వడమేంటని బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ బావమరిది మందు దందాలో దొరికితే బీఆర్ఎస్ నేతలు ధర్నా చేయడమేంటని ప్రశ్నించారు. కేసీఆర్ లేకపోతే కేటీఆర్ ను ఎవరూ పట్టించుకోరన్నారు. బీజేపీ మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు ..కానీ పేదల జోలికి వస్తూ ఊరుకోమన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు వెంటాడుతామని చెప్పారు. బీఆర్ఎస్ ను నామ రూపాల్లేకుండా చేస్తామని బండి సంజయ్ హెచ్చరించారు.

# రైల్వే ప్రయాణికులకు ఇండియన్ రైల్వేస్ గుడ్‌న్యూస్

ముంబైతో పాటు ఇతర ప్రధాన స్టేషన్లను అనుసంధానిస్తూ ఈ సర్వీసులను నడపనున్నట్టు పేర్కొంది. ఈ కొత్త రైళ్లకు తోడు పండుగ సీజన్‌లో మరింత మంది ప్రయాణీకుల సౌకర్యార్థం అక్టోబర్ 29, 30 తేదీల్లో ప్రత్యేక రైళ్లు నడపనున్నట్టు పేర్కొంది. రైళ్లకు సంబంధించిన సమాచారాన్ని ఎక్స్ ద్వారా వెల్లడించింది. 7000 ప్రత్యేక రైళ్లు దీపావళి, ఛత్ పూజ సమయంలో ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం 7,000 ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ రైళ్ల ద్వారా రోజుకు అదనంగా రెండు లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. దీపావళి నేపథ్యంలో స్టేషన్లలో రద్దీని నియంత్రించేందుకు గత ఆదివారం ఇండియన్ రైల్వేస్ కీలక ప్రకటన చేసింది. ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్, దాదర్, లోకమాన్య తిలక్ టెర్మినస్, థానే, కళ్యాణ్, పూణే, నాగ్‌పూర్‌తో సహా ఎంపిక చేసిన ప్రధాన స్టేషన్లలో ప్లాట్‌ఫారమ్ టిక్కెట్ల అమ్మకాలపై తాత్కాలిక ఆంక్షలు విధించింది. దీంతో ప్లాట్‌ఫామ్ టికెట్లను పరిమిత సంఖ్యలోనే విక్రయించనున్నారు. ఆదివారం ఉదయం ముంబైలోని బాంద్రా రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట నేపథ్యంలో రైల్వేస్ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ తొక్కిసలాట ఘటనలో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు.

# పార్ముులా ఈ కార్ రేస్ నిర్వహణలో నిధుల గోల్‌మాల్

హైదరాబాద్ : పార్ములా ఈ కార్ రేస్ నిర్వహణకు సంబంధించి నిధుల గోల్‌మాల్ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. కెటిఆర్ మంత్రిగా ఉన్న సమయంలో ఫార్ములా వన్ కోసం పెద్ద ఎత్తున ప్రయత్నాలు సాగాయి. ఇందులో నిధుల దుర్వినియోగం జరిగినట్లు గుర్తించారు. దీంతో దీనిని పూర్తి రద్దు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. ఈ క్రమంలో ఫార్ములా ఈ కార్ రేసింగ్ కోసం జరిపిన కేటాయింపులపై ఏసీబీకి మున్సిపల్ శాఖ అధికారులు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై విచారణ జరపాలని మున్సిపల్ శాఖ కోరింది. కోట్లల్లో నిధులు బదిలీలు జరగడంపై మున్సిపల్ శాఖ విచారణ కోరింది. నిబంధనలు పాటించకుండా ఎమ్ఏయూడీ నిర్వహణ సంస్థ ఎఫ్ఈఓకు రూ. 55కోట్ల చెల్లింపులు జరిగాయి. ఒప్పందంలో పేర్కొన్న అంశాలు పాటించకపోవడంతో ఫార్ములా ఈ రేసింగ్ సెషన్ -10 రద్దు అయ్యింది. బోర్డు, ఆర్థికశాఖ నుంచి ముందస్తు అనుమతి లేకుండానే రూ.55 కోట్లు విదేశీ సంస్థకు నిధుల చెల్లింపులు జరిగాయి. కాగా.. గత ఏడాది ఫిబ్రవరి-11న హైదరాబాద్‌లో హుస్సేన్‌సాగర్ చుట్టూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 2.8 కి.మీ. ట్రాక్‌లో మొదటి ఫార్ములా-ఈ కార్ల పోటీ జరిగింది. సీజన్-9 ఫార్ములా-ఈ రేస్ నిర్వహణకు రూ.200 కోట్లు ఖర్చయింది. ఇందులో ఈవెంట్ నిర్వాహక సంస్థలైన గ్రీన్‌కో రూ.150కోట్లు, హైదరాబాద్ రేసింగ్ లిమిటెడ్ రూ.30 కోట్లు ఖర్చుచేశాయి. రహదారులు, ఇతర మౌలిక వసతులకు హెచ్ఎండీఏ రూ.20 కోట్లు ఖర్చు చేసింది. ఇది విజయవంతం కావడంతో 2024 ఫిబ్రవరి 10న మరోసారి నిర్వహించేందుకు ఫార్ములా-ఈ ఆపరేషన్‌తో ఎంఏయూడీ 2023 అక్టోబరులో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకు హెచ్ఎండీఏ రూ.55 కోట్లు ఎఫ్ఈవోకు చెల్లించింది. ఈవెంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఫెసిలిటేటర్‌గా ఉండి.. ఖర్చంతా ప్రైవేటు సంస్థలైన గ్రీన్కో, ఫార్ములా-ఈనే భరించాల్సి ఉంది. కానీ.. గత సీజన్‌లో ప్రధాన భాగస్వామిగా ఉన్న గ్రీన్కో సంస్థను తొలగించి దానిస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం ఉండేలా సీనియర్ ఐఏఎస్ ఒకరు సొంత నిర్ణయం తీసుకున్నారు. ఆ సమయంలో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. అటు ప్రభుత్వ పెద్దలకు తెలియకుండా, ఎన్నికల సంఘం అనుమతి తీసుకోకుండా, కనీసం ఆర్థికశాఖ దృష్టికి తీసుకెళ్లకుండానే ఆ ఉన్నతాధికారి ఈవెంట్ నిర్వహణకు హెచ్ఎండీఏ నుంచి రూ. 55 కోట్లు ముందస్తు చెల్లింపులు చేశారు. ఒప్పందంలో పేర్కొన్న అంశాలను పాటించకపోవడంతో తాము హైదరాబాద్ రేస్ నుంచి తప్పుకొంటున్నట్లు అదే నెలలో ఎఫ్ఈవో ప్రకటించింది. అనంతరం 'సెషన్-10' రద్దయింది. ఫిబ్రవరి 10న ఈవెంట్ జరిగి ఉంటే హెచ్ఎండీఏపై రూ.200 కోట్ల భారం పడేది. కానీ, ఇంతలో విషయం బయటపడడంతో ప్రభుత్వం సీరియస్ అయ్యింది. ఫార్ములా-ఈ రేసుపై చట్టవిరుద్ధంగా నిర్ణయం తీసుకున్న అధికారికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నోటీసులు కూడా జారీ చేశారు. ఇదిలాఉండగా.. ఈ రేసింగ్‌లో నిధుల గోల్‌మాల్ అంశంపై విచారణకు అనుమతి కోరుతూ ప్రభుత్వానికి ఏసీబీ లేఖ రాసింది.

# పాతబస్తీ బాణాసంచా పేలుడులో ఇద్దరు మృతి

హైదరాబాద్ : నగరంలో వరుస అగ్ని ప్రమాదాలు భయాందోళనకు గురిచేస్తున్నాయి. గతరాత్రి పాత బస్తీ లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. టపాసులు నిల్వ ఉంచిన ఇంట్లో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరు మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన ప్రదేశానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఉషారాణి, మోహన్ లాల్ దంపతులు గత కొంత కాలంగా బాణాసంచా దుకాణం నిర్వహిస్తున్నారు. దీపావళి సందర్భంగా ముందుగానే టాపాసులు తీసుకువచ్చి ఇంట్లో నిలువ ఉంచు కున్నారు. రాత్రి ఇంట్లో వంట చేస్తుండగా నిప్పురవ్వలు ఎగిరి టపాసుల్లో పడడంతో మంటలు అంటుకున్నట్లు సమాచారం. ఒక్కసారిగా మంటలు పెరిగి ఇంట్లో ఉన్న బాణా సంచా మొత్తం పేలిపోయింది. ఈ పేలుడు దాటికి ఉషారాణి, మోహన్ లాల్ దంపతులు వారి కుమార్తె తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స పొందుతూ దంపతులు మరణించారు. వారి కుమార్తె చికిత్స పొందుతోంది. బాణా సంచా ఇంట్లో నిలువ ఉంచవద్దని పోలీసులు చెబుతూనే ఉన్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా దీపావళి టపాసులు విక్రయించే సమయంలో నిబంధనలు పాటించని దుకాణాదారులపై చట్టపరమైన చర్యలు తప్పవని అగ్నిమాపక శాఖ డీజీ వై. నాగిరెడ్డి హెచ్చరించారు. ఆదివారం హైదరాబాద్‌లో బాణసంచా దుకాణంలో అగ్నిప్రమాదం జరిగిన పరాస్ బాణసంచా దుకాణంకు ఇచ్చిన అనుమతుల్ని రద్దు చేశామని తెలిపారు. టపాసులు విక్రయించే దుకాణాల్లో ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే ÷ర్ సర్వీసెస్ యాక్ట్ 1999 ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సంవత్సరం దీపావళి సందర్భంగా టపాసుల విక్రయానికి అనుమతి కోరుతూ 6953 దరఖాస్తులు వచ్చాయని, అన్ని అంశాలను పరిశీలించి 6104 దుకాణాలకు అనుమతులు మంజూరు చేశామని తెలిపారు.

# డిసెంబర్‌లో మిగిలిన వారికీ రుణమాఫీ

సీసీఐ నిబంధనల ప్రకారం రైతులు పత్తిని తీసుకురావాలి. కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలి. రైతులు ఫిర్యాదు చేస్తే అధికారులపై చర్యలు తీసుకుంటాం. అన్నదాతలకు ఎక్కడా నష్టం కలగకుండా చూడాలి. వారి అవసరాలు, కష్టాలు తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పొంగులేటి అన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పొన్నం

రూ 2 లక్షల పైన ఉన్న రైతుల కోసం కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. గత ప్రభుత్వం కంటే భిన్నంగా రైతుల ఇబ్బంది లేకుండా పత్తి, ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు పొన్నం. ÷ూరుతున్న కాలానికి అనుగుణంగా రైతులు ఆయిల్ ఫామ్ తోటల పెంపకంపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. రైతుల కోసం సాంకేతిక పరమైన పని ముట్లు అందజేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు పొన్నం.

# రేవంత్ ప్రభుత్వంతో అప్రమత్తంగా ఉండాలి

వ్యక్తిగత దాడులు, అబద్దపు ప్రచారాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అక్రమ కేసులు పెడతారని.. డీప్‌ఫెక్ టెక్నాలజీతో వీడియోలు వదులుతారని.. పెయిడ్ ఆర్టిస్టులతో నాటకాలు వేస్తారని కేటీఆర్ అన్నారు. బీజేపీ, కాంగ్రెస్, టీడీపీలు తమ పెయిడ్ సోషల్‌మీడియా ట్రోల్స్ అందరూ మనపై దాడికి ఏకమవుతారని పేర్కొన్నారు. ఈ దాడులను చూసి ఆగం కావద్దని.. ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటంలో ఏ మాత్రం పక్కకు జరగవద్దని సూచించారు. తెలంగాణ ప్రజల బాగు కోసం మనం చేస్తున్న పోరాటాన్ని కొనసాగిద్దామని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ అవినీతి, అసమర్థత, ద్వంద్వ నీతిని ఎప్పటికప్పుడు బయటపెడదామని సూచించారు. ఆరు గ్యారంటీలు, 420 వాగ్దానాల అమలులో రేవంత్ ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజల ముందు పెట్టి ప్రజాక్షేత్రంలో శిక్షిద్దామని పిలుపునిచ్చారు.

# దీపావళి కానుకగా మూడు గ్యాస్ సిలిండర్లు

### ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

### సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న మంత్రి రవీంద్ర

సింహాచలం : మహిళలకు దీపావళి కానుకగా మూడు గ్యాస్ సిలిండర్లు బుకింగ్ మొదలు అయ్యిందని మంత్రికొల్లు రవీంద్ర అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని వనరులనుఉపయోగించుకుంటూ అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు. సింహాద్రి అప్పన్న స్వామిని మంత్రి కొల్లు రవీంద్ర మంగళవారం ఉదయం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికి దేవస్థానం అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం కప్పస్తంభం ఆలింగనం, బేడ మండపం ప్రదక్షిణ చేసిన మంత్రి కొల్లు రవీంద్ర అంతరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వేద ఆశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదం చిత్రపటాన్ని మంత్రికి ఆలయ అధికారులు అందజేశారు. దర్శనానంతరం మంత్రి మాట్లాడుతూ... సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్రంలో ఉన్న అన్ని సమస్యలు పరిష్కారం కావాలన్నారు. మంచి పరిపాలన అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం రెండు వేల రూపాయలు ఉన్న పెన్షన్‌ను మూడు వేల రూపాయలు చేయడానికి ఐదు సంవత్సరం పాటు సమయం తీసుకుందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పెన్షన్‌ను నాలుగువేలు ఇస్తున్నామన్నారు. ప్రతి నెల ఒకటో తారీఖున లబ్దిదారులు ఇంటికెళ్లి పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని.. ఒకటో తేదీ ఆదివారం పడితే 31వ తారీఖున పెన్షన్ ఇస్తున్నామని చెప్పారు. ఇచ్చిన హామీలు అన్నీ అమలు చేయడమే గాకుండా ప్రజల మేలు కోరి నిర్ణయాలు తీసుకుంటున్నామని అన్నారు.

# మారనున్న కీచులాటపల్లి రూపురేఖలు

## - పల్లె రోడ్లకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
## - ముఖ్యమంత్రి, మంత్రి సీతక్క, విప్ లక్ష్మణ్ కుమార్, చిత్రపటాలకు పాలాభిషేకం





**పెగడపల్లి, అక్టోబర్ 29 (ది క్రైమ్ న్యూస్):** పల్లె రోడ్లకు పంచాయితీరాజ్ నుండి బీటీ రోడ్ల పునర్జీవం కోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది, కీచులటపల్లి గ్రామం నుండి మల్లాపూర్ వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించిన ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఈ సందర్జబంగా జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం కీచలాడపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లింగంపల్లి నరేష్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాట్లాడుతూ... గతంలో ఎడ్ల బండి దారి ఉండేది ఇప్పుడు కాలి నడక కూడా లేకుండా పోయింది, విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకు పోవటం జరిగిందని వెంటనే అన్నగారు కీచులాటపల్లి గ్రామం నుండి మల్లాపూర్ జాతీయ రహదారి వరకు బీటి రోడ్డు నిర్మాణం కోసం 8. 26 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించడం జరిగిందని అన్నారు ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కరీంనగర్ వెళ్లేందుకు దగ్గర అవుతుందని అన్నారు. ఎన్నో ఏండ్లనుండి ఎదురు చూసామన్నారు. లక్ష్మణ్ కుమార్ అన్న ఎమ్మెల్యే అయి రోడ్డు నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ ఉపాధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంధి మల్లారెడ్డి చాట్ల విజయభాస్కర్ కడారి తిరుపతి ఇష్టవత్ రవి నాయక్ చెట్ల కిషన్ స్థానిక నాయకులు లింగంపల్లి మహేష్ నరేందర్ ఇరుగురాల దుర్గయ్య నరసింహులు మంద శ్రీనివాస్, నగవత్ తిరుపతి నాయక్, తడగొండ తిరుపతి, కట్ల శ్రీనివాస్, బొడ్డు రమేష్, దీకొండ అజయ్, తదితరులు పాల్గొన్నారు

# పట్టభద్రుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తాను

## - ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటా: మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్...

**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 28(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ సర్కస్ గ్రౌండ్ లో వాకింగ్ చేస్తూ పట్టభద్రుల మద్దతును సర్దార్ రవీందర్ సింగ్ కోరడం జరిగింది.సర్కస్ గ్రౌండ్ వాకర్స్ పూర్తి మద్దతును వారికి ఇవ్వడం జరిగింది.వచ్చే పట్టభద్రుల ఎన్నికల్లో తనకు సంపూర్ణ మద్దతు తెలుపాలని వారు సర్కస్ గ్రౌండ్ లో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ తనను ఎమ్మెల్సీగా ఆశీర్వదించి గెలిపిస్తే పట్టభద్రులకు, నిరుద్యోగులకు అండగా ఉంటానని వారికి ఉన్న సమస్యలను పరిష్కారానికి మండలిలో ప్రశ్నించే గొంతుకగా పోరాడుతాను కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో ఉన్న పట్టభద్రులకు రూపాయికే హెల్త్ ఇన్సూరెన్స్ చేయిస్తాను.గతంలో నాకు కరీంనగర్ మేయర్ గా అవకాశం ఇస్తే నగర ప్రజల కోసం మున్సిపల్ పరిధిలో ఉన్న పార్క్ రక్షించి పార్కులను అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్స్, ఓపెన్ జిమ్స్ ను ఎర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా నగరపాలక సంస్థ అంటే మురికి కాలువలు తియ్యడం రోడ్స్ వేయడం, డ్రైనేజ్ లు తీయడమే కదాని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి నా పదవీ కాలం పనిచేయడం జరిగింది. ఇప్పుడు ఎమ్మెల్సీగా నాకు ప్రజలు దీవించి మండలికి పంపిస్తే నిరుద్యోగుల, పట్టభద్రుల కోసం పనిచేస్తానని వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రయత్నం చేస్తాను. నేను విద్యార్థి సంఘం నాయకుడిగా, న్యాయవాదిగా, కార్పోరేటర్ గా, మేయర్ గా, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ గా నాకు ఏ అవకాశం వచ్చిన అది ప్రజలకోసమే పని చేశాను నేను నిత్యం మీ కండ్లముందు కదలడేవాడిని, ఏ రాత్రి ఫోన్ చేసిన నాకు ఫోన్ ఎత్తే అలవాటు ఉంది నా



సెల్ ఫోన్ ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంటుంది. ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండి నా దృష్టికి తెచ్చే ప్రతి ప్రజా సమస్యను పరిష్కరించడానికే ప్రయత్నం చేస్తాను అని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు.

# యస్ జిఎఫ్ అండర్19 రాష్ట్ర స్థాయి అర్చరీ క్రీడలను ప్రారంభించిన సూడా చైర్మన్ కోమటిరెడ్డి





**కరీంనగర్ టౌన్, అక్టోబర్29(ది క్రైమ్ న్యూస్):** యస్ జిఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్ 19 ఆర్చరీ క్రీడలను కొత్తపల్లి వద్ద గల తేజస్ అకాడెమీలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థులకు అనేక లాబాలు చేకూరుతాయని,విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 68 వ ఆర్చరీ క్రీడలు కరీంనగర్ లో జరగడం సంతోషరం అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తేజస్ అకాడెమీ కరస్పాండెంట్ సతీష్ రావు క్రీడాకారులకు వసతి భోజన సౌకర్యాలు కల్పించడం అభినందనీయం అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. క్రీడల నిర్వహణ కన్వీనర్ మధు జాన్సన్ కొత్తపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రుద్రరాజు,జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు నందేల్లి మహిపాల్,తేజస్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ సతీష్ రావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి,లక్ష్మయ్య, రాంబాబు,వేణు, కొరివి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా బాధ్యతలు స్వీకరించిన డి.వేణు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా డి.వేణు మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేసిన బదిలీలలో భాగంగా ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా పని చేస్తున్న డి.వేణు ను పెద్దపల్లి జిల్లాకు బదిలీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ కోయ శ్రీ హర్షను అదనపు కలెక్టర్ మర్యాద పూర్వకంగా కలిశారు.



# మృత కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** అనారోగ్యంతో మృతి చెందిన సింగరేణి ఓసీపీ.1 ప్రాజెక్టు కార్మికుడు ఎం.డి.సాదిక్ కుటుంబానికి తోటి కార్మికులు మంగళవారం ఆర్థిక సహాయం చేశారు. రామగుండం మూడవ డివిజన్ ఓసీపీ.1 ప్రాజెక్టులో ఈపి ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న సాదిక్ గత నెలలో అనారోగ్యంతో మరణించారు. ఇక మరణించిన సాదిక్ కుటుంబానికి అండగా మేమున్నాము అంటూ.. తోటి ప్రాజెక్టు కార్మికులు. జమ చేసిన 1,37,700 రూపాయల మొత్తాన్ని మృతుని ఇంటికి వెల్లి, మృతుని భార్యకు ఆర్థిక సహాయం రూపంలో అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు. 40సంవత్సరాల వయసులోనే ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ వ్యాధితో మూడు సంవత్సరాల పాటు బాధపడి చివరికి కన్ను మూశాడు. ఆర్థిక సహాయం అందించిన వారిలో ఐఎన్టీయూసి కేంద్ర కమిటీ నాయకులు, జీఎం కమిటీ సభ్యులు గడ్డం తిరుపతి యాదవ్, ఏఐటియూసి పిట్ నాయకులు డిటి.రావు, హెచ్ఎంఎస్ నాయకులు బొడిగం మల్లారెడ్డి, కే.మల్లేష్ యాదవ్, ఎం.మురళీ దరన్, ఎం. చంద్రమౌళి, కే.వీరయ్య, వూదరి ఓదయ్య, కే.రవీందర్, ఎస్.కే. మీరా తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థికసాయం



**కూకట్‌పల్లి అక్టోబర్ 29 (ది క్రైమ్ న్యూస్):** కూకట్‌పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని జన్మభూమి కాలనీకి చెందిన సిద్దు (29) అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్థానిక నాయకులను అదేశించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. సమ్మారెడ్డి, తిరుపతి, కాలనీ వాసులు తదితరులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి (ఎల్.ఓ.సి) అందజేత





**కూకట్‌పల్లి అక్టోబర్ 29 (ది క్రైమ్ న్యూస్):** ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు. కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డినగర్ లో నివాసం ఉంటున్న పోల మనస్విని( 20) ఆర్థరైటిస్ తో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరారు. వారి ఆర్థిక స్తోమత అంతంత మాత్రంగానే ఉండడంతో చికిత్స కోసం వైద్య ఖర్చుల నిమిత్తం మనస్విని తండ్రి శంకర్ కూకట్‌పల్లి లోని గొట్టిముక్కల వెంకటేశ్వర రావు కార్యాలయంలో సహాయం కోసం సంప్రదించగా స్పందించిన వెంకటేశ్వర రావు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేయించారు. దరఖాస్తుకు సంబంధించి మంజూరైన ఎల్.ఓ.సి లెటర్ ని జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా మంగళవారం మనస్విని తల్లిదండ్రులైన శకుంతల, శంకర్ లకు అందజేసారు. ఈ సందర్భంగా శకుంతల, శంకర్ లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జగదీశ్వర్ గౌడ్ గొట్టిముక్కల వెంకటేశ్వర రావులకు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించిన నారాయణ పాఠశాలల యాజమాన్యం



**కూకట్‌పల్లి అక్టోబర్ 29 (ది క్రైమ్ న్యూస్):** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు కూకట్‌పల్లి జోన్ నారాయణ పాఠశాలల యాజమాన్యం ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు మంగళవారం ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కే.పీ, లింగంపల్లి, బీరంగూడ, కె.పి, మదీనగూడ, ఎన్.పీ.ఎస్, ఈ.వి.ఎన్ శాఖలు పాల్గొన్నాయి. ఆట పోటీలలో విద్యార్థులు పోటీపడి వివిధ రకాల ఆట పోటీలలో వారి నైపుణ్యాన్ని ప్రదర్శించి బహుమతులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన నారాయణ విద్యాసంస్థల కూకట్‌పల్లి జోన్ ఏ.జీ.ఎం వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులలో చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండేలా తమ పాఠశాలలు తీర్చిదిద్దుతాయని, భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని దానికి తగిన విధంగానే కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల డీ.జీ.ఎం గోపాల్ రెడ్డి, ఆర్.ఐలు, ప్రిన్సిపల్స్, వైస్ ప్రిన్సిపల్స్ ఏ.వోలు, పి.ఈ.టి లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసిన పంచాయతి కార్యదర్శులు



**సుల్తానాబాద్, అక్టోబర్ 29( ది క్రైమ్ న్యూస్ ):** దీర్ఘ కాలంగా అపరిష్కృతంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం సుల్తానాబాద్ మండలం కార్యదర్శుల ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దివ్యదర్శన్ రావుకు మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తమ సమస్యల మీద వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా ఔట్ సోర్సింగ్ విధానం రద్దు పరుస్తూ, కార్యదర్శులుగా 4 సంవత్సరాల కాల పూర్తి చేసుకుని క్రమబద్ధీకరణ పొందిన వారికి సర్వీసు కాలంలో పరిగణిస్తూ జీవో జారీ చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న బిల్లులు, నిధులు వెంటనే విడుదల చేయాలని తమ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శులు కంకణాల రాజేష్, వినోద్, సాగర్, రవీందర్ రెడ్డి, రణధీర్, రమేష్, మంగ రెడ్డి, సౌమ్య, రాధ, మౌనిక పాల్గొన్నారు.

# చికెన్ వ్యర్థాల సేకరణ టెండర్లపై విచారణ జరపాలి

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి మున్సిపల్ పరిదిలో చికెన్ దుకాణాల నుండి వ్యర్థాల సేకరణ కోసం నిర్వహించిన టెండర్లలో అక్రమాలపై విచారణ జరిపించాలని పెద్దపల్లి మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాదిగ శక్తి వ్యవస్థాపక అద్యక్షులు బొంకూరి సురేందర్ సన్నీతో కలిసి మీడియాతో మాట్లాడుతూ చికెన్ వ్యర్థాల సేకరణ టెండర్ లో ఎక్కువ కోడ్ చేసిన వారికి కాకుండా తక్కువ కోడ్ చేసిన గుత్తేదారుకు హక్కులు ఎలా కట్టబెట్టారని నిలదీశారు. దీనిపై జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించాలని కోరారు. అక్రమాలకు పాల్పడిన కమీషనర్, ఏఈ లపై చర్యలు తీసుకుని తిరిగి టెండర్లు నిర్వహించాలని కోరారు.

# సంపాదకీయం

## లోక్‌పాల్ ఏర్పాటు... దర్యాప్తు సంస్థలకు స్వయంప్రతి

దర్యాప్తు సంస్థలంటే ప్రతి ఒక్కరికి భయం ఉండాలి. కానీ ఇప్పుడా భయం లేకుండా పోయింది. ఎందుకంటే రాజకీయ అవినీతికి సంబంధించి ఒక్క కేసులో కూడా దోషులకు శిక్షలు పడ్డ దాఖలాలు లేవు. దర్యాప్తు సంస్థల నిజాయితీ కూడా లోపించింది. ఏ కేసును కూడా పక్కాగా విచరణ చేసి ధృవీకరించలేకపోతున్నారు. దెబ్బతిన్న దర్యాప్తు సంస్థల ప్రతిష్టను పునరుద్ధరించాలి. అలాగే ప్రజల్లో కోల్పోయిన విశ్వాసాన్ని నిల బెట్టాలి. అంతకన్నా ముఖ్యంగా ప్రజాతంత్ర, రాజ్యాంగ బద్ధ సంస్థలను నిర్వీర్యం చేసేందుకు ఇంతకాలం జరిగిన ప్రయత్నాలను ఇకముందు సాగకుండా చూడాలి. రాజ్యాంగ సంస్థలను, జవాబుదారీతనాన్ని, పారదర్శక తను, ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోగలం అన్న నమ్మకాన్ని కల్పించాలి. గతంలో అధికారుల అవినీతి వ్యవహారం కూడా సిబిఐ పరువునే కాకుండా మోడీ ప్రభుత్వ ప్రతిష్టను కూడా మంటకలిపాయి. అందువల్ల ఇలాంటి వ్యవహారాలు ఇక ముందు సాగకుండా మొత్తం వ్యవహారాలను సమీక్షించి దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి. నిబద్దత కలిగిన, నిఖార్సయిన అధికారులను నియమించాలి. ఆయా సంస్థలు ప్రజల్లో విశ్వాసం కోల్పోయే ప్రమాదం లేకుండా జాగ్రత్త పడాలి. లోక్‌పాల్ సంస్థను ఏర్పాటు చేసి దాని ఆధ్వర్యంలో కేసులు దర్యాప్తు చేపట్టడం ద్వారా కేంద్రం తన నిజాయితీని నిరూపించుకోవాలి. రాజకీయ అవినీతి నిర్మూలనకు లోక్‌పాల్ ఒక్కటే శరణ్యం. దీనికి కసరత్తు చేయాలి. ఎవరు అవినీతికి పాల్పడినా లోక్‌పాల్ పరిధిలోకి తీసుకుని రావాలి. ఇప్పటికే ఆయా రాష్ట్రాల సిఎంలు, పలు రాజకీయ పార్టీల నేతలపై జరుగుతున్న దాడులపై ఆరోపణలుఉన్నాయి. బెదిరింపులకు పాల్పడుతున్నారని టిఆర్‌ఎస్, తృణమూల్, ఆప్ కాంగ్రెస్ తదితర పార్టీలో నిత్యం ఆరోపిస్తున్నాయి. అంతేగాకుండా మీ సిబిఐకి బెదరమన్న అల్టిమేటం ఇస్తున్నాయి. ఇలా దర్యాప్తు సంస్థల ప్రతిష్ట దెబ్బతినకుండా, పటిష్టంగా స్వతంత్రగా పనిచేసేలా చేయడం ప్రభుత్వ విధి. అందుకు తగువిధంగా ప్రయత్నాలు చేయాలి.గత దశాబ్ద కాలంలో అంటే మోడీ హయాంలో నమోదైన ఇడి, సిబిఐ కేసుల్లన్నీ నీరుగారి పోతున్నాయి.ఈ కారణంగా చట్టానికి వ్యతిరేకంగా ఏ పని చేసినా శిక్ష తప్పదన్న భయం లేకూండా పోతోంది. అయితే ఇటీవల కేంద్ర దర్యాప్తు సంస్థలను అధికార పార్టీ తన స్వార్థం కోసం వినియోగించుకుటోందన్న భావన ఉంది. బిజెపి దీనిని తనకు అనుకూలంగా మలచుకుందన్న ఆరోపణలు ఉన్నాయి. విపక్ష పార్టీలు పని గట్టుకుని దీనిపై ఆరోపణలు చేస్తూనే ఉన్నాయి. దీనికి తగ్గట్లుగా దర్యాప్తు సంస్థల పనితీరు కూడా ఉంది.నిజానికి దర్యాప్తు సంస్థలను స్వతంత్రంగా పనిచేసుకోనివ్వాలి. రాజకీయాలకు అతీతంగా నడుచుకునేలా చేయాలి. అలా చేస్తేనే రాజకీయ పార్టీలకు కూడా భయం ఉంటుంది. అలాగే కేంద్ర దర్యాప్తు సంస్థల్లో అవినీతి ,అక్రమాలకు తావు లేకుండా స్వతంత్రంగా పసనిచేసుకునేలా చేయాలి. సుప్రీంకోర్టు తరహాలో స్వతంత్రంగా దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి. నిజాయితీ లేని అధికారుల కారణంగా సిబిఐ లాంటి సంస్థపైనా విమర్శలు వస్తున్నాయి. నిజానికి కేంద్రం ఆధీనంలోని ఇడి,సిబిఐ, విజిలెన్స్, ఐబి, రా వంటి దర్యాప్తు సంస్థలను పటిష్టంగా ఉంచాలి. వాటిని రాజకీయాలకు అతీతంగా పటిష్టం చేయాలి. వాటంతట అవి సమర్థంగా పని చేసేలా అందులో రాటుదేలిన సమర్థులైన అధికారులను చేర్చాలి. కానీ అలా జరగడం లేదు. కాంగ్రెస్ హయాంలో ఈ సంస్థలను దిగజార్చారు. వాటిని రాజకీయ స్వప్రయోజనాలకు ఉపయోగిం చుకున్నారు. రాజకీయ నాయకుల ప్రమేయలం వల్ల దేశ ప్రతిష్టను దెబ్బతీస్తుందన్న జ్ఞానం అధికారులకు లేకపోవడం దారుణం కాక మరోటి కాదు. దర్యాప్తు సంస్థలు అవినీతి కేంద్రాలుగా మారితే విదేశీయుల దృష్టిలో మనం ఎంతగా పలుచన అవుతామో గమనించడం లేదు. నీతి, నిజాయితీ, నిష్పాక్షికత, విశ్వసనీయతకు మారు పేరుగా నిలవాల్సిన అత్యున్నత కేంద్ర నేర దర్యాప్తు సంస్థ రాజకీయ ఆశ్రిత పక్షపాతం, అవినీతి, అక్రమాలకు అడ్డాగా మారడం ఆందోళన కలిగిస్తోంది. దేశంలోనే అత్యున్నతమైన ఈ దర్యాప్తు సంస్థలో గతంలో చోటుచేసుకుంటున్న కొన్ని పరిణామాలు సిబిఐ విశ్వసనీయతనే ప్రశ్నార్థకం చేసాయి. వృత్తి నైపుణ్యం, సామర్థ్యం ప్రాతిపదిక కాకుండా తనకు నచ్చిన వారిని, కళంకితులను ఉన్నత స్థానాల్లోకి చొప్పించి ఈ సంస్థ ప్రతిష్టను దెబ్బతీసేందుకు కాంగ్రెస్ హయాంలో మొదలైన ప్రయత్నాలు మోడీ హయాంలో కూడా కొనసాగుతున్నాయి. చాలా కాలంగా ఇలాంటి నియామకాల కారణంగా సంస్థ ప్రతిష్ట బజారున పడింది. రాజ్యాంగం పైన, రాజ్యాంగ విలువల పైన, పార్లమెంటరీ ప్రజాస్వామ్య సంస్థలపైన వీసమెత్తు కూడా గౌరవం లేని నేతలు ప్రధానులు కావడంతోనే సిబిఐ తాబేదారు సంస్థగా మారింది. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం దీనిని సంస్కరించడం ద్వారా సిబిఐని ఇతర దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి. ఈ సంస్థలు ఎలాంటి కేసునైనా సమర్థంగా దర్యాప్తు చేయగలగాలి. ఎపిలో కడపకు చెందిన మాజీ ఎంపి వివేకా నందరెడ్డి హత్య కేసులో సిబిఐ దర్యాప్తులో పురోగతి కనిపించడం లేదు. ఈ కేసులో దర్యాప్తు నత్తనడకన జరగడం, హత్యకు గల కారణాలు గుర్తించకపోవడంతో సంస్థ పనితీరుపై అనుమానాలు కలుగుతున్నాయి. కొందరు అధికారుల తీరు కారణంగా కూడా సంస్థ ప్రతిష్ట మసకబారగలదు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ హయాం నుంచే పాలకపార్టీ ప్రత్యర్థులను వేధించడానికి సిబిఐని ఒక పావుగా కేంద్రం వాడుకుంటూ వచ్చింది. అధికారంలో ఉన్న పెద్దల కనుసన్నల్లో దర్యాప్తులు సాగుతున్నాయి. రాజకీయ వ్యతిరేకులను లోపలేయడం కోసం మాత్రమే సిబిఐ పనిచేస్తుందా అన్న రీతిలో కేసుల తీరు ఉంటోంది. ఇలా చేయడం అలవాటు చేసుకున్న సిబిఐకి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరింత విమర్శలను మూటగట్టుకుంది. విపక్షాలను వేధించడానకే సిబిఐ పనిచేస్తోందన్న విమర్శలు ఇటీవల ఎక్కువయ్యాయి. ఎందుకంటే కాంగ్రెస్ కంటే భిన్నంగా మోడీ ఉంటారను కున్నా.. ఉండలేక పోతున్నారు.

# శిలాజ ఇంధనాలతో పెనుముప్పు



### గ్లోబల్ వార్మింగ్‌కు ఇదే కారణం

### ఆందోళనకరంగా ఢిల్లీ వాతావరణ కాలుష్యం

న్యూఢిల్లీ : శిలాజ ఇంధనాల పెరుగుదలతో ప్రపంచానికి పెనుముప్పు తప్పదని ఓ నివేదిక తేల్చింది. బొగ్గు, చమురు, గ్యాస్ వంటి శిలాజ ఇంధనాలను విపరీతంగా వాడుతుండటంతో.. గ్లోబల్ వార్మింగ్ పెరిగిపోతుందని.. దీంతో లక్షలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొంది. దీనికి సంబంధించిన విపరీత పరిణామాల కారణంగా అనేక రకాల నస్టాలరు చవిచూస్తున్నాం. భవిష్యత్తులో మరింత తీవ్ర పరిణామాలు ఎదుర్కొక తప్పదని ఆ నివేదిక హెచ్చరించింది. ఒక్క భారత్‌లోనే 2 నిమిషాలకు ఒకరు ప్రాణాలు కోల్పోతున్నారని ఓ నివేదిక ఇప్పటికే వెల్లడించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రపంచ వాతావరణ సంస్థ వంటి పలు సంస్థలకు చెందిన నిపుణులు ఈ నివేదనకు రూపొందించారు. ఈ శతాబ్దం చివరి నాటికి గ్లోబల్ వార్మింగ్ 2.7 డిగ్రీల సెల్సియస్ పెరగనుందని నివేదిక తెలిపింది. ఈ శిలాజ ఇంధనాల వాడకం వల్ల ఏర్పడే కాలుష్యం కారణంగా.. లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారని ఆ నివేదిక వెల్లడించింది. శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించడంతో పాటు ఆరోగ్య కార్యక్రమాలపై మరింత దృష్టి పెట్టాలని ప్రపంచ దేశాలకు సూచించారు. శిలాజ ఇంధనాల పెరుగుదలతో ఆహార భద్రత, అంటు వ్యాధుల వ్యాప్తి, అధిక ఉష్ణోగ్రతలు, విద్యుత్ సంక్షోభం, గాలి కాలుష్యం వంటివి పెరుగుతాయని హెచ్చరించింది. మరణాల రేటు కూడా గణనీయంగా పెరుగుతుందని నిపుణులు హెచ్చరించారు. శిలాజ ఇంధనాలకు రాయితీలు ఇవ్వడం తగ్గించాలని సూచించారు. వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని, లేకపోతే వినాశనం తప్పదని చెప్పారు. మరోవైపు ఢిల్లీలో ఎయిర్ పొల్యూషన్ మరోసారి పెరిగింది. పూర్ కేటగిరి నుంచి వెరీ పూర్ కేటగిరికి చేరింది. దీంతో గాలిలో నాణ్యత తగ్గింది. దీపావళి తరువాత నుంచి ఎయిర్ క్వాలిటి తగ్గుతందని అధికారులు చెబుతున్నారు. పొల్యూషన్ కారకాలు వాతావరణంలో పెరిగి పోయాయని వాతావరణ శాఖ అధికారులు అన్నారు. దేశరాజధాని ఢిల్లీలో వరుసగా ఆరు రోజుల తర్వాత మంగళవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ కాస్త మెరుగుపడింది. అయినప్పటికీ ప్రమాదకర స్థాయిలోనే కొనసాగుతోంది. కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. మంగళవారం ఉదయం 9 గంటలకు దేశరాజధాని ఢిల్లీలో ఏక్యూఐ 272గా నమోదైంది. అత్యధికంగా ముండకా ప్రాంతంలో ఏక్యూఐ 327 తో అధ్వాన స్థితికి చేరినట్లు తెలిపింది. ఇక ఆనంద్ విహార్‌లో 318, అయా నగర్‌లో 313, వజీర్‌పూర్‌లో 307, పట్‌పర్ గంజ్‌లో 296, ఆర్కేపురంలో 295, రోహిణి ప్రాంతంలో 287, ఓఖ్లాఫేజ్ ? 2 లో 265, ఐటీవో ప్రాంతంలో 261, లోధీ రోడ్డులో 255, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రాంతంలో 247, అరబిందో మార్గ్‌లో 240గా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నమోదైనట్లు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తెలిపింది. ఈ మధ్య ఢిల్లీలో వాయు కాలుష్యం ఆందోళనకరంగా మారుతున్న విషయం తెలిసిందే. గత వారం రోజుల నుంచిదేశరాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రమవుతోంది. దీపావళి పండుగకు ముందే వాయు నాణ్యత దారుణంగా పడిపోయింది. పొరుగు రాష్ట్రాల్లో వ్యర్థాలను తగులబెడుతుండడంతో ఢిల్లీలో కాలుష్యం పెరిగింది. దీనికి తోడు పొగమంచు కూడా రాజధాని ప్రాంతాన్ని ఆవహించింది. దీంతో నగరంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ అధ్వానస్థితికి చేరినట్లు కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది.

# జగన్ పాలన వెలుగొండ ప్రాజెక్టుకు శాపం

### రూ. 3,518 కోట్ల బడ్జెట్ కేటాయించి కేవలం రూ.170 కోట్లు ఖర్చు

### జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రకాశం : 2014–19లో గత తెలుగుదేశం పాలనలో వెలుగొండ ప్రాజెక్టుకు రూ. 1373 కోట్లు కేటాయించి,1319 కోట్లు ఖర్చు చేశామని, గత అయిదేళ్ళ జగన్ పాలనలో రూ. 3,518 కోట్ల బడ్జెట్ కేటాయించి, కేవలం రూ.170 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. మంగళవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ.. జగన్ పాలన వెలిగొండ ప్రాజెక్టుకు శాపంగా మారిందని, టన్నెల్స్, ఫీడర్ కెనాల్, రిజర్వాయర్ పనులు, నిర్వాసితులకు 880 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా, ఒక రూపాయి కూడా జగన్ ఇవ్వలేదని మండిపడ్డారు. ఎన్నికల ముందు వెలుగొండ జాతికి అంకితం అనడం, జగన్ మార్క్ మోసం.. దగా అని దుయ్యబట్టారు. నిర్వాసితులను హౌస్ అరెస్ట్ చేసి జగన్ వెలుగొండ ప్రాజెక్టును ప్రారంభించారని, రెండో టన్నెల్‌లో తవ్విన రెండు లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని మొదటి టన్నెల్ చివర భాగాన పోశారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. రెండో టన్నెల్ 12వ కిలో మీటర్ దగ్గర మూడేళ్ళ క్రితమే టన్నెల్ బోరింగ్ మెషిన్ పాడై ఉంటే దానిని ఎందుకు బయటకు తీయలేకపోయారని ప్రశ్నించారు. ఏ ప్రాజెక్టుకు వెళ్ళినా జగన్ విధ్వంసమే కనిపిస్తోందన్నారు. కాగా రెండు దశల్లో వెలుగొండ ప్రాజెక్టును వెనువెంటనే పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. ఫేజ్–1లో హెడ్ వర్క్స్, రెండు టన్నెల్స్, ఫీడర్ ఛానెల్, రిజర్వాయర్, రెగ్యులేటర్ వంటి నిలిచినపోయిన పనులు పూర్తి చేసి వచ్చే సీజన్ నాటికి 1.19 లక్షల ఎకరాలకు నీళ్ళు అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.. వెలిగొండ పూర్తయితే నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, తాను అధికారంలోకి వస్తే ఏడాదిలోగా వెలుగొండ పూర్తి చేస్తానన్న జగన్ ఐదేళ్లపాటు ఏం చేశారని ప్రశ్నించారు. ప్రాజెక్టు పనులు పూర్తి చేయకుండా, పరిహారం ఇవ్వకుండా ప్రారంభోత్సవం చేసి జిల్లా ప్రజల్ని జగన్ మోసం చేశారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 2014 –19 లోనే మెజార్టీ పనులు పూర్తి చేశామని, జగన్ అధికారంలోకి వచ్చాక ఎక్కడ పనులు అక్కడే ఆగిపోయాయని విమర్శించారు. 'వెలిగొండ ప్రారంభించింది సీఎం చంద్రబాబు నాయుడే.. పూర్తి చేసేది చంద్రబాబు నాయుడే' అని అన్నారు. త్వరితగతిన వెలిగొండ పూర్తిచేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని, ప్రకాశం జిల్లా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు.

## అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో తటస్థ వైఖరి

### వాషింగ్టన్ పోస్ట్ వెల్లడి

న్యూయార్క్ : మరో వారంలో అగ్రరాజ్యం అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న క్రమంలో ప్రచారం వేడెక్కుతోంది. పోటాపోటీ ప్రచారంలో ఇద్దరూ దూసుకుపోతున్నారు. ఈ ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్, రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బరిలోకి దిగారు. ఇరువురూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. గెలుపే లక్ష్యంగా ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. ఇక ఈ ఎన్నికల వేళ.. యూఎస్‌కు చెందిన ప్రముఖ వార్తాపత్రిక వాషింగ్టన్ పోస్ట్ ఊహించని షాక్ ఇచ్చింది. అధ్యక్ష ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థుల్లో ఎవరికీ మద్దతు ఇవ్వకూడదని వాషింగ్టన్ పోస్ట్ నిర్ణయించింది. ఈ నిర్ణయంతో వాషింగ్టన్ పోస్ట్ దాదాపు 2 లక్షల మంది సబ్‌స్క్రైబర్లను కోల్పోవాల్సి వచ్చింది. మరోవైపు వాషింగ్టన్ పోస్ట్ నిర్ణయాన్ని పత్రిక యజమాని, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ సమర్థించారు. అధ్యక్ష ఎన్నికల్లో క్రిడ్ ప్రోకోకు తావు లేదన్నారు. విశ్వసనీయత పెంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. సోమవారం మధ్యాహ్నం నాటికి 2 లక్షల మందికిపైగా వాషింగ్టన్ పోస్ట్ డిజిటల్ సబ్‌స్క్రిప్షన్‌లన రద్దు చేసినట్లు ఎన్‌పీఆర్ మీడియా అవుట్‌లెట్‌ను ఊటంకిస్తూ ఓ నివేదిక తెలిపింది. అన్ని రద్దులు వెంటనే అమలులోకి రావని ఎన్‌పీఆర్ నివేదిక పేర్కొంది.


## దీపావళి వేడుకలకు ముస్తాబవుతున్న అయోధ్య

### ప్రపంచ రికార్డు నెలకొల్పేందుకు ఏర్పాట్లు

లక్నో : దీపావళి వేడుకలకు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య నగరం ముస్తాబవుతోంది. ఒకేసారి లక్షలాది దీపాలు వెలిగించి ప్రపంచ రికార్డు సృష్టించేందుకు సిద్ధమైంది. ఏటా దీపావళి పర్వదినానికి ముందు రోజు అయోధ్యలోని సరయూ నదీ తీరంలో 'దీపోత్సవ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగానే గతేడాది ఏకంగా 25 లక్షల దీపాలు ఒకేసారి వెలిగించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించింది. అయితే ఈ ఏడాది 28 లక్షల దీపాలతో కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాలని యూపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగానే అక్టోబర్ 30న జరిగే దీపోత్సవ్ వేడుకలకు అయోధ్యా నగరి ముస్తాబవుతోంది. సరయూ నదీ తీరంలో దీపోత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 51 ఘాట్‌లలో ఒకేసారి 28 లక్షల దీపాలు వెలిగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 30 వేల మంది వాలంటీర్లు ఈ దీపోత్సవం కార్యక్రమంలో భాగం కానున్నారు. ఇక రామ మందిరం నిర్మాణం తర్వాత తొలి సారి జరుగుతున్న దీపావళి పండుగ కావడంతో ఈ దీపోత్సవాన్ని మరింత అద్భుతంగా నిర్వహించాలని యూపీ సర్కార్ భావిస్తోంది. ఇందులో భాగంగానే రామ మందిర సముదాయాన్ని పూలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరిస్తున్నారు. బుధవారం సాయంత్రం 6:30 గంటలకు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్.. సరయూ హారతి ఇస్తారు. అనంతరం నది ఒడ్డున దీపోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమాన్ని మొత్తం డ్రోన్ కెమెరాలతో చిత్రీకరిస్తూ దీపాలను లెక్కించనున్నారు. ఈ దీపోత్సవానికి అన్ని శాఖల మంత్రులు, ప్రభుత్వ అధికారులు హాజరుకానున్నారు. కార్యక్రమం అనంతరం లేజర్ షో ఏర్పాటు చేశారు.

## పూజా విధానమే ఓ యోగ

తిరుమల : పూజ అనేది కూడా ఒక యోగ పక్రియ. మనసుతో చేసే వ్యాయామం. మన తెలివితేటలు, జ్ఞానం పెరగడానికి ....మన మెదడుని మనమే ట్యూన్ చేసుకునే పక్రియ.దీప ప్రజ్వలనం అనేది..... త్రాటకం అనే యోగ పక్రియ.రోజూ ఓ మూడు నిమిషాలు నూనె దీపాన్ని తదేకంగా చూస్తే.... కంటి జబ్బులను అరికట్టవచ్చు అని పెద్దలు చెప్పిన మాట. ఏదైనా కష్టమైన మంత్రాన్ని ఓ 11 సార్లు జపిస్తే.. నాలిక మొద్దుబారదు.అది నాలికకు ఎక్సర్‌సైజ్. అందువల్ల ఎటువంటి కష్టమైన పదాలనైనా పలకగలిగే శక్తి వస్తుంది ధారణ శక్తి పెరుగుతుంది. భాష మీద పట్టు పెరిగితే...స్టేజ్ ఫియర్ కూడా పోతుంది. పూజ అంటే చాదస్తం కాదు .మన ఆరోగ్యం, మన జ్ఞానానికి సంబంధించిన విషయమని చెప్పండి. మన హిందూ ధర్మాన్ని ప్రోత్సహించండి.అదే సమయంలో మూఢ విశ్వాసాలకు దూరం గా ఉండే విధంగా పిల్లలను తయారు చేయాల్సిన భాద్యత కూడా పెద్దవారిపై ఉంది.....దేవుడంటే ఏంటి? పూజ చేయకపోతే ఏమవుతుంది? అని...చిన్నపిల్లలే కాదు ..నేడు చదువుకున్న పెద్దవాళ్ళు కూడా అడిగే ప్రశ్న ఇది.మనవాళ్లు వెంటనే చెప్పే సమాధానం.. ' అలా మాట్లాడితే కళ్ళుపోతాయి' అని .మనకు భవవంతుని గురించి అవగాహనలేనప్పుడు... చెప్పడం చేతగానప్పుడు ... మనం వాడే మాట అదే!. కళ్లు పోగొట్టడానికి దేవుడేం శాడిస్ట్ కాదు గదా !. మనం చెప్పాల్సిన సమాధానం అది కాదు. తెలియని వారికి అలా చెప్పడం వల్ల ...వారికి దేవునిపై మనసు విరిగే ప్రమాదం ఉందని గ్రహించాలి.



ఆధ్యాత్మికం

# ఇంటింటి సర్వే పక్కా నిర్వహణకు సన్నద్ధం కావాలి

## - ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ సిద్ధం చేయాలి
## - కుటుంబాల సామాజిక,ఆర్థిక, విద్యా స్థాయి వివరాల నిర్ధారణ
## - పెద్దపల్లి మున్సిపాలిటీ, సుల్తానాబాద్ ఎంపీడీవో కార్యాలయాలను సందర్శించి ఇంటింటి సర్వే నిర్వహణ సన్నద్ధతను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కుటుంబాల సామాజిక ఆర్థిక విద్యా స్థితిగతులు తెలుసుకునేందుకు నిర్వహించే ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పక్కాగా చేపట్టేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మున్సిపాలిటీ, సుల్తానాబాద్ ఎంపీడీవో కార్యాలయాలను సందర్శించి ఇంటింటి సర్వే నిర్వహణ సన్నద్ధతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాష్ట్రంలోని కుటుంబాల ఆర్థిక, విద్య, సామాజిక స్థితిగతులను తెలుసుకునేందుకు ఇంటింటి సర్వే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, దీనికి తగిన విధంగా జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ప్రతి 150 కుటుంబాలను సర్వే చేసేందుకు ఒక ఎన్యుమరేటర్ ను ఎంపిక చేయాలని, ఎన్యుమరేటర్ లకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు అందజేయాలని, ఇంటింటి సర్వే నిర్వహించేందుకు వారికి అవసరమైన పరికరాలు రూట్ మ్యాప్ మొదలగు సహాయ సహకారాలు అందజేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన మేరకు కుటుంబాల ఆర్థిక సామాజిక విద్యా స్థితిగతుల వివరాలను పక్కాగా సేకరించాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కుటుంబ పార్టీ జరిగి ఉంటే డ్రగ్స్ టెస్ట్‌లో పాజిటివ్ ఎందుకు వస్తుంది

## - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం




**కూకట్‌పల్లి అక్టోబర్ 29 (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం డ్రగ్స్ ని కట్టడి చేస్తుందని, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే భాధ్యత ప్రజా ప్రభుత్వానిదని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. జన్వాడ ఫామ్ హౌస్ రెయిడ్ పై మాజీ పురపాలక, ఐటీ శాఖ మంత్రి కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, లింగం యాదవ్, గజ్జి భాస్కర్. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కెటిఆర్ మీ ఎమ్మెల్యేలేమో జన్వాడ ఫార్మ్ హౌస్ లో దీపావళి పండుగ జరిగితే రెయిడ్ చేసారని ధర్నా చేసారు. మీరేమో గృహ ప్రవేశం జరిగిందన్నారు. ఈ రెండింటిలో ఏది నిజం అని ప్రశ్నించారు. ఫ్యామిలీ పార్టీలో కేసినో కాయిన్స్ ఉండొచ్చా, డ్రగ్స్ వాడొచ్చా అని ప్రశ్నించారు. గతంలో ఇదే డ్రగ్స్ ఆరోపణ మీద ఈ రాష్ట్రాన్ని, ఈ హైదరాబాద్ నగరాన్ని డ్రగ్స్ మాఫియా పట్టి పీడిస్తోందని డ్రగ్స్ మాఫియాతో కుమ్మక్కై అప్పుడొక విచారణ కమిటీ వేసి అనేక మంది సినీ తారల్ని, సినిమా హీరోలని బెదిరించి ఆ కమిటీ రిపోర్ట్ బయటకి రాకుండా చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. కుటుంబ పార్టీ జరిగి ఉంటే డ్రగ్స్ టెస్ట్ లో పాజిటివ్ ఎందుకు వస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డ్రగ్స్ ని నియంత్రిస్తుంటే కెటిఆర్ అండ్ టీం దారుణాలకు పాల్పడుతుందని ఆరోపించారు. తెలంగాణను డ్రగ్స్ స్టేట్ గా చేసేందుకు బిఆర్ఎస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. ఫార్మ్ హౌస్ రెయిడ్ లో దొరికిన కెటిఆర్ బావమరిదిని, ఇతర వ్యక్తులను ఎంక్వయిరీ చేయాలనీ కోరారు. తాగి దొరికిన కేసులో బుకాయించి మాట్లాడితే తప్పు ఒప్పయిపోతుందంటే పొరపాటని అన్నారు. కెటిఆర్ ఫార్మ్ హౌస్ లో అసాంఘిక కార్యక్రమాలు జరగడం చూసి తెలంగాణ సమాజం?సిగ్గుపడుతోందని అన్నారు. సోమవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ఎన్నికలకు సిద్ధం కండి అన్నారు. ఆ మాట అనే నైతికత మీకుందా, ఆ మాట మీ నోట ఎలా వచ్చింది, గతంలో ఒక పార్టీలో గెలిచి ఇంకో పార్టీలోకి వెళ్ళినపుడు మీరు రాజీనామా చేసారా అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో ఎమ్మెల్యేల్ని పార్టీలు మార్పించిన ఘనత మీది కాదా అని అన్నారు.

# రానున్న రోజుల్లో క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు

## - చదువులతో పాటు క్రీడలు అవసరం...
## - క్రీడలపై సీఎం రేవంత్ రెడ్డి గారు ఆసక్తిగా ఉన్నారు..
## - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు





**సుల్తానాబాద్, అక్టోబర్ 29( ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిబా పూలే విద్యాలయంలో నిర్వహిస్తున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఎంజెపి విద్యాలయాల టోర్నమెంట్స్, సెలక్షన్స్ మంగళవారం ఎమ్మెల్యే విజయరమణ రావు ముఖ్య అతిథిగా పాల్గొని గెలుపొందిన విద్యాలయాల జట్లకు స్థానిక నాయకులతో, ఉపాధ్యాయులతో కలిసి బహుమతులను అందించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ దేహదారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని చెప్పారు. ఇందులో భాగంగానే సీఎం కప్ 2024 నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో, ఒలంపిక్స్ క్రీడల్లో తెలంగాణ సత్తా చాటి చెప్పాలన్నది సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమన్నారు. రానున్న రోజుల్లో క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మినుపాల ప్రకాష్ రావు, లాబు రవి, అబ్బయ్య గౌడ్, సాయిరి మహేందర్, చిలుక సతీష్, జానీ, అబ్బయ్య గౌడ్, వెంకటరమణ రావు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, పాఠశాల యాజమాన్యం, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# భోగి,దీపావళి రెండు రోజులు ప్రభుత్వం సెలవు ప్రకటించాలి...

## - హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు ఆకుల రాజేందర్...



**జమ్మికుంట అక్టోబర్ 29 (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం హిందువుల మనోభావాలను హిందువుల పండుగల ప్రాధాన్యత ప్రాసస్త్యాన్ని గుర్తించి 31-10-2024 భోగి ,1-11-2024 దీపావళి రెండు రోజులు సెలవులు ప్రకటించాలని ఇందు ఉత్సవ సమితి అధ్యక్షులు ఆకుల రాజేందర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇదివరకు ప్రకటించిన ఒక్క రోజు సెలవు 31-10-2024 గురువారం భోగి నాడు ఇచ్చారని కానీ హిందువులు దీపావళి పండుగ రోజు ధనలక్ష్మి పూజ, కేదారేశ్వర స్వామి వ్రతం ఉంటుందని తెలిపారు. అక్టోబర్ 31న, నవంబర్ 01న గురు, శుక్రవారం హిందువులు పవిత్రంగా జరుపుకునే కేదారేశ్వర నోములకు దీపావళి పండుగ విశిష్టతను దృష్టిలో ఉంచుకొని హిందువుల మనోభావాలను గుర్తించి సెలవును మార్పు చేసి ఇవ్వవలసిందిగా హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు ఆకుల రాజేందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# వ్యవసాయ మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవు

## - రైతులు, వ్యాపారులు గమనించగలరు..
## - మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్ మల్లేశం...



**జమ్మికుంట అక్టోబర్ 29 (ది క్రైమ్ న్యూస్):** తేది. 31.10.2024 నుండి తేది. 03.11.2024 వరకు దీపావళి పండుగ పురస్కరించుకొని మార్కెట్ యార్డుకు సెలవులు ప్రకటించడమైనది.

31.10.2024 గురువారము "దీపావళి పండుగ", శుక్రవారము "అమావాస్య సెలవు", 02.11.2024, శనివారము "వారాంతపు సెలవు", 03.11.2024, ఆదివారము "సాధారణ సెలవు" గురువారం నుండి ఆదివారం వరకు వరుసగా (4) రోజులు మార్కెట్ బందు ఉండగలదు. తిరిగి తేది. 04.11.2024 సోమవారము రోజున పున: ప్రారంభమగును. కావున రైతులు గమనించి తమ వ్యవసాయ ఉత్పత్తులను సెలవు రోజులలో తమ సరుకులను మార్కెట్ యార్డునకు తరలించవద్దని వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ఆర్ మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి అక్టోబర్ 29, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి మండలం ఆరపెల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బొర్లకుంట రాజయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందగ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాజయ్య కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా రాజయ్య చిత్రపటానికి పూలమాల వేసి లక్ష్మణ్ కుమార్ నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా ఉంటామని విప్ లక్ష్మణ్ కుమార్ భరోసా ఇచ్చారు. ఈ పరామర్శలో లక్ష్మణ్ కుమార్ వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# బీసీ సంఘం ఆధ్వర్యంలో సన్మానం



**ధర్మపురి అక్టోబర్ 29, (ది క్రైమ్ న్యూస్):** బీసీ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా పదవులు పొందిన వారిని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జాజాల రమేష్ శాలువాతో మంగళవారం ఘనంగా సన్మానించారు. నూతనంగా ధర్మపురి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గా నియమితులైన సంఘ నర్సింహులు, మున్నూరు కాపు సంఘం జిల్లా కోశాధిగారిగా ఎన్నికైన కుంట సుధాకర్, ధర్మపురి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన కొంక సుదీర్, ఉపాధ్యక్షులు వెలగందుల అనిల్, ప్రధాన కార్యదర్శి బొగ మల్లేష్, కోశాధికారి బైరి మల్లేష్, సంయుక్త కార్యదర్శి బుర్ల సుమన్ లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఇమ్మడి శ్రీనివాస్, సంబరాజుల కార్తీక్, నక్క రాజేందర్, రాజారపు నాగేందర్, గడ్డం అనిల్, పద్మకర్ తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు



**ధర్మపురి అక్టోబర్ 29, (ది క్రైమ్ న్యూస్):** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం లో ప్రతి సంవత్సరం వలె ఈ సంవత్సరం కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలు తేది 30 అక్టోబర్ బుధవారం నుండి 01, నవంబర్ శుక్రవారం వరకు మూడు రోజులు లక్ష్మీ పూజలు నిర్వహించబడునని ఆలయ ఇఓ శ్రీనివాస్ తెలిపారు.ఇందులో భాగంగా తేది 31, అక్టోబర్ గురువారం రోజున శ్రీ స్వామివారి ఊరేగింపు సేవ సాయంత్రం నిర్వహించబడునని తెలిపారు. అలాగే ప్రదాన దేవాలయంలో తేది01నవంబర్ శుక్రవారం రోజున సహస్ర దీపాలంకరణ కార్యక్రమం సాయంత్రం5-30గంటలకు అత్యంత వైభవంగా నిర్వహించబడునని ఇఓ శ్రీనివాస్ తెలిపారు.

# భారతీయ సంస్కృతి, సాంప్రదాయంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం





**బెల్లంపల్లి అక్టోబర్ 29.(ది క్రైమ్ న్యూస్):** బెల్లంపల్లి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో మంగళవారం రోజు భారతీయ సంస్కృతి, సాంప్రదాయ పద్దతిని కళాశాల డైరెక్టర్ రవిప్రసాద్ విద్యార్థులకు వివరిస్తూ. మన భారత దేశంలో 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలను కలిగి ఉందని. అయినప్పటికీ ప్రతి రాష్ట్రంలో సొంత భాష, వివిధ మతాలను అనుసరిస్తారు. రకరకాల ఆహారపు అలవాట్లు, వివిధ రకాల దుస్తులను ధరించడం, నృత్య రూపాలు, కళారూపాలు ఉన్నప్పటికీ భారతదేశంలో ఉన్న భారతీయులందరూ ఒకరికొకరు సంస్కృతులు, సాంప్రదాయాలను గౌరవిస్తూ జీవనం సాగిస్తారనీ. భారతదేశ సంస్కృతి చాలా గొప్పదని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఈ. రవి ప్రసాద్, ప్రిన్సిపల్ యం. రాజా రమేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం

## - నిత్యం రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరియాలి
## -ఎంతకాలం ఎమ్మెల్యేగా ఉంచుతారో అంతకాలం వడ్ల కటింగ్ ఉండదు
## -గత బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు రైతులను నిలువ దోపి చేశారు
## - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సుల్తానాబాద్, అక్టోబర్ 29( ది క్రైమ్ న్యూస్ ):** పెద్దపల్లి నియోజక వర్గం ఎలిగేడు మండలంలోని ముప్పిరితోట, దూలికట్ట , జూలపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో , వడ్కాపూర్, కాచాపూర్, కుమ్మరికుంట, కోనారావుపేట గ్రామాల్లో మంగళవారం రోజున సింగల్ విండో మరియు ఐకేపీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కోనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. అలాగే రైతన్నలకు పంటల పెట్టుబడికి రుణాలు ఇచ్చినట్టు చెప్పారు. టెక్నికల్ ఇబ్బందుల వల్ల మిగిలిన కొంతమంది రైతులకు త్వరలోనే రుణమాఫీ చేస్తామన్నారు. సన్న వడ్లు వేయాలని గతంలో కేసీఆర్ ప్రభుత్వం రైతులకు చెప్పి వాటిని కొనుగోలు చేయకుండా మోసం చేశారని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన మేరకు సన్న వడ్లను కొనుగోలు చేయడమే కాకుండా వాటికి క్వింటాలుకు రూ. 5 వందల బోనస్ అందిస్తున్నదని చెప్పారు. ఏనాడు రైతుల సంక్షేమానికి పాటుపడని, రుణమాఫీ చేయని బీఆర్ఎస్ లీడర్లు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ ప్రతి కొనుగోలు సెంటర్ లోనూ వడ్ల కటింగ్ లేకుండా తాను ఎమ్మెల్యే అయినప్పటి నుండి కొనుగోల్లు జరుపుతున్నట్టు చెప్పారు. రైతులు ఎంతకాలం తనకు తమ ఆశీర్వాదాలు అందిస్తారో అంతకాలం వడ్ల కటింగ్ అనేది ఉండదని స్పష్టం చేశారు. నిత్యం రైతుల కోసం ద పనిచేసే రైతు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. రైతుల కోసం తాము ఎంత సాధ్యమైతే అంతవరకు పనిచేస్తానని, వారి కళ్ళలో ఆనందం ముఖాల్లో చిరునవ్వు చూడటం తన జీవిత లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి మార్కెట్ చైర్మన్ గండు సంజీవ్, దూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు,కాంగ్రెస్ పార్టీ ఎలిగేడు మండల అధ్యక్షులు సామా రాజేశ్వర్ రెడ్డి, జూలపల్లి మండల అధ్యక్షులు బొజ్జశ్రీనివాస్ మరియు డైరెక్టర్లు మరియు మాజీ జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు లోక జలపతి రెడ్డి, ధరవేణి నర్సింగ్ యాదవ్, కొమ్ము పోచాలు, హర్షణపెల్లి వెంకటేశ్వర్





రావు, పుల్ల రావు, పర్శరాములు, వామన్ రావు, భూమేష్, సత్తన్న, సంతోష్ రావు,సిరికొండ కొమురయ్య, గొట్టేముక్కలు రవీందర్ రెడ్డి,బండి స్వామి , మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , మహిళలు, రైతుల, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారం రాగానే అహంకారపూరిత మాటలా

## - అస్వస్థతకు గురైతే అస్తమా అనడం ఆ మంత్రి అవివేకమే
## - కాంగ్రెస్ పాలనలో పేద విద్యార్థులపై చిన్నచూపు
## - చులకనగా మాట్లాడిన మంత్రి విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి
## - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర మంత్రి మంథని శాసనసభ్యులు శ్రీధర్ బాబు అధికారంలోకి రాగానే అహంకారపూరితంగా మాట్లాడుతున్నాడని, ముత్తారం మండలంలోని కస్తూర్బా పాఠశాలల్లో విద్యార్థులు అస్వస్థతకు గురైతే పూర్తి వివరాలు తెలుసుకోకుండా మాట్లాడిన తీరే ఇందుకు నిదర్శనమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన ఆయన జరిగిన సంఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూర్బా గురుకుల పాఠశాల ఆవరణలో రెండు మూడు రోజుల క్రిందటే పరిశుభ్రత కోసం గడ్డి మందు కొట్టించారని, అయితే విద్యార్థులకు పనిష్మెంట్ పేరుతో గడ్డి తొలగించే పని అప్పగించడంతో అస్వస్థతకు గురైనట్లు తమకు పూర్తి సమాచారం అందిందన్నారు. అయితే విద్యార్థులు అస్వస్థతకు గురైతే పరామర్శించిన మంథని ఎమ్మెల్యే శితాకాలం కావడంతో చలి ప్రభావంతో విద్యార్థులు అస్వస్థతగా గురయ్యారని, అస్తమా కారణమనే రీతిలో మాట్లాడారని, మంత్రిగా ఆయన మాట్లాడిన తీరు అవివేకానికి నిదర్శనమని అన్నారు. చలికాలంలో ఒక్కరో ఇద్దరో విద్యార్థులకు అస్తమా ఉంటే అస్వస్థతకు గురవుతారే కానీ పదుల సంఖ్యలో ఒకేసారి అస్వస్తతకు ఎలా గురవుతారనే విషయాన్ని ఆలోచన చేయకుండా మాట్లాడటం ఎంతవరకు



సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని గురుకులాల పనితీరు అధ్వాన్నంగా మారిపోయిందని, అక్కడక్కడా ఇలాంటి సంఘటనలే జరుగుతున్నాయని వాపోయారు. గురుకుల పాఠశాలల చదువుతున్న పేద విద్యార్థుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని అర్థం అవుతున్నారు. అలాగే ఉపాధ్యాయులు సైతం విద్యార్థులను పనిష్మెంట్ పేరుతో ఇబ్బందికి గురి చేయడం సరికాదన్నారు. ఈ విషయంలో విద్యార్థుల పట్ల చులకనగా మాట్లాడిన మంత్రి విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# కుల గణన పై అవగాహన సదస్సు..!

## - కుల గణన సర్వేకు 72 మంది ఎన్యూమరేటర్ల గుర్తింపు..!
## - అంగన్ వాడీ, ఆరోగ్య, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం - ఎన్యూమరేటర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం



**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో మంగళవారం ఎంపీడీవో లలిత అధ్యక్షతన కుల గణన (సామాజిక - ఆర్థిక ) సర్వేకు సంబంధించిన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో ఐ. సీ. డీ. ఎస్ విభాగానికి సంబంధించిన సూపర్ వైజర్స్, అంగన్వాడీ టీచర్లు, ఆరోగ్య శాఖకు సంబంధించిన ఏ. ఎన్. ఎం లు, ఆశ కార్యకర్తలు, సెర్ఫ్ విభాగానికి సంబంధించిన సీ. ఏ లు, వీవో లతో పాటు గ్రామ పంచాయతీ కార్యదర్శులు హాజరైన్నారు. ఈ సమావేశంలో సర్వే నిర్వాహణ కు సంబంధించి ఈ వివిధ విభాగాలోని 72 మందిని గుర్తించారు. ఈ సర్వే నిర్వాహుల సంఖ్య అవసరం రీత్యా మరింత పెరిగే అవకాశం ఉంటుందని అదుకారులు తెలియజేశారు. ఈ సర్వే ప్రక్రియ త్వరలో ప్రారంభమవుతుందని, ఇందుకు గుర్తించిన సభ్యులు అందరు సంసిద్ధంగా ఉండాలని అధికారులు సూచించారు. త్వరలో ఈ సర్వేకు సంబంధించిన విధి విధానాలను ప్రభుత్వం నుండి ఉత్తర్వులు జారీ అయ్యాక వివరించడం జరుగుతుందని అధికారులు తెలియజేశారు. ఈ అవగాహన సదస్సులో తహసీల్దార్ వాసంతి, ఎంపివో భాస్కర్, ఏ. ఎస్. వో వేగొలపు శ్రీవాణి లతో పాటు వివిధ విభాగాలకు సంబంధించిన ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఝాన్సీ రెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** ఇటీవల తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ లో వేదిక కూలిన ఘటనలో గాయపడి హైదరాబాదులో చికిత్స అనంతరం బంజారాహిల్స్ లోని ఆమె స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని మంగళవారం కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందాడి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకొని నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, తొర్రూరు, రాయపర్తి మాజీ మండల అధ్యక్షులు జక్కుల రాం రెడ్డి, మాచర్ల ప్రభాకర్, కాంగ్రెస్ బీసీ సెల్ నాయకులు దీకొండ మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పుష్కర ఘాట్ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరిన మాజీ సర్పంచ్

## - సర్వే నిర్వహించిన సింగరేణి అధికారులు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికీ పుష్కరఘాట్ మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని కోరిన ముస్త్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు రామగిరి లావణ్య కోరారు. ముస్త్యాల గ్రామస్తులు పుష్కరఘాట్ లేక చాల ఇబ్బంది పడుచున్నారు అని తెలంగాణ రాష్ట్ర మంత్రిదుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలియజేయడం జరిగింది లావణ్య అన్నారు. వెంటనే స్పందించిన మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆర్జి-వన్ జి ఎంకి తెలువడం జరిగింది జి ఎం సివిల్ డిపార్ట్ మెంట్ వాళ్లను ముస్త్యాల గ్రామానికి పంపియడం జరిగింది .సివిల్ డిపార్ట్ మెంట్ వాల్లు వచ్చి పుష్కర గాటు కు కొలతలు తీసుకోవడం జరిగింది. ముస్త్యాల గ్రామం తరుపున మన తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి కృజ్ఞతలు తెలిపారు. ఆర్ జి-వన్ జి ఎం కి కృజ్ఞతలు తెలుపడం జరిగిందనిలావణ్యఅన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఇంటింటి కుటుంబ సర్వే ప్రణాళికతో చేయాలి

## - ఎంపీడీవో సురేష్



**ముత్తారం. అక్టోబర్. 29. (ది క్రైమ్ న్యూస్):** నవంబర్ 6నుంచి నిర్వహించే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో సురేష్ మంగళవారం రోజున ఎన్యుమరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వేలో ప్రజల సామాజిక,ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ,కుల వివరాలను సేకరించాలని సూచించారు. ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని,ఎస్సీ,ఎస్టీ ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక,ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ అవకాశాల వారిని మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని తెలిపారు. సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు,ధరణి పాస్ పుస్తకాలు దగ్గర ఉంచుకునేలా ప్రచారం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ మహమ్మద్ షరీఫ్ బి,ఈజిఎస్ ఈసి రాజేశం, ఎపిఎం పద్మ,గ్రామ పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదానం అభినందనీయం

## -తొర్రూరు సిఐ జగదీష్



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** తొర్రూరు పట్టణ కేంద్రంలో పేద ప్రజలకు ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని తొరూరు సిఐ కె.జగదీష్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని జయశంకర్ సర్కిల్ లో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని సీఐ జగదీష్ ప్రారంభించి మాట్లాడారు. గత తొమ్మిది సంవత్సరాల కాలం నుండి మండలంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ మన్ననలు పొందుతున్న స్వచ్ఛంద సంస్థ 3 నెలల కాలంగా పుట్టిన రోజు, వివాహాది శుభకార్యాలు పురస్కరించుకుని దాతలను భాగస్వామ్యులు చేస్తూ ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అందులో భాగంగా తన పుట్టినరోజున ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం తృప్తినిస్తుందని చెప్పారు. పేద ప్రజలకు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఫౌండర్ సిరికొండ విక్రమ్ కుమార్, సంస్థ ప్రతినిధులు కొత్త వెంకట్ రెడ్డి, మియాపురం రమాకాంత్, కాసోజు రాజేష్, మద్దెల సంతోష్, ఎనమాల శ్రీధర్, నక్క మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఝాన్సీ రెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** ఇటీవల తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ లో వేదిక కూలిన ఘటనలో గాయపడి హైదరాబాదులో చికిత్స అనంతరం బంజారాహిల్స్ లోని ఆమె స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని మంగళవారం కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందాడి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకొని నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, తొర్రూరు, రాయపర్తి మాజీ మండల అధ్యక్షులు జక్కుల రాం రెడ్డి, మాచర్ల ప్రభాకర్, కాంగ్రెస్ బీసీ సెల్ నాయకులు దీకొండ మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 6 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు
- సర్వే నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను కలెక్టర్లు పకడ్బందీగా పూర్తి చేయాలి - సర్వే షెడ్యూల్ పై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి - సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క







**పెద్దపల్లి, అక్టోబర్ -29: ( ది క్రైమ్ న్యూస్ ):** నవంబర్ 6 నుంచి నిర్వహించే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సమీక్షించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక ,ఆర్థిక ,విద్య ,ఉపాధి, రాజకీయ, కుల సర్వే ) నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని, ఎస్సీ ,ఎస్టీ ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాల వారికి మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరణ జరగాలని, దానికి తగిన విధంగా ప్లాన్ తయారు కావాలన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని, గ్రామం మండల జిల్లా సాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయాలని, సి.ఆర్.పీ, గెస్ట్ టీచర్ల సేవలు తీసుకోవచ్చన్నారు.150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్ లను అప్ డేట్ చేయాలని, ఎన్యుమరేటర్ కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని, 10 ఈబీ బ్లాక్ లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్వైజర్ ఉండాలని, సూపర్ వైజర్ 10% ఇండ్లను ర్యాండం గా ఎంచుకొని డేటా వివరాలు తనకి చేయాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారులు నోడల్ అధికారిగా నియమించాలని, ఇలాంటి పెద్ద స్థాయి సర్వేలలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్యుమరేటర్ సూపర్వైజర్ లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు మార్గదర్శకాలు ముద్రణ స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని, ఇండ్ల జాబితా చేపట్టాలన్నారు.సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా ప్రచారం చేయాలని అన్నారు. సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలన్నారు.ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబం యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేయాలని, నింపిన షెడ్యూల్ ఫారం లోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. రోజువారి సర్వే పూర్వ ప్రతిని జిల్లా వారీగా ఏరోజు కారోజు సాయంత్రం 6 గంటలకు తెలియజేయాలన్నారు.సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూజిల్లా యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ల బాధ్యతలు స్పష్టంగా తెలియజేసామని, ఏ ఇండ్లు మిస్ కాకుండా ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి చేయాలని, షెడ్యూల్ రూపకల్పన, స్టీకర్, అవసరమైన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారుసమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామకం జరగాలని, వీరికి జిల్లా స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని, ప్రజల వివరాలకు గోపిక పాటించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఎన్యుమరేటర్లకు స్పష్టమైన ఆదేశాలు అందించాలని సీఎస్ సూచించారు.సిద్దిపేట నుంచి పాల్గోన్న రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూలి, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ చరిత్రలో నిలిచిపోయే ప్రక్రియ అవుతుందని అన్నారు. సర్వే నిర్వహణ పై శాసనసభ తీర్మానం ప్రవేశపెట్టి, క్యాబినెట్ లో ఆమోదం పొంది సంబంధిత ఉత్తర్వులు జారీ చేశామన్నారు.ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ సిద్ధం చేయాలని అన్నారు. సర్వే ప్రక్రియ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. సూపర్ వైజర్ లు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. సీఎస్ నుంచి క్షేత్రస్థాయి అధికారి వరకు సమన్వయంతో పని చేస్తూ ఏ తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలని, దేశానికే రోల్ మోడల్ విధంగా మన పని తీరు ఉండాలని అన్నారు. నల్గొండ నుంచి పాల్గొన్న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూసర్వే నిర్వహణ షెడ్యూల్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. సర్వే పూర్తి చేసిన ఇంటికీ స్టిక్కర్ అంటించాలని అన్నారు. నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభమవుతుందని, నవంబర్ నెల చివరి వరకు ప్రతి ఇంటి సర్వే పూర్తిచేసే వివరాలు ఆన్ లైన్ లో పక్కాగా నమోదు చేయాలన్నారు.మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూఎన్యుమరేటర్ లతో ఇంటింటి సర్వే నిర్వహించడం ఎంత ముఖ్యమో, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి డాటా ఎంట్రీ వివరాలను ప్రాప్తి చేయడం అంతే ముఖ్యమన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు పై మంత్రి ఉత్తమ్ సమీక్షిస్తూజిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో వచ్చే దాన్యం దిగుబడి, అందుబాటులో ఉన్న గోడౌన్ సామర్థ్యం మేరకు అవసరమైతే ఇంటర్మీడియట్ గోడౌన్లను సిద్ధం చేసుకోవాలన్నారు. మిల్లింగ్ చార్జీలు గతంలో చాలా తక్కువగా ఉండేవని, వీటిని పెంచేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్సు చేసిందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రాకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్షమాట్లాడుతూ అన్ని మండలాలలో మండల స్పెషల్ ఆఫీసర్ ల ఆధ్వర్యంలో రేపు ఎనుమారటర్స్ మరియు సూపర్వైజర్ లకు ట్రైనింగు నిర్వహిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ, జిల్లా అధికారులు, సంబంధిత,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి వేడుకలకు ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయము

**కరీంనగర్ టౌన్,అక్టోబర్ 29(ది క్రైమ్ న్యూస్):** భారతీయ సంస్కృతికి అద్దం పట్టే దీపావళి పండుగ వేడుకల కోసం కరీంనగర్ లోని శ్రీ మహాశక్తి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని త్రికరణ శుద్ధిగా ఆరాధించే భక్తులకు కొంగు బంగారంగా మారింది. విజయాన్ని కోరేవారికి విజయలక్ష్మి గా, విద్యార్థులకు విద్యాలక్ష్మిగా, ఐశ్వర్యాన్ని కోరి ఆరాధించే వారికి ధనలక్ష్మిగా, సమస్త కోరికలు నెరవేర్చే వరలక్ష్మిగా, అష్ట ఐశ్వర్య ప్రదాయినిగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ప్రసిద్ధికెక్కింది. శ్రీ శ్రీ శ్రీ విరూపాక్ష హంపి జగద్గురు శంకరాచార్య దివ్య ఆశీస్సులతో శ్రీ మహాశక్తి దేవాలయంలో దీపావళి మహోత్సవ వేడుకలనుఘనంగానిర్వహించడానికిఆలయనిర్వాకులు తగిన ఏర్పాట్లు చేశారు. మంగళవారం రోజు నుండి దీపావళి మహోత్సవ వేడుకలు ప్రారంభమైన నేపథ్యంలో దేవాలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలు, పూల అలంకరణతో కనువిందు చేసేలా ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. సాయంత్రం వేళ అమ్మవార్లకు నాణేలతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. 30వ తేదీ ధన త్రయోదశి సందర్భంగా సాయంత్రం 6:30 గంటలకు అమ్మవార్లకు ఫల పంచామృతం, మంగళ ద్రవ్యాభిషేక కార్యక్రమాలు, 31 గురువారం రోజున నరక చతుర్దశి, దీపావళి పండగ సందర్భంగా ఉదయం ఉదయం ఏడు గంటలకు అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ, మహా హారతి , నవంబర్ ఒకటో తేదీ శుక్రవారం రోజున ఉదయం 9 గంటలకు లక్ష్మీ కుబేర హెూమము, పూర్ణాహుతి , తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమాలను చేపట్టనున్నారు. హిందూ సంస్కృతికి అద్దం పట్టే దీపావళి పండుగను ఆశ్వీయుజ బహుళ చతుర్దశి నాడు నరక చతుర్థి గానూ, అమావాస్యను దీపావళి పుణ్యదినంగా జరుపుకుంటున్నామని, శ్రీ మహాలక్ష్మి పూజ జరిపి, రాక్షసుల బాధలు తొలగిన ఆనందాన్ని వ్యక్తం చేయడానికి దీపాలంకరణ చేసి బాణాసంచా కాలుస్తున్నామని, సకల సంపదలకు నిలయమైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని నిష్టతో పూజించే వారికి సిరి సంపదలు సుఖసంతోషాలు చేకూరుతాయని ఆలయ పండితులు తెలిపారు. దీపావళి పండుగనాడు శ్రీ మహాశక్తి దేవాలయ శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని పూజించి అనుగ్రహం పొందగలరని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.



# కేజీబీవీ పాఠశాలను సందర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు సునీల్ రెడ్డి





**ముత్తారం.అక్టోబర్.29.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ఇటీవల విద్యార్థులు ఒక్క సారిగా తీవ్ర దగ్గు,శ్వాస సమస్యతో విద్యార్థులు అస్వస్థతకు గురికాగా ఈ సంఘటనకు గల కారణాలకై పాఠశాల సిబ్బందిని సునీల్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని భోజనశాలను, తరగతి గదులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల సమీపంలో డంపింగ్ యార్డ్ ఉండడం వలన గ్రామాల్లో సేకరించిన చెత్తని ఇక్కడే కాల్చడంతో వాయు కాలుష్యం ఏర్పడి విద్యార్థులు అస్వస్థతకు గురి అయ్యారని అలాగే విద్యార్థులతో పాఠశాలలో ఆక్టివిటీల పేరుతో అన్ని పనులను చేయిస్తున్నారని ఆయన మండిపడ్డాడు. పాఠశాలలో డ్రైనేజి వ్యవస్త సక్రమంగా లేదని సెప్టిక్ ట్యాంక్ వద్ద మురుగునీరు చేరి దుర్వాసన వస్తుందని అన్నారు.వెంటనే ఇక్కడి నుండి డంపింగ్ యార్డ్ను మరొక చోటుకు తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బిరుదు గట్టయ్య, పేయ్యల కుమార్, మూగ మల్లేష్, ప్రశాంత్, మహేష్, హరీష్ రావు, తదితరులు ఉన్నారు.

# రైతుల కష్టసుఖాల్లో నేనెప్పుడూ ఉంటా

- రాష్ట్రంలో నడుస్తున్నది రైతు ప్రభుత్వం
- వారి కళ్ళల్లో ఆనందమే మాకు శ్రీరామరక్ష
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు





**పెద్దపల్లి అక్టోబర్ 29 (ది క్రైమ్ న్యూస్ ):** సుల్తానాబాద్ మండలం సుద్దాల, రేగడి మద్దికుంట, అల్లిపూర్, రాముని పల్లి, కనుకుల, మంచిరామి, తొగర్రాయి గ్రామాల్లో మంగళవారం సింగిల్ విండో, ఐకెపి వద్ద కొనుగోలు సెంటర్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతుల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతుల భాగస్వామ్యం, వారి ఆశీస్సులతోనే కాంగ్రెస్ పాలన కొనసాగుతోందని చెప్పారు. పెద్దపల్లి నియోజకవర్గంలో రైతులు వరి నాట్లు వేసింది మొదలుకొని పంటలకు సాగునీరు అందించడం, వడ్లు అమ్మే వరకు తాను వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నట్టు చెప్పారు. రైతుల ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వానికి శ్రీరామరక్ష అని చెప్పారు. అందుకే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసి తిరిగి పంటలకు పెట్టుబడి కోసం రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుత సీజన్లో రైతులకు సన్న వడ్లకు క్వింటాలుకు రూ.5 వందల చొప్పున బోనస్ అందజేస్తున్నట్లు చెప్పారు. ఒక రైతుకు పరిమితి లేకుండా ప్రతి క్వింటాలుకు బోనస్ చెల్లించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలకు తావు లేదన్నారు. ఏనాడు రైతుల సంక్షేమం పట్టని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుతం రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తోందని, ఇలాంటి నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు కాలనీ కాంగ్రెస్ కృతజ్ఞతలు



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డి.శ్రీదర్ బాబును కాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్వాగతం పలికారు. సోమవారం సాయంత్రం మంథని నుండి వస్తున్న మంత్రినీ కాంగ్రెస్ పార్టీ కాలనీ పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్ నాయకత్వంలో కార్యకర్తలు పోతన కాలనీ చౌరస్తాలో శాలువాలు కప్పి, పూలదండలు వేసి, బాణసంచా కాల్చి స్వాగతం పలికారు. రామగుండం కార్పొరేషన్ ఏరియా (రుడా) ఏర్పాటుకు కృషి చేసినందుకు గాను, పట్టణ అధ్యక్షులు రాజేష్ మంత్రి శ్రీధర్ బాబుకు స్వీట్ తినిపించి కృతజ్ఞతలు తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మరెల్లి రాజిరెడ్డి, కార్పొరేటర్ శంకర్ నాయక్, వెంకట్రావుపల్లి తాజా మాజీ సర్పంచ్ చాట్ల సదానందం, మాజీ ఎంపిటిసి శనిగరం తిరుపతి, నాయకులు జక్కుల దామోదర్, తిరుపతి రెడ్డి, యాదగిరి తిరుపతి, ఎ.రాములు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్ ఓ ఇంటిలో, అర్ధరాత్రి ప్రమాదవశాత్తు విద్యుత్ అగాథంతో, ఇద్దరు మహిళలు శరీరాలు పూర్తిగా కాలిపోయి మృతి చెందగా, ఈ విషయం తెలిసిన వెంటనే, మంత్రివర్యులు శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు, కాంగ్రెస్ మండల నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు సంఘటన స్థలానికి వెళ్లి, ఆ సంఘటనను పరిశీలించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఆ నిరుపేద కుటుంబానికి దహన సంస్కారాల కోసం 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, కొరకొప్పుల నీరజ తులసీరామ్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, యువజన కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్,టౌన్ ప్రెసిడెంట్ కాటం సత్యం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం, సీనియర్ నాయకులు కొప్పుల రాంచందర్, గ్రామ శాఖ అధ్యక్షులు కొండు అంజయ్య, కుంట చక్రవర్తి ,మట్ట రాజ్ కుమార్, సైకిల్ టెక్స్ సమ్మయ్య,బోగ ప్రకాష్, బంక్ మల్లేష్ గౌడ్,ఆరెల్లి మహేందర్, సంతోష్, గాజుల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలు అమలు చేయాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి...



**జమ్మికుంట అక్టోబర్ 29 (ది క్రైమ్ న్యూస్):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని, అమలు చేసేవరకు ప్రజల పక్షాన సిపిఎం శ్రేణులు ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసు దేవ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున సిపిఎం జమ్మికుంట మండల మూడవ మహాసభల సందర్భంగా మోత్కుల గూడెం చౌరస్తా నుండి గాంధీ చౌక్ మీదుగా వర్తక సంఘం భవనం వరకు ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు. మహాసభల సూచికగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు కొప్పుల శంకర్ ఆవిష్కరించారు. అనంతరం ప్రతినిధుల సభ జరిగింది. ముందుగా ఇటీవల మృతి చెందిన పార్టీ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈమహాసభకు బాసిర సంపత్ రావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి నేటికీ అమలు చేయలేదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తుందని, నిత్యవసర ధరలు విపరీతంగా పెంచిందని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువులపై టాక్సీలు పెంచడంతో నిత్యవసర వస్తువుల ధరలు అమాంతంగా పెరిగాయన్నారు. దేశభక్తి పేరుతో దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను నేషనల్ మోనిటేషన్ పైప్ లైన్ పేరుతో ఆరు లక్షల కోట్ల విలువైన ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేశారని అన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. 2024 ఏప్రిల్ నుండి అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధర బ్యారెల్ కు 89.40 డాలర్ల నుండి 73. 59 డాలర్లకు పడిపోయిందని, దాదాపు 18 శాతం మేర తగ్గిందన్నారు. కానీ మోడీ ప్రభుత్వ ఆదేశాల మేరకు చమురు ఉత్పత్తి కంపెనీలు దేశంలో రిటైల్లో పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించలేదన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు అధిక ద్రవ్యోల్బణానికి దోహదపడ తాయన్నారు. కూరగాయలు, ఆహార ధాన్యాలు, ఇతర నిత్యవసర వస్తువుల ధరలు పెరగడానికి కారణం అవుతాయన్నారు. పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర క్యాబినెట్ ఇటీవల ఆమోదించిన ఒకే దేశం ఒకే ఎన్నిక భావనను సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది అన్నారు. పార్లమెంటు, శాసనసభ, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడానికి తీసుకునే చర్యలు పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకు, సమైక్య వ్యవస్థకు విఘాతం కలిగిస్తాయన్నారు రాష్ట్రాల శాసనసభకు ఐదేళ్ల కాలపరిమితి కల్పిస్తున్న రాజ్యాంగాన్ని ఇది ఉల్లంఘిస్తుంది అన్నారు. రాష్ట్రాల హక్కులను నులిపేసే జమిలీ ఎన్నికలను తిరస్కరించాలని అ న్నారు. ఇజ్రాయిల్ కు ఆయుధాల ఎగుమతులపై తక్షణమే నిషేధం విధించాలన్నారు. దేశంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు, లైంగిక వేధింపులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక రకాలుగా మహిళలు హింసకు గురవుతూనే ఉన్నారని, మహిళల రక్షణ కోసం సమగ్రమైన చట్టాలు రూపొందించాలని, బాధితులకు న్యాయం జరిగేంత వరకు అన్ని విధాల సహాయం అందించాలన్నారు. మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి భవిష్యత్తు ఆందోళన పోరాట కార్యక్రమాలను రూపొందించుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, జోన్ కమిటీ సభ్యులు కొప్పుల శంకర్, జక్కుల రమేష్ యాదవ్, ఇల్లంధకుంట ప్రజా సంఘాల కన్వీనర్ చెల్పూరి రాములు, మండల నాయకులు రావుల ఓదెలు, బైరం సమ్మయ్య, గడ్డం శోభన్, వడ్లూరి కిషోర్, చల్ల కుమార్, రామస్వామి, క్రాంతి, ఖలీల్ పాషా, ప్రసాద్, పోచయ్య, కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పదవి పోయి కమీషన్లు రాక మెదడు పనిచేయడం లేదు రసమయికి

## - కెడిసిసి డైరెక్టర్ అలువాల కోటి



**తిమ్మాపూర్ (ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ దళిత నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డైరెక్టర్ అలువాల కోటి మాట్లాడుతూ..... రసమయి బాలకిషన్ తన పదవి పోయినప్పటి నుండి కమీషన్లు రాక మెదడు పనిచేయక పదేళ్ళుగా కమీషన్లు తీసుకున్న అలవాటుకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కమీషన్లు తీసుకుంటున్నాడన్న భ్రమలో కవ్వంపల్లి సత్యనారాయణను కమీషన్ల నారాయణ అంటూ పిచ్చి కూతలు కూస్తూ అవాకులు చేవాకులుగా మాట్లాడడం చాలా సిగ్గు చేటని, కవ్వంపల్లి కుటుంబంలో అందరూ విద్యావంతులేనని పేద ప్రజలకు ప్రాణభిక్ష పెట్టిన కుటుంబం వాళ్లదని అలాంటి వారిపై ఎన్నో అసత్యపు మాటలు మాట్లాడాడని అన్నారు.జన్వాడ ఫాంపౌజ్ లో జరిగిన దివాళీ దావత్ లో డ్రగ్స్ వాడినట్టుగా నమోదైన కేసులో పరారీలో ఉన్న ఆ ఫాంహౌజ్ యజమాని రాజ్ పాకాలతో రసమయి బాలకిషన్ కు బలమైన సంబంధాలు న్నాయని, రాజ్ పాకాల ఇంట్లో రసమయి ఫొటోలు ఉండటం అనుమానాలకు తావిస్తోందని ఈ వ్యవహారంలో రసమయి పాత్ర తేలాల్సి ఉందన్నారు. పార్టీలో కొకైన్ మద్దూరి విజయ్ కొకైన్ వాడినట్టుగా పరీక్షల్లో తేలడమే కాకుండా స్వయంగా ఆయనే పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో పేర్కొన్నందున జన్వాడ ఫాంహౌజ్ లో జరిగింది మందు పార్టీ కాదని, డ్రగ్ పార్టీ అని వారు పేర్కొన్నారు. గులాబీ నేతలు డ్రగ్ పార్టీని మందు పార్టీగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు.ఇంట్లో జరిగే విందయితే క్యాసినోలో వాడే కాయిన్లతో పనేమిటని వారు ప్రశ్నిస్తూనే ఇది తెలంగాణ సంస్కృతి కాదని పేర్కొన్నారు.ఉద్యమ సమయంలో అంతర్పుల నాగరాజు ధూమ్ ధామ్ ను ఏర్పాటు చేస్తే దాన్ని పక్కకు నెట్టి కళాకారులను తొక్కి ధూంధాం వ్యవస్థాపకుని నేనేనని చెప్పుకున్న బట్టే బాస్ దగుల్బాజీ రసమయని అన్నారు.2009లో ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుంటే కెసిఆర్ కుటుంబంతో నాకు ప్రాణభయం ఉందని చెప్పినటువంటి రసమయి ఈరోజు దొరకాళ్ల దగ్గర కుక్కలా ఉన్నాడని ఎద్దేవా చేశారు. ఉద్యమ కుటుంబానికి పోకర్స్, విదేశీమద్యం ఎలా వచ్చిందని పదేళ్లు ఎమ్మెల్యేగా ఉండి అసలైన ఉద్యమకారులను అణచివేశి ఊరు వదిలి వెళ్ళే విధంగా చేశాడని, రసమయి ఒత్తిళ్ళు తట్టుకోలేక తట్టుకోలేక ఎంతోమంది ఆత్మహత్యకు పాల్పడ్డారని, 14 ఏళ్ళు ఉద్యమంలో రసమయి వెంట తిరిగిన వాళ్లను భూములను అప్పులపాల అయే విధంగా చేసాడని అలాంటి రసమయికి కవ్వంపల్లి సత్యనారాయణను విమర్శించే స్థాయి లేదని మండిపడ్డారు.కవంపల్లి పై అసత్య వార్తలు ప్రచారం చేస్తుందని మైత్రి చానల్ పై మేము మండిపడితే రసమయికి వచ్చిన ఇబ్బంది ఏంటని తన ప్రస్తావన మేము తీయనే లేదని కొత్త జయపాల్ రెడ్డికి రసమయికి ఉన్న ఫెవికిక్ బంధం ఏంటని ప్రశ్నించారు. కవ్వంపల్లి ఎమ్మెల్యేగా అయిన మొదటి విడత లోనే 200 కోట్ల రూపాయల విలువ చేసే యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ పాఠశాలను తీసుకువచ్చాడని,చొక్కా రావుపల్లి నుండి కరీంనగర్ కు దాదాపు 15కిలో మీటర్ల వరకు బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రతిపాదనలు ఏర్పాట్లు చేశారని ,పదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో కళ్యాణ లక్ష్మి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కాకుండా రసమయి తీసుకువచ్చిన నిధులు ఏంటో చెప్పాలని, గుండ్లపెల్లి స్టేజి వద్ద చెప్పు దెబ్బలైన చరిత్ర రసమయిదని మండిపడ్డారు.కరోనా సమయంలో వైన్స్ లలోని 500రూపాయల మందుబాటిళ్ళను 5000రూపాలకు అమ్ముకున్న ఘను చరిత్ర రసమయిదని,రసమయి దొంగ మందు అమ్ముకున్నట్లు,పేకాట కేంద్రాలు నిర్వహించినట్లు తాను నిరూపిస్తానని,రసమయి దళితుడినని చెప్పుకోవడం దళితులకు సిగ్గు చేటని,రసమయి ఇకనుండి బాహుబలి -2 చూపిస్తాం అంటున్నాడని, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై గాని కాంగ్రెస్ పార్టీ పై గాని తప్పుడు కూతలు కూస్తే మేమే రసమయికి పుష్ప-2 చూపించడం తప్పదని అలువాల కోటి హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అదికార ప్రతినిధి పసుల వెంకటి మాట్లాడుతూ.....సోమవారం మాజీ ఎమ్మెల్యే రసమయి మాట్లాడిన మాటలు సభ్య సమాజం తలదించుకునేలా ఉందని, దళిత బిడ్డనని చెప్పుకుంటూ అదే దళితులను కుక్కలు, గజ్జి కుక్కలు అని సంబోధించాడని, రసమయి కుక్క గజ్జి కుక్క అయితే మిగతావాళ్లు అదే అవుతారని అన్నారు.రసమయి 2014లో 170 గజాల జాగా గోచి గొంగడి ఒక డప్పు గజ్జలు పెట్టాడని 2019లో మీ పిల్లలు భార్య పేరు మీద ఎంత ఉందో గుర్తు చేసుకోవాలని, 2023లో మూడు కోట్ల 58 లక్షల 49 644 ఉన్నట్లు పెట్టావని ఇప్పుడు నీకు ఇన్ని ఫామ్ హౌస్ లు ఏసీ కోళ్ల ఫారాలు విలాసాలు ఎలా వచ్చాయో రుజువు చేయాలని అన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లికి రాజకీయంలోకి రాకముందే అన్నీ ఉన్నాయని రసమయికి ఏమీ లేవని ఇంకోసారి కవంపల్లిని విమర్శిస్తే మేమే మిమ్మల్ని నియోజకవర్గంలో తిరగనియ్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రెడ్డిగాని రాజు, కనుకం అశోక్, మచ్చ రాజేశం, కొంకటి రాములు, నాయకులు చలిగంటి సంపత్, జీడీ శ్యామ్, కోండ్ర సురేష్, అలువాల కుమార్, శంకర్, మాతంగి సంతీష్, ఎస్.అనిల్, మానాల రవి ఎస్.శ్రీనివాస్, జే.మధు. శ్రీనివాస్, ఎల్.శ్రీనివాస్, కె.రాములు,ఎం ప్రభాకర్,రాసూరి మల్లికార్జున్, సిరిసిల్ల రాజు, యు.నరేష్. హసన్, ఎల్ మల్లయ్య టి.జంపన్న జి.రాజమల్లు, జి.చిట్టిబాబు, కనకం కుమార్,ఎస్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జడ్పీ చైర్మన్ పరామర్శ



**ముత్తారం.అక్టోబర్.29.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన గాదర్ల హరీష్ ఇటీవలే రోడ్డు ప్రమాదానికి గురై కరీంనగర్లోని భద్రకాళి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హరీష్ ను మాజీ ఎమ్మెల్యే,మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ మంగళవారం పరామర్శించారు. అతని ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుంచి అడిగి తెలుసుకున్నారు. హరీష్ కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఆయన వెంట కెడిసిసి మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, ముత్తారం మాజీ వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, కమాన్పూర్ ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య, మైదంబండ గ్రామ శాఖ అధ్యక్షుడు జంగా వెంకట రెడ్డి, తదితరులున్నారు.

# ఉద్యోగ విరమణ సహజం...

## - జ్యోతిరావు పూలే ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్

**హుజురాబాద్ అక్టోబర్ 29 (ది క్రైమ్ న్యూస్):** ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని హుజురాబాద్ జ్యోతిరావు పూలే ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ పటేల్ పేర్కొన్నారు. ములుగు జిల్లా రవాణా అధికారిగా విధులు నిర్వహించిన మహమ్మద్ సిరాజ్ ఉర్ రెహమాన్ పదవి విరమణ సందర్భంగా మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ.. రవాణా శాఖలో సిరాజ్ ఉర్ రెహమాన్ అందించిన సేవలను కొనియాడారు. హుజురాబాద్ లో సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందారని గుర్తు చేశారు. పదవి విరమణ తర్వాత శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. అనంతరం పూల మాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.



# తెలంగాణ ఉద్యమ కారుల సమస్యలను పరిష్కరించండి

## - తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీ ఆర్ జి-త్రీ జి ఎం ఆఫీస్ ఆవరణలో గల ఎకో పార్క్ ఓపెనింగ్ కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబుని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మల్లు భట్టి విక్రమార్క పాదయాత్రలో భాగంగా పెద్దపల్లి జెండా కుడలిలో వినతి పత్రం సమర్పించగా శ్రీదర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారుల సమస్యలను కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెడతామని చెప్పి 10 నెలలు కావస్తున్నా పుట్టించు కోవడం లేదు ఇప్పటికైనా మీరు ఇచ్చిన హామీలలోబాగంగా మెన్ పేస్టులో పెట్టిన విధంగా ఉద్యమకారులకు 250 గజాల స్థలం 25 వేల రూపాయల పెన్షన్ సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటుకు కృషి చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి కదార కళాధర్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా పార్లమెంట్ కన్వీనర్ బత్తుల శంకర్, మండల నాయకులు సిహెచ్ ప్రతాపరెడ్డి తదితర నాయకులు పాల్గొని వినతిపత్రం సమర్పించి రాజేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటై 10 సంవత్సరాలు గడిచినా కెసిఆర్ కాలయాపన చేస్తూ ఉద్యమ కారులను కనుమరుగు చేసి కనుమరుగైపోయాడు కాబట్టి మీరైనా ఇచ్చిన మాట నిలబెట్టుకుని ఉద్యమకారులలో మనోధైర్యాన్ని కలగజేసి మానవత్వాన్ని చాటుకోవాలని కోరారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై పోక్సో చట్టం కేసు నమోదు...

**జమ్మికుంట అక్టోబర్ 29 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో కొత్తపల్లి 20వ, వార్డుకు చెందిన నామనిసత్యనారాయణఅను53సంవత్సరాల ప్రభుత్వ ఉపాధ్యాయుడు సోమవారం రోజున సాయంత్రం ఐదున్నర గంటలకు తన ఇంటి పరిసర ప్రాంతంలో ఆడుకుంటున్న సుమారు పది సంవత్సరాల మైనర్ బాలికను ఇంటికి పిలిచి జామకాయలు ఇస్తానని చెప్పి మభ్యపెట్టాడు, ఇంటి లోపలికి వచ్చిన బాలికను ఇంట్లో ఎవరు లేని సమయంలో అసభ్యకరంగా ప్రవర్తించడంతో బాలిక గట్టిగా కేకలు వేసింది, బాలిక కేకలు వేయడంతో విడిచిపెట్టిన ఉపాధ్యాయుడువిషయంఎవరికైనాచెప్తేచంపేస్తానని బెదిరించడంతో బాలిక భయపడుతూ ఇంటికెళ్ళింది, కూలి పనికి వెళ్లిన బాలిక తల్లి సాయంత్రం 6 గంటలకు బాలిక తల్లి ఇంటికి రావడంతో వణుకుతూ బాలిక విషయం తల్లికి చెప్పింది విషయం తెలిసిన బాలిక తల్లిదండ్రులు వెంటనే స్థానిక జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పట్టణ సిఐ వరగంటి రవి, నామని సత్యనారాయణ ను విచారణ చేసి లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం, ఫోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసి మంగళవారం రోజున సదురు వ్యక్తిని రిమాండ్కు తరలించినట్టు పట్టణ సీఐ వరగంటి రవి, తెలిపారు.

## ప్లేడేలు,పీహెచ్డీలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు

### - ఓసీపీ-టు ఎంవీ డ్రైవర్ ఆవేదన

**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** ఆర్జీ-త్రీ డివిజన్ ఓసీపీ-టులో తనకు ప్లేడేలు పీహెచ్డీలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, వివరాలు అడిగితే తప్పుడు సమాచారం ఇస్తున్నారని ఎంవీ డ్రైవర్ మల్క.వెంకటేశ్వర్ రావు ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తంచేశారు. తేదీ:13/08/2024, రోజున డైరెక్టర్ (పా)కు గ్రీవెన్స్ డే రోజు ఆర్జీ-త్రీ లో రెండు నెంబర్ తో దరఖాస్తు ఇవ్వడం జరిగింది.కానీ జరిగిన అక్రమాలను, దాచిపెట్టుచున్నారు.నన్ను తప్పుదారి పట్టించుచున్నారు. కావున పై ఇట్టి విషయంపై ఓసీపీ -2 మేనేజర్కు తేదీ:01/10/2024 రోజున మరొకసారి రుజువులతో సహ దరఖాస్తు ఇవ్వడం జరిగింది. కానీ ఈరోజు వరకు నేను అడిగిన తేదీ:14/01/2024న ప్లేడే ఉండగా, తాను డ్యూటీ చేసిన ఆబ్సెంట్ పెట్టిన ప్లే డే మాస్టర్ తో పాటుగా, జనవరి నెల నుండి మొదలుకొని సెప్టెంబర్ 30 వరకు నాకు రావలసిన ప్లేడేలు ఒక నెలకి 75%, పీహెచ్డీలు50% నాకు ఇప్పటివరకు, కుట్రపూరితంగా ఇవ్వకుండా కక్ష సాధింపుచర్యలకు ఇంజినీర్ పంజాల. రమేష్ పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.ఇట్టి విషయంపై ఓసీపీ-టు కాలరీ మేనేజర్, జనరల్ మేనేజర్ కు వివిధ తేదీలలో పలుమార్లు నేను దరఖాస్తులు ఇవ్వడం జరిగింది. కానీ పై అధికారులు ఇచ్చిన ఆదేశాలను మేనేజర్ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కావున పైన పేర్కొనబడిన ఇట్టి విషయంపై విచారణ జరుపగలరని ఆర్జీ-త్రీ జీఎం ను కోరడం జరిగింది.

# క్యూబా దేశంపై ఆంక్షలను ఎత్తివేయాలి

## - కె.రఘోత్తమ రెడ్డి





**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** క్యూబా దేశంపై అమెరికా ఆంక్షలు ఎత్తివేయాలని సిఐటియు అఖిలభారత కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు మంథని అంబేడ్కర్ చౌరస్తాలో ప్లకార్డులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టు నాయకుడు, ప్రముఖ న్యాయవాది కె.రఘోత్తమ రెడ్డి మాట్లాడుతూ క్యూబా పై అమెరికా అనేక సంవత్సరాలుగా నిర్బంధాన్ని, ఆంక్షలను విధిస్తూ ఆర్థికంగా, వాణిజ్యపరంగా క్యూబా దేశాన్ని దెబ్బతీస్తుందని, దీనివలన క్యూబా ప్రజానీకం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ తరుణంలో ప్రపంచవ్యాప్తంగా క్యూబాకు సంఘీభావంగా ప్రతి ఒక్కరు నిలబడాలని కోరారు. ఐక్యరాజ్యసమితి సమావేశాలు జరుగుతున్న తరుణంలో క్యూబా పై అమెరికా సామ్రాజ్యవాదం విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని ఐక్యరాజ్యసమితిలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, నాయకులు ఆర్ల సందీప్, వేల్పుల సురేష్, బావు రవి, మంథని లింగయ్య, ఇరుగురాల ప్రసాద్, హమాలీ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అపరిచిత వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

## - గోదావరిఖని టూ టౌన్ సీఐ నక్క ప్రసాదరావు



రామగిరి, (ది క్రైమ్ న్యూస్): గ్రామాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గోదావరిఖని టూ టౌన్ సిఐ నక్క ప్రసాదరావు అన్నారు. కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ముల్కలపల్లి గ్రామంలో మంగళవారం కమాన్ పూర్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డెన్ సెర్చ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా హాజరైన గోదావరిఖని టూ టౌన్ సీ. ఐ నక్క ప్రసాద్ రావు మాట్లాడారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. గ్రామాల్లో ఎవరైనా అనుమాన స్పదంగా సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవాలన్నారు. గ్రామాల్లోని వార్డులల్లో స్వచ్ఛాందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకు రావాలని సూచించారు. సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు బ్యాంక్ మేనేజర్లు గా చెప్పుకుంటూ ఫోన్ చేస్తూ మీ బ్యాంక్ వివరాలు అడిగితే చెప్పవద్దని, అలాగే వివిధ పద్ధతుల్లో బ్లాక్ మెయిల్ చేసే విధంగా సైబర్ నేరగాళ్లు వ్యవహారిస్తున్నారని ప్రతి ఒక్క సెల్ వినియోగదారుడు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉండన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలతో ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. వాహనాలకు ఎలాంటి ధ్రువపత్రాలు లేకపోయినా సీజ్ చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఎలాంటి సమాచారం ఉన్న పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్డెన్ సెర్చ్ కార్యక్రమంలో వేకువ జామున ముల్కలపల్లి గ్రామంలో పోలీసులు ఇంటింటిని సోదా చేశారు. ఇందులో భాగంగా ధ్రువ పత్రాలు సరిగా లేని ద్విచక్ర వాహనాలు - 40, ఆటోలు - 2 పోలీసులు సీజ్ చేశారు. ధ్రువ పత్రాలు చూపించి తీసుకెళ్లాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరి ఖని వన్ టౌన్ సీ. ఐ రెండవ సీఐ కె రవీందర్‌తో పాటు కమాన్ పూర్ ఎస్. ఐ కొట్టె ప్రసాద్, ఏ ఎస్. ఐ లు బాలాజీ, ఖలీల్‌ఖాన్, శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుళ్ళు రహీం బాబు , సిబ్బంది రమేష్ శ్రీనివాస్ అశోక్ వేణుగోపాల్ రెడ్డి రవితోపాటు ఏడుగురు స్పెషల్ పార్టీ సభ్యులు ఉన్నారు.

# డాక్టర్ నిర్లక్ష్యంతో పసికందు మృతి...

## - ఆరోపించిన బాలుని తల్లిదండ్రులు..

**జమ్మికుంట అక్టోబర్ 29 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణ కేంద్రం లో ఉన్న వాత్సల్య పిల్లల హాస్పిటల్ లో జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన సూరం నరేష్, నేహా దంపతుల కుమారుడు రియాయన్స్ (11 నెలలు) తనకు జ్వరం వాంతుల తో సోమవారం రోజున హాస్పిటల్లో జాయిన్ కావడం జరిగింది. డాక్టర్ పరీక్షించి నార్మల్ ఫివర్ అని చెప్పి బాలుడు ని ఒకరోజు అడ్మిట్ చేయమని సూచించడంతో బాలుని కుటుంబ సభ్యులు అడ్మిట్ చేయడం జరిగింది, నేడు డిఛార్జ్ చేస్తానని చెప్పడం జరిగింది రాత్రి కుటుంబ సభ్యులు సిబ్బందితో బాబు ఏడుస్తున్నాడు అని ఎంత చెప్పినా పట్టించుకోలేదు బాబుకు సీరియస్ కావడంతో డాక్టర్ సుమారు నాలుగు గంటల వ్యవధిలో వచ్చి వరంగల్ అమృత హాస్పిటల్ కి రిఫర్ చేయగా తీసుకువెళ్ళడం జరిగింది అమృత ఆసుపత్రికి చేరుకున్న తరువాత డాక్టర్ పరిశీలించి బాలుడు మృతి చెందాడు అని చెప్పడం జరిగింది. గంట ముందు తీసుకువస్తే బ్రతికేవాడు అని చెప్పడం జరిగింది. ఏది ఏమైనా వాత్సల్య హాస్పిటల్ నిర్లక్ష్యం వల్ల బాలుడు మృతి చెందడం బాధాకరం గా కుటుంబ సభ్యులు భావించి తిరిగి హాస్పిటల్ వద్దకు మృతదేహాన్ని తీసుకువచ్చి ఆవేదనతో ఆందోళనకు దిగడం జరిగింది. విషయం తెలుసుకున్న జమ్మికుంట పోలీసులు వచ్చి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడాగ కేసు నమోదు చేయాలని కోరారు. ఇప్పటికైనా ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా జిల్లా కలెక్టర్, వైద్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.



# బీసీ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష







**పెద్దపల్లి, అక్టోబర్ -29: ( ది క్రైమ్ న్యూస్ ):** రంగంపల్లి లో ఉన్న బీసీ బాలుర కళాశాల వసతి గృహాన్ని మంగళవారం రాత్రి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ లో వార్డెన్ అందుబాటులో ఉంటున్నారా, ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉన్నాయా, పారిశుధ్యం బాగా ఉందా, స్టడి అవర్స్ జరుగుతున్నాయా వంటి అంశాలను ఆరా తీసిన కలెక్టర్ వసతి గృహం పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న వసతులు,భోజనం నాణ్యత మొదలగు వివరాలను కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్జంపేట పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, అక్టోబర్ -29: ( ది క్రైమ్ న్యూస్ ):** కాల్వ శ్రీరాంపూర్ మండలం మిర్జంపేట గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న బి.శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు శ్రీరాంపూర్ మండలం మిర్జంపేట గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న బి. శ్రీనివాస్ అధికారులకు సమాచారం అందించకుండా విధులకు గైర్హాజరు కావడం, అనుమతి లేకుండా సెలవు పై వెళ్లడం గమనించి పై అధికారులు పలుమార్లు మెమోలు జారీ చేశారని కలెక్టర్ తెలిపారు. ఉన్నతాధికారులు పలుమార్లు అందించిన సూచనలు ఆదేశాలను పట్టించుకోకుండా, విధులలో చేరమని అక్టోబర్ 26న చివరి అవకాశం ఇచ్చినప్పటికీ విధులలో చేరకపోవడం కారణంగా పంచాయతీ కార్యదర్శి ని విధుల నుంచి సస్పెండ్ చేస్తున్నామని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# 335 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, అక్టోబర్ -29: ( ది క్రైమ్ న్యూస్ ):** ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం కొనుగోలు కోసం జిల్లాలో 335 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్దపెల్లి జిల్లాలో 2024-25 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం కొనుగోలు కోసం 249 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కేంద్రాలు, 84 ఐకెపి కేంద్రాలు, 2 హెచ్.ఏ.సి.ఏ కేంద్రాలు మొత్తం 335 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని అన్నారు. రైతులు భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకుని రావాలని, ధాన్యం శుభ్రం చేయడం, తేమశాతం వచ్చేలా ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



**ముత్తారం.అక్టోబర్.29.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి,ముత్తారం,సందరెల్లి గ్రామాల్లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలను మంగళవారం అందజేశారు. ఈసందర్భంగా పశు వైద్యాధికారులు మాట్లాడుతూ రైతులు తమ పశువులకు తప్పకుండా గాలికుంటు వ్యాధి రాకుండా టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కల్యాణి,ఎల్ఎన్ఎ అశోక్,రేఖారాణి,గోపాల మిత్ర సభ్యులు రాములు, సారయ్య, సుధాకర్, అశోక్, శ్రీకాంత్, పశుమిత్ర కవిత, రాజేశ్వరీ, తదితరులున్నారు.

# లక్ష్యంతో పయనిస్తే లక్ష్య సాధన మీతోటే మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి

## - బాగా కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలి అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్




**పెద్దపల్లి, అక్టోబర్ 29 ( ది క్రైమ్ న్యూస్ ):** విద్యార్థులు ఒక లక్ష్యంతో పయనిస్తే లక్ష్యసాధన మిమ్ములను వెతుక్కుంటూ వస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమత రెడ్డి అన్నారు. పెద్దపల్లి మండలంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో మంగళవారం జరిగిన ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల, బీటెక్ విద్యార్థులకు ఫ్రెషర్స్ డే ఆగమనం 2కే 24కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు ట్రినిటీ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు ఏ ఒక్కరు కూడా ఖాళీగా ఉండరని దానికోసం రానున్న రోజుల్లో మెగా ఉద్యోగ మేళా నిర్వహించి ప్రతి విద్యార్థి ఉద్యోగిగా మారేలా దోహద పడదాం అని అన్నారు.. పెద్దపల్లి జిల్లాలోని మొట్టమొదటి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ ఏ ఏ సి అక్రిడేషన్ పొందిన కళాశాలగా గుర్తించిందని అభినందించారు, రానున్న రోజుల్లో అటానమస్ కాలేజ్ గా గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు , దీనికోసం గత కొద్ది మాసాలుగా ఇంజనీరింగ్ కళాశాలలో ఫీల్డ్ ట్రిప్ ఇండస్ట్రియల్ విజిట్ కార్యక్రమాలు నిర్వహించి సాంకేతికపరంగా విద్యార్థులను ఎంతో అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు దీనికి ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివే విధంగా కృషి చేయాలని నిరంతర తపనతో ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు మరియు పరిశ్రమల్లో బీటెక్ చదువుతున్న విద్యార్థుల యొక్క పాత్ర మరియు అవకాశాలు విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా బీటెక్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మరియు క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక నృత్యాలు ఎంతో ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ఏవో సురేష్, రాజిరెడ్డి, ఇ ఇ ఇ హెచ్ఓడి డాక్టర్ నటరాజన్, ఇసిఇ హెచ్ ఓ డి ప్రభాకర్, సి ఎస్ ఇ హెచ్ఓడి స్వాతి, హెచ్ఓడి పద్మిని, ఎంబీఏ హెచ్ ఓ డి డాక్టర్ ఆరిఫ్,తో పాటు పలువురు ప్రొఫెసర్లు పాల్గొన్నారు

# అభయను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## - ఐఎఫ్టియూ రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ డిమాండ్




**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** ఐఎఫ్టీయూ జాతీయ కమిటీ పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాలనిలో మంగళవారం యూనియన్ కార్యకర్తలు, పీ.ఓ.డబ్ల్యూ మహిళలు నిరసన ప్రదర్శన చేపట్టారు. స్థానిక సింగరేణి సిఈ ఆర్ క్లబ్ ఆవరణ నుండి ప్రారంభమైన నిరసన ప్రదర్శన కాలనీ వీధుల గుండా నిర్వహించారు. ప్రదర్శనలో పాల్గొన్న ఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ మాట్లాడుతూ.. కలకత్తాలో అర్జీ కర్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ డాక్టర్ అభయపై అత్యాచారం చేసి, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. స్వతంత్ర భారతదేశంలో మహిళలు ఉన్నత విద్యల కోసం నగరాలకు వెళ్లి చదివే పరిస్థితి లేకుండా, దుర్మార్గులు భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని ఆరోపించారు. మహిళలు తాము పొందిన ఉద్యోగాలను, ఉపాధిని కాపాడుకోవాలంటే వివిధ గడ్డు పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. జూనియర్ డాక్టర్ అభయ ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని పశ్చిమబెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కలకత్తా లాంటి పట్టణంలో ఒక ఉన్నత విద్య అభ్యసించే మహిళలకే రక్షణ లేకపోతే ఇక దేశంలో సామాన్యుల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. అభయపై అత్యాచారం చేసి, అంతం చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించి, మరోమారు ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో ఐఎఫ్టియూ జిల్లా నాయకులు ఈ. నరేష్, బి. అశోక్, సిహెచ్. శంకర్, పిఓ డబ్ల్యు, నాయకులు మేరీ, శారద, లక్ష్మి, అనసూయ, రాజమణి, రాములు, లింగయ్య, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఒక్క పండులో తిరుగులేనన్ని లాభాలు..

## పోషకాల పవర్‌హౌస్.. తింటే ఆ వ్యాధులన్నీ పరార్..



అవకాడో ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది.. ఈ పండులో ఎన్నో ఔషధ గుణాలు, పోషకాలు దాగున్నాయి. అవకాడోలు సాధారణంగా సూపర్ మార్కెట్‌లలోనే ఎక్కువగా లభ్యమవుతాయి. అవకాడో తీపి, చేదు, వగరు రుచి కలిగి ఉంటుంది. దీనిని జ్యూస్‌లా చేసుకోని తాగడంతోపాటు.. కూరగాయలాగా వివిధ వంటకాల్లో ఉపయోగిస్తారు. ముఖ్యంగా సలాడ్‌లు,



శాండ్‌విచ్‌లు, టోస్ట్, స్మూతీస్, డిప్స్, డెజర్ట్‌లకు జోడిస్తారు. అంతేకాకుండా, అవకాడోలు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. అందుకే వీటిని తినాలని వైద్య నిపుణులు చెబుతుంటారు. అవకాడో తినడం వల్ల కలిగే ఆరు ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకోండి.. అవకాడో ప్రయోజనాలు.. గుండెను ఆరోగ్యవంతంగా ఉంచుతుంది.. అవకాడోలు మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులతో నిండి ఉన్నాయి. అదే రకమైన కొవ్వులు ఆలివ్ ఆయిల్‌లో ఉంటాయి. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో సహాయపడుతుంది. ఇది గుండె జబ్బులు, స్ట్రోక్, ఇతర దీర్ఘకాలిక పరిస్థితుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఫైబర్‌కు మంచి మూలం.. జీర్ణక్రియ ఆరోగ్యానికి ఫైబర్ చాలా అవసరం.. బరువు నిర్వహణకు తోడ్పడేలా ఎక్కువ కాలం నిండుగా అనుభూతి చెందడంలో మీకు సహాయపడుతుంది. అవోకాడోలు కరిగే, కరగని ఫైబర్ రెండింటికి అద్భుతమైన మూలం. ఇవి మీ జీర్ణవ్యవస్థను బాగా అమలు చేయడానికి కలిసి పని చేస్తాయి. విటమిన్లు-ఖనిజాలు అవోకాడోలు విటమిన్ సి, ఇ, కె, బి6, పొటాషియం, మెగ్నీషియం, ఫోలేట్‌తో సహా ముఖ్యమైన విటమిన్లు, ఖనిజాల పవర్‌హౌస్. ఈ పోషకాలు గాయాలు నయం చేయడంలో, రోగనిరోధక వ్యవస్థ పనితీరు, ఎముకల ఆరోగ్యం వంటి విభిన్న శారీరక విధుల్లో కీలక పాత్ర పోషిస్తాయి. కంటి ఆరోగ్యాన్ని పెంచుతుంది. అవకాడోలు లుటిన్, జియాక్సంతిన్‌లను కలిగి ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యానికి ముఖ్యమైన రెండు కెరోటినాయిడ్లు. ఈ పోషకాలు వయస్సు-సంబంధిత మచ్చల క్షీణత, కంటిశుక్లం నుండి రక్షించడంలో సహాయపడతాయి. పేగు ఆరోగ్యానికి తోడ్పడుతుంది.. అవకాడోస్‌లోని ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు మొత్తం ఆరోగ్యానికి ముఖ్యమైన మంచి గట్ బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. ఒక ఆరోగ్యకరమైన గట్ మైక్రోబయోమ్ ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులు వంటి అనేక దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి పనిచేస్తుంది.. జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. అవకాడోలు అభిజ్ఞా పనితీరు, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. మెదడు ఆరోగ్యానికి కీలకమైన ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు అధికంగా ఉండటం దీనికి కారణం కావచ్చు..

## మానవాళిపై పగబట్టిన వైరస్‌లు ..

### కరోనా కంటే వేగంగా విస్తరిస్తోన్న బర్డ్ ఫ్లూ.. ప్రమాదకరం అంటూ ఆందోళన



ప్రపంచవ్యాప్తంగా వివిధ రకాల వ్యాధులపై పరిశోధనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా బర్డ్ ఫ్లూపై కూడా ఓ పరిశోధన జరిగింది. పిట్స్‌బర్గ్‌లో బర్డ్ ఫ్లూపై పరిశోధనలు చేస్తున్న శాస్త్రవేత్తలు ఈ వ్యాధిని పెద్ద ముప్పుగా అభివర్ణించారు. రాబోయే కాలంలో ఈ వ్యాధి భారీ సంఖ్యలో ప్రజలకు సోకే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. బర్డ్ ఫ్లూ వైరస్ హెచ్5ఎన్1 చాలా వేగంగా విస్తరిస్తున్నట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. దీంతో ఇప్పుడు పక్షులు, జంతువులకు కూడా వ్యాధి సోకుతోంది. ఈ వైరస్ ఇలాగే పెరుగుతూ ఉంటే రాబోయే కాలంలో కరోనా కంటే ప్రమాదకరమైన మహమ్మారి రూపం దాల్చవచ్చు. కోవిడ్ కంటే బర్డ్ ఫ్లూ 100 రెట్లు ఎక్కువ ప్రమాదకరం అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బర్డ్ ఫ్లూ గతంలో కంటే ఇప్పుడు చాలా వేగంగా విస్తరిస్తున్నందున శాస్త్రవేత్తలు ఈ భయాన్ని వ్యక్తం చేస్తున్నారు. గతంలో కోళ్లలో మాత్రమే ఈ వ్యాధి ఎక్కువగా ఉండేది. అయితే ఇప్పుడు ఆవులు, పిల్లులు, మనుషులు కూడా దీని బారిన పడుతున్నారు. బర్డ్ ఫ్లూ ఇన్ఫెక్షన్ అమెరికాలో కోళ్లు, 337,000 కోడిపిల్లల్లో ఉన్నట్లు కనుగొన్నారు. దీంతో భారీ సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. తాజాగా అమెరికాలోని టెక్సాస్‌లోని ఓ డెయిరీ ఫామ్‌లో పనిచేస్తున్న వ్యక్తికి హెచ్5ఎన్1 వైరస్ సోకినట్లు తేలింది. ఈ కారణంగానే శాస్త్రవేత్తలు దీనిపై పరిశోధనలు చేయగా.. బర్డ్ ఫ్లూ వైరస్ లో అనేక రకాల మ్యుటేషన్లు జరుగుతున్నట్లు గుర్తించారు. ఇంతలో బర్డ్ ఫ్లూ కోవిడ్ కంటే పెను ముప్పుగా మారుతుందా.. భారతదేశంలో కొత్త అంటువ్యాధి రూపాన్ని తీసుకుంటుందా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. బర్డ్ ఫ్లూ అంటే ఏమిటి? రాజస్థాన్ వెటర్నరీ అండ్ యానిమల్ సైన్సెస్ యూనివర్శిటీకి చెందిన డాక్టర్ ఎన్ఆర్ రావత్ హెచ్5ఎన్1 ఇన్ఫ్లుఎంజా వైరస్ వల్ల బర్డ్ ఫ్లూ వస్తుందని వివరించారు. ఈ వైరస్ పక్షుల మధ్య వ్యాపిస్తుంది. వాటి శ్వాసనాళాలపై దాడి చేస్తుంది. ఈ కారణంగా పక్షులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడతాయి. సరైన సమయంలో చికిత్సను అందించకపోతే అవి చనిపోతాయి. ఈ వైరస్ పక్షుల మలం, లాలాజలం ద్వారా ఒకదానికొకటి వ్యాపిస్తుంది. దీని ఇన్ఫెక్షన్ రేటు చాలా ఎక్కువగా ఉంది. కొద్ది రోజుల్లోనే ఈ వైరస్ లక్షలాది పక్షులకు సోకుతుంది. వాటి మరణానికి కారణమవుతుంది. బర్డ్ ఫ్లూ మనుషులకు ఎలా వ్యాపిస్తుంది? బర్డ్ ఫ్లూ సోకిన పక్షుల నుంచి మనుషులకు వ్యాపిస్తుందని డాక్టర్ రావత్ వివరించారు. పక్షుల చుట్టూ నివసించే, పౌల్ట్రీ ఫామ్‌లలో పనిచేసే వ్యక్తులు ఈ వ్యాధి బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. బర్డ్ ఫ్లూ పక్షి మలం పడిన ప్రాంతాల్లో తిరిగే మానవులకు వ్యాపిస్తుంది. దీని వల్ల దగ్గు, జలుబు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడుతుంది. కొన్ని సందర్భాల్లో ఇది న్యుమోనియాకు కూడా కారణం అవుతుంది. సకాలంలో చికిత్స చేయకపోతే, మరణం సంభవించవచ్చు. ఇది కోవిడ్ కంటే ప్రమాదకరమా? కోవిడ్ కంటే బర్డ్ ఫ్లూ చాలా ప్రమాదకరమని ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్‌లోని కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్ హెచ్ఓడి డాక్టర్ జుగల్ కిషోర్ చెప్పారు. దీని కారణంగా మరణాల రేటు కోవిడ్ కంటే చాలా రెట్లు ఎక్కువ. అయితే బర్డ్ ఫ్లూ మానవ సంక్రమణ తక్కువగా ఉంటుంది. అంటే ఈ వైరస్ పక్షి నుంచి మనిషికి వ్యాపించినప్పటికీ.. ఇది ఒకరి నుంచి మరొకరికి సులభంగా వ్యాపించదు. అయితే కోవిడ్ చాలా త్వరగా సోకుతుంది. ఒక వ్యక్తికి బర్డ్ ఫ్లూ సోకినా అది మరొకరికి వ్యాపించే అవకాశాలు తక్కువ. అటువంటి పరిస్థితిలో, కోవిడ్ కంటే బర్డ్ ఫ్లూ పెద్ద అంటువ్యాధిగా మారే ప్రమాదం తక్కువ. డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ భారతదేశంలో బర్డ్ ఫ్లూ కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. ప్రతిసారీ ఈ వ్యాధి అదుపులోకి వస్తుంది. అటువంటి పరిస్థితిలో భయపడాల్సిన అవసరం లేదు. బర్డ్ ఫ్లూ చరిత్రలో మానవులలో దాని సంక్రమణ కేసులు చాలా తక్కువ. అటువంటి పరిస్థితిలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కానీ ప్రజలు ఈ వ్యాధి లక్షణాల గురించి తెలుసుకోవడం, దానిని నివారించడం చాలా ముఖ్యం. మానవుల్లో కనిపించే లక్షణాలు తలనొప్పిజి రివర్స్ కండరాల నొప్పి జ్వరం శ్వాసకోస ఇబ్బంది. బర్డ్ ఫ్లూకి ఏదైనా నివారణ ఉందా? బర్డ్ ఫ్లూకు తగిన మందు లేదని, కేవలం లక్షణాల ఆధారంగానే రోగికి చికిత్స అందిస్తున్నామని డాక్టర్ కిషోర్ చెప్పారు. అయితే బర్డ్ ఫ్లూ నివారణ సులభంగా చేయవచ్చు. దీని కోసం బర్డ్ ఫ్లూ సోకిన పక్షితో సంబంధం లేకుండా ఉండటం ముఖ్యం. పక్షి దగ్గరికి వెళ్లినా అతను కిట్ ధరించాలి. చికెన్ తింటుంటే బాగా ఉడికించాలి. క్రమం తప్పకుండా చేతులు కడుక్కోండి. ఫ్లూ లక్షణాలు కనిపిస్తే చికిత్స పొందండి.

## వేసవిలో మధుమేహ వ్యాధిగ్రస్తులకు బెస్ట్ డ్రిక్స్ ఇవే.. ఆరోగ్యంతోపాటు హైడ్రేటెడ్‌గా ఉంచుతాయ్



ఏప్రిల్ నెల ప్రారంభం నుంచే ఎండ వేడిమి ప్రారంభమైంది. ఎండ వేడి నుంచి ఉపశమనం పొందడానికి వేసవిలో చల్లని పానియాల వైపు అందరూ మొగ్గు చూపుతారు. అందుకే శీతల పానీయాలు, పండ్ల రసాలను దుకాణాల్లో కొని తాగుతుంటారు. అయితే మధుమేహం వ్యాధిగ్రస్తులు మాత్రం వీటి విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. వేసవిలో ద్రవపదార్థాలు ఎంత ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్యానికి అంత మంచిది. కానీ మధుమేహ వ్యాధిగ్రస్తులు అన్ని రకాల పానీయాలు తీసుకోలేరు. ప్యాక్ చేసిన పండ్ల రసాలు, శీతల పానీయాలలో కృత్రిమ చక్కెర అధికంగా ఉంటుంది. ఇది చాలా హానికరం. మధుమేహ వ్యాధిగ్రస్తులు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచని పానీయాలు తీసుకోవాలి. వేడి రోజులలో శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచేందుకు మధుమేహ వ్యాధిగ్రస్తులు చక్కెర రహిత పానీయాలు తీసుకోవాలి. వేసవిలో శరీరాన్ని హైడ్రేట్ చేయడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి తగినంత నీరు తాగాలి. మధుమేహ వ్యాధిగ్రస్తులు నిమ్మరసం తాగవచ్చు. నిమ్మరసంలో విటమిన్ సి ఉంటుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులలో ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అయితే నిమ్మరసం మర్చిపోయి కూడా పంచదార కలపకూడదు. వేసవిలో క్యాన్ వాటర్ తాగాలి. డబ్ వాటర్‌లో ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. ఇవి శరీరంలో మినరల్ బ్యాలెన్స్‌ను నిర్వహించడానికి సహాయపడతాయి. బాటిల్ వాటర్ తాగడం వల్ల షుగర్ పెరిగే అవకాశం తక్కువ. మధుమేహ వ్యాధిగ్రస్తులు పుల్లని పెరుగు తినవచ్చు. ప్రోబయోటిక్స్‌తో లోడ్ చేయబడిన ఈ పానీయం ప్రేగుల సంరక్షణను ఉపయోగపడుతుంది. అలాగే షుగర్, ప్రెజర్, కొలెస్ట్రాల్‌ని అదుపులో ఉంచుతుంది. వేసవిలో ఉదయాన్నే కాకరకాయ రసాన్ని తాగాలి. ఈ కూరగాయల రసాలు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడమే కాకుండా, బరువు తగ్గడానికి సహాయపడతాయి. అంతేకాకుండా ఈ డ్రింక్ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది.

## వెల్లుల్లి తింటే మగవారికి సూపర్ బెనిఫిట్స్

వెల్లుల్లి అందరి వంటిళ్లలో ఎప్పుడూ కనిపించేదే. అది లేకుండా ఏ కర్రీ చేయరు. వెల్లుల్లిలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని మనం తరచుగా వింటూ ఉంటాం. శరీరంలో కొలెస్ట్రాల్ క్లియర్ చేయడంలో వెల్లుల్లి బెస్ట్ అని చెబుతుంటారు. పచ్చి వెల్లుల్లిలో అల్లిసిన్ మన బాడీకి చాలా మేలు చేస్తుంది. మన పేగులో ఉండే మంచి బ్యాక్టీరియా పోషణకు ఇది చాలా అవసరమైనది. ఫాస్ఫరస్, జింక్, పొటాషియం, సల్ఫర్ కూడా వెల్లుల్లిలో లభిస్తాయి. అలానే వెల్లుల్లిలో యాంటీమైక్రోబయల్, యాంటీవైరల్, యాంటీఫంగల్ లక్షణాలు ఉంటాయి. పురీషనాళం, రొమ్ము, పెద్దపేగు, ప్రొస్టేట్ వంటి క్యాన్సర్లకు చెక్ పెట్టడంతో ఇది సాయపడుతుంది. అందుకే మీ ఆహారంలో వెల్లుల్లి ఉండేలా చూసుకోవడం కీలకం. వెల్లుల్లి జలుబుని నివారిస్తుందని చాలా అధ్యయనాల్లో స్పష్టమైంది. ఇన్ఫెక్షన్ల నివారణకు వెల్లుల్లి ఉపయోగపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో పచ్చి వెల్లుల్లి తిని, నీళుతాగితే హైబీపీ లక్షణాలు తగ్గుతాయట వెల్లుల్లిలోని సమ్మేళనాలు కాలేయంలోని చెడు పదార్థాలను బయటకు పంపుతాయి. వెల్లుల్లి మీ ఒత్తిడి స్థాయిలను తగ్గించడంలో ఉపయోగపడుతుంది. రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో వెల్లుల్లి సాయపడుతుంది. ఇమ్యూనిటీ పెరగడాలంటే ఉదయాన్నే పచ్చి వెల్లుల్లిని నమలడం మంచిది వెల్లుల్లి పురుషులలో శక్తిని పెంచుతుంది. వీర్యంలోని నాణ్యతను కూడా రక్షిస్తుంది. వెల్లుల్లిలోని అల్లిసిన్ లైంగిక అవయవాలకు రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో ఉపకరిస్తుంది.

## చెడు కొలెస్ట్రాల్ ఎందుకు పెరుగుతోంది? దీని వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయి?



గత కొన్ని సంవత్సరాలుగా అనేక వ్యాధుల పరిధి పెరిగిపోతోంది. చెడు కొలెస్ట్రాల్ పెరగడం అనే సమస్య ఎదురవుతున్నాయి. చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది. ఈ రెండు వ్యాధులు ప్రాణాంతకం. ఇప్పుడు కొలెస్ట్రాల్ పెరిగే సమస్య చిన్నవయసులోనే కనిపించడం ఆందోళన కలిగిస్తోంది. దీంతో గుండెపోటు కేసులు కూడా పెరుగుతున్నాయి. అంతకుముందు పెద్దవాళ్లు చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుందనే సమస్యతో తమ వద్దకు వచ్చేవారని, అయితే గత కొన్నేళ్లుగా 20 నుంచి 30 ఏళ్లలోపు వారిలో కూడా ఈ సమస్య కనిపిస్తోందని వైద్యులు చెబుతున్నారు. ఇంతలో చెడు కొలెస్ట్రాల్‌ను పెంచే సమస్యకు ప్రజలు ఎందుకు బలి అవుతున్నారనే ప్రశ్న తలెత్తుతుంది. ఈ విషయమై కార్డియాలజిస్ట్ డా.అజిత్ జైన్ మాట్లాడుతూ.. చెడు కొలెస్ట్రాల్ పెరగడానికి ప్రజల అనారోగ్య జీవనశైలి, సరైన ఆహారపు అలవాట్లు, వ్యాయామం లేకపోవడం ప్రధాన కారణాలని చెప్పారు. చాలా సందర్భాలలో, పెరిగిన చెడు కొలెస్ట్రాల్ లక్షణాలు చాలా ఆలస్యంగా గుర్తిస్తున్నారు. అటువంటి పరిస్థితిలో ఈ పెరిగిన కొలెస్ట్రాల్ కూడా గుండెపోటుకు కారణం అవుతుంది. శరీరంలో కొలెస్ట్రాల్ ఎంత మోతాదులో ఉండాలి? కొలెస్ట్రాల్‌లో చాలా రకాలు ఉన్నాయని డాక్టర్ జైన్ వివరించారు. ఇందులో అధిక సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ అంటే మంచి కొలెస్ట్రాల్ మరియు తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ అంటే చెడు కొలెస్ట్రాల్ ఉంటాయి. శరీరంలో మంచి కొలెస్ట్రాల్ 50 లేదా అంతకంటే ఎక్కువ ఉండాలి. అయితే చెడు కొలెస్ట్రాల్ ఎల్లప్పుడూ 100 కంటే తక్కువగా ఉండాలి. అంతకంటే ఎక్కువ ఉంటే వైద్యులను సంప్రదించాలి. చెడు కొలెస్ట్రాల్ పెరిగినప్పుడు ఏమి జరుగుతుంది? చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల అది గుండెలోని సిరల్లో పేరుకుపోతూనే ఉంటుందని, దాని వల్ల గుండె రక్తాన్ని సరిగ్గా పంప్ చేయలేకపోయి గుండెపోటు వస్తుందని డాక్టర్ జైన్ వివరిస్తున్నారు. అయితే సరైన సమయంలో పరీక్షలు చేయించుకోవడం, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా దీన్ని అదుపులో ఉంచుకోవచ్చు. చెడు కొలెస్ట్రాల్‌ను ఎలా తగ్గించాలి. జంక్ ఫుడ్ మానుకోండి పరిమిత పరిమాణంలో మాత్రమే స్వీట్లు తినండి శారీరకంగా చురుకుగా ఉండండి తగినంత నిద్ర పొందండి ధూమపానం, మద్యపానం తగ్గించండి.

## తిన్న వెంటనే నిద్రపోవడం ఎంత ప్రమాదమో తెలుసా?



రాత్రి భోజనం చేసిన తర్వాత నేరుగా పడుకునే అలవాటు ఉంటే ఈరోజు నుంచి దీన్ని ఆపేయాలని నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే ఇది జీర్ణవ్యవస్థకు చాలా ఇబ్బందిని కలిగిస్తుంది. తిన్న వెంటనే నిద్రపోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. రాత్రి భోజనం చేసిన వెంటనే నిద్రపోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు . అందుకే భోజనం చేసిన వెంటనే నిద్రపోకూడదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. తిన్న తర్వాత 2 నుంచి 3 గంటల గ్యాప్ ఉండాలంటున్నారు. తిన్న వెంటనే నిద్రపోవడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు: రాత్రి భోజనం చేసిన వెంటనే నిద్రపోవడం మధుమేహం వంటి తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందని చెబుతున్నారు నిపుణులు. ఈ అలవాటు శరీరంలో గ్లూకోజ్ స్థాయిని పెంచుతుంది. అందుకే తిన్న వెంటనే నిద్రపోకండి. ఇలా చేయడం వల్ల మధుమేహం, ఊబకాయం వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది జీర్ణ సమస్యలు: రాత్రి భోజనం చేసిన వెంటనే నిద్రపోవడం వల్ల అనేక జీర్ణ సమస్యలు వస్తాయి. తిన్న వెంటనే నిద్రపోవడం జీర్ణవ్యవస్థపై చెడు ప్రభావం చూపుతుంది. అదే సమయంలో జీర్ణక్రియ నెమ్మదిగా ఉంటుంది. ఆహారం సరిగ్గా జీర్ణం కాక పొట్ట ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. గుండెల్లో మంట: తిన్న వెంటనే నిద్రపోవడం వల్ల గుండెల్లో మంట వస్తుంది. ఎసిడిటీ, గుండెల్లో మంట, గుండెల్లో మంట వంటి సమస్యలు కూడా వస్తాయి. మీరు ఇప్పటికే ఎసిడిటీతో బాధపడుతున్నట్లయితే మీరు తిన్న వెంటనే నిద్రపోకూడదు. జీవక్రియ సమస్యలు ఉండవచ్చు:తిన్నవెంటనే నిద్రపోవడం వల్ల జీవక్రియ సమస్యలు తలెత్తుతాయి. అలాగే, ఇది ఊబకాయం, నిద్ర మరియు ఆరోగ్య సంబంధిత సమస్యలను కలిగిస్తుంది.

## చందమామలాంటి మచ్చలేని అందం మీసొంతం కావాలంటే ఉల్లి రసం ఇలా వాడండి..



జుట్టు ఆరోగ్యంగా పెరిగేందుకు చాలా మంది ఉల్లిపాయల రసాన్ని ఉపయోగిస్తారు. అయితే ఇది జుట్టుకే కాదు చర్మానికి కూడా మేలు చేస్తుంది. చర్మంపై ఏర్పడిన మచ్చలను తొలగించడంలో ఉల్లిపాయ ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఈ రోజుల్లో చాలా మంది ముఖంపై ఎర్రటి మచ్చల సమస్యతో బాధపడుతున్నారు. ఇది ముఖం అందాన్ని తగ్గిస్తుంది. చర్మంపై ఈ మచ్చలను తొలగించడం అంత సులభం కాదు. కానీ ఉల్లిపాయ ఆ పనిని సులభతరం చేస్తుంది. అయితే దీనికి ముందు, అసలు ఇలా ఎందుకు జరుగుతుందో మీరు తెలుసుకోవాలి? ముఖంపై ఎర్రటి మచ్చలు ఏర్పడటానికి అసలు కారణం చర్మంలో మెలనిన్ స్థాయి పెరుగుదల. శరీరంలో మెలనిన్ స్థాయిలు పెరిగడం వల్ల ఇలా జరుగుతుంది. మచ్చలను తొలగించడానికి ఉల్లిపాయ రసాన్ని క్రమం తప్పకుండా ఉపయోగించవచ్చు. ఉల్లిపాయ రసంలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ పిగ్మెంటేషన్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మంపై మచ్చలను తగ్గించడంలో సహాయపడతాయి. మచ్చలను తొలగించడానికి ముందుగా.. 1 నుంచి 2 చెంచాల ఉల్లిపాయ రసాన్ని తీసుకోవాలి. కాటన్ సహాయంతో ఉల్లిరసాన్ని చర్మంపై ఎర్రగా ఉన్న ప్రదేశంలో అప్లై చేసి సున్నితంగా మసాజ్ చేయాలి. సుమారు 10 నిమిషాల పాటు మసాజ్ చేసిన తర్వాత ముఖం కడుక్కోవాలి. ఇలా రోజూ చేయడం వల్ల మచ్చల సమస్య నుంచి బయటపడవచ్చు. మచ్చలను తొలగించడానికి ఉల్లిపాయ రసంతోపాటు తేనెను కూడా ఉపయోగించవచ్చు. తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది ముఖంపై మచ్చలను సులువుగా తగ్గిస్తుంది. 1 టీస్పూన్ ఉల్లిపాయ రసంలో కొద్దిగా తేనె కలపాలి. దీన్ని ముఖానికి పట్టించి 10 నిమిషాల పాటు అలాగే ఉంచి, తర్వాత నీళ్లతో ముఖాన్ని శుభ్రంగా కడిగేసుకుంటే సరి.

# ఆరోగ్య బీమా ఎంత ఉండాలి?
# ఫ్యామిలీ ఫ్లోటర్ ప్లాన్ అంటే ఏంటి?




ఈ రోజుల్లో చాలా మందికి అనారోగ్య సమస్యలు దరి చేరుతున్నాయి. మారుతున్న జీవనశైలి కారణంగా మనిషి రోగాల బారిన పడుతున్నాడు. ఇటీవల కాలంలో ఆరోగ్య సంరక్షణ అనేది చాలా కుటుంబాలకు పెద్ద సవాలుగా మారింది. ప్రబలుతున్న వ్యాధులు, పెరుగుతున్న వైద్య ఖర్చుల వల్ల ప్రతి ఒక్కరూ తగిన ఆరోగ్య బీమా కవరేజీని పొందడం చాలా అవసరం. దేశంలో పెరుగుతున్న వైద్య ఖర్చుల వల్ల ఆరోగ్య బీమా అనేది ఒక ఎంపికగా కాకుండా అవసరంగా మారింది. తగినంత ఆరోగ్య బీమాను కొనుగోలు చేయడం నేడు ప్రతి ఒక్కరికీ ప్రాథమిక అవసరం. మీ ఆరోగ్య పాలసీకి సరైన కవరేజ్ మొత్తాన్ని నిర్ణయించేటప్పుడు కింద పేర్కొన్న అంశాలను గుర్తుంచుకోవాలి. బీమా కవరేజ్ ఎంతుండాలి? ఆరోగ్య బీమా కవరేజీ మొత్తం వ్యక్తిగత/కుటుంబ పరిస్థితులు, అవసరాలను బట్టి మారుతుంది. 4 నుంచి 5 మంది ఉన్న కుటుంబానికి వైద్య బీమా కవరేజీ మొత్తం సంపాదించే వ్యక్తి వార్షిక ఆదాయంతో సమానంగా ఉండొచ్చు. లేదా రూ.10 లక్షల ఆరోగ్య బీమాను తీసుకుంటే మంచిది. దీనికన్నా తక్కువ బీమా కవరేజీ ఉంటే భవిష్యత్‌లో ఆర్థిక ఇబ్బందులుండే అవకాశం ఎక్కువ. అయితే, తక్కువ ఆదాయమున్నవారు సైతం ప్రస్తుత ఆరోగ్య సంరక్షణ ఖర్చులను బట్టి రూ.5 లక్షల బీమా కవరేజీ గల పాలసీ తీసుకుంటే కొంతలో మేలని బీమా రంగ నిపుణులు భావిస్తున్నారు. ఫ్యామిలీ ఫ్లోటర్ ప్లాన్ ఎవరైనా వారి కుటుంబానికి వైద్య బీమాను కొనుగోలు చేయాలనుకున్నప్పుడు ఫ్యామిలి ఫ్లోటర్ ప్లాన్‌ను ఎంచుకోవచ్చు. విడిగా తీసుకునే బీమా పాలసీతో పోలిస్తే దీనిలో ప్రీమియం మొత్తం తగ్గించుకోవచ్చు. ఫ్యామిలీ ఫ్లోటర్ ప్లాన్స్ కింద బీమా పరిధిలో ఉండే కుటుంబ సభ్యులందరూ ఫ్లోటర్ ప్రాతిపదికన ఒకే బీమా మొత్తాన్ని పంచుకుంటారు. కుటుంబ సభ్యులందరికీ ఒకే సంవత్సరంలో క్లెయిమ్స్ వచ్చే అవసరం తక్కువ కాబట్టి కుటుంబంలో ఒకరిద్దరికి ఆరోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు బీమా అవసరాలు పెరిగినా కూడా ఇబ్బందులు ఉండవు. ఉదాహరణకు నలుగురు సభ్యులున్న కుటుంబం కోసం రూ.10 లక్షల ఫ్యామిలీ ఫ్లోటర్ ఆరోగ్య బీమా పాలసీ తీసుకుంటే, దాని ప్రీమియం అదే సభ్యులు విడి విడిగా తీసుకునే పాలసీల ప్రీమియం కంటే తక్కువగా ఉంటుంది. వ్యక్తి వయసు-ప్రీమియం బీమా కవరేజ్ మొత్తాన్ని నిర్ణయించేటప్పుడు బీమా కొనుగోలు చేసే వ్యక్తి వయసును పరిగణనలోకి తీసుకోవాలి. సీనియర్ సిటిజన్స్‌కు వారి వయసు రీత్యా అనారోగ్యాలు వచ్చే అవకాశం ఎక్కువే. నేటి వైద్య ద్రవ్యోల్బణం దృష్ట్యా, మెరుగైన ఆసుపత్రిలో బైపాస్ సర్జరీకి రూ.2-4 లక్షలు వరకు ఖర్చవుతుంది. ప్రస్తుతం ఆసుపత్రులలో చిన్న స్థాయి శస్త్రచికిత్సలకు కూడా రూ.1-2 లక్షల వరకు ఖర్చవుతుంది. అందువల్ల సీనియర్ సిటిజన్స్ ఉన్నప్పుడు తగినంత బీమా హామీ గల పాలసీని తీసుకోవడం అవసరం. కానీ, బీమా మొత్తంతో పాటు ప్రీమియం కూడా పెరుగుతుంది. బీమా కంపెనీలు సాధారణంగా సీనియర్ సిటిజన్స్‌కు ఎక్కువ ప్రీమియం వసూలు చేస్తాయి. రిస్క్ తక్కువగల 35 ఏళ్ల వ్యక్తి రూ.5 లక్షల బీమా పాలసీ తీసుకుంటే వార్షిక ప్రీమియం సుమారుగా రూ.7,000-10,000 వరకు అవుతుంది. అదే 60 ఏళ్ల వయసు గల వ్యక్తి రూ.5 లక్షల బీమా పాలసీ తీసుకుంటే ప్రీమియం సుమారుగా రూ.22,000-25,000 వరకు ఉంటుంది. వైద్య చరిత్ర, ఆసుపత్రి రకం పాలసీ మొత్తాన్ని ఎంచుకునేటప్పుడు మీ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని కూడా పరిగణించాలి. పాలసీ తీసుకునేవారు మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులతో బాధపడుతుంటే తప్పనిసరిగా అధిక బీమా మొత్తాన్ని ఎంచుకోవాలి. వీరు మిగతా వారితో పోలిస్తే తీవ్ర అనారోగ్యాలకు గురయ్యే అవకాశం ఎక్కువ. పాలసీ కవరేజీ మొత్తాన్ని ఎంచుకోవడానికి ముందు ఆ వ్యక్తికి సంబంధించిన వైద్య చరిత్రను తనిఖీ చేయాలి. ఇప్పటికే ఉన్న వ్యాధులతో ఉన్న వ్యక్తి తరచూ క్లెయిమ్స్ చేసే అవకాశం ఎక్కువ. అందుకే ఆ వ్యక్తి మెడికల్ హిస్టరీలో అనారోగ్యాలు ఉన్నట్లయితే సాధ్యమైనంత ఎక్కువ కవరేజీ తీసుకోవడం మంచిది. కొన్ని ముందస్తు వ్యాధుల విషయంలో మినహాయింపులు ఉంటాయి. ఈ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. పాలసీ కవరేజీ మొత్తాన్ని నిర్ణయించే సమయంలో అనారోగ్యం కలిగినప్పుడు చికిత్స పొందాలనుకుంటున్న ఆసుపత్రి రకాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. చిన్న, మధ్యతరహా ఆసుపత్రులలో కంటే పేరుగల పెద్ద ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్య ఖర్చులు చాలా ఎక్కువ. ప్రఖ్యాత ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులను ఇష్టపడే వ్యక్తులు ఎక్కువ బీమా మొత్తాన్ని తీసుకోవాలి. ప్రీమియం: కవరేజ్ మొత్తాన్ని నిర్ణయించేటప్పుడు మీ ఆదాయం, ఆరోగ్య బీమా పథకాన్ని కొనుగోలు చేయగల సామర్థ్యాన్ని గుర్తుంచుకోవాలి. మీ ఆదాయం పరిమితంగా ఉండి, అధిక ప్రీమియంలను చెల్లించలేకపోతే.. మీరు తక్కువ బీమా మొత్తాన్ని ఎంచుకోవడమే మేలు. ఇంకా మీరు పనిచేసే సంస్థలో గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ ఉంటే, అదనంగా కొనుగోలు చేసే బీమా పాలసీ మొత్తాన్ని తగ్గించుకోవచ్చు లేదాటాప్‌అప్ ఎంచుకోవచ్చు. బీమా మొత్తం పెంపుదల ఆరోగ్యబీమా పాలసీ పునరుద్ధరణసమయంలో అదనపు ప్రీమియాన్ని చెల్లించి బీమా మొత్తాన్ని పెంచుకోవచ్చు. క్యుములేటివ్ బోనస్ ద్వారా కూడా మీ పాలసీకి సంబంధించిన బీమా మొత్తం పెరుగుతుంది. ఈ బోనస్ మీకు ప్రతి క్లెయిం రహిత సంవత్సరం తర్వాత మంజూంˇవుతుంది. ఇది ప్రీమియం పెరగకుండానే బీమా మొత్తం పెంచుకునే మార్గం. చివరిగా.. ఆరోగ్య బీమా మొత్తాన్నిఎంచుకునేముందుమీఅవసరాలు,ఆరోగ్యచరిత్రను అంచనా వేయడం చాలా ముఖ్యం.

## రోజు రూ.45 డిపాజిట్‌తో మెచ్యూరిటీ తర్వాత రూ.25 లక్షలు.. అదిరిపోయే ఎల్ఐసీ ప్లాన్!




ఎల్ఐసీ పథకం ఆర్థిక భద్రతకు దీటుగా నిలుస్తోంది. ఇది అన్ని వయసుల వారికి సరిపోయేలా వివిధ రకాల ప్రోగ్రామ్‌లను అందిస్తుంది. వీరిలో జీవన్ ఆనంద్ పలిశివరుమానాలకు ప్రసిద్ధి. కనీస పెట్టుబడి రూ.45తో ఈ పాలసీ రూ. 25 లక్షలు ఆదాయం సమకూరుతోంది. ఇది ఆర్థిక స్థిరత్వాన్ని కోరుకునే పెట్టుబడిదారులకు ఆకర్షణీయమైన ఎంపికగా చేస్తుంది.జీవన్ ఆనంద్ పాలసీ మెచ్యూరిటీ సమయంలో పాలసీ హోల్డర్లు గణనీయమైన మొత్తం మొత్తాన్ని అందుకుంటారు. ఇది వారి ఆర్థిక భవిష్యత్తును మార్చడానికి వారికి ప్రోత్సాహాన్ని ఇస్తుంది. రోజుకు రూ. 45 లేదా వార్షిక ప్రీమియం రూ. 1358 పెట్టుబడి పెట్టడం ద్వారా 35 సంవత్సరాల పాటు జీవన్ ఆనంద్ పాలసీని పొందవచ్చు. ఈ పాలసీ మెచ్యూరిటీ ప్రయోజనాలను అందిస్తుంది. ఇది పాలసీదారులకు వారి నిర్దిష్ట అవసరాలు, లక్ష్యాలకు అనుగుణంగా అనేక రకాల ఎంపికలను అందిస్తుంది. కనీస హామీ మొత్తం రూ. 1 లక్ష, నిర్ణీత గరిష్ట పరిమితి లేదు. వ్యక్తులు తమ ఆర్థిక అవసరాలకు అనుగుణంగా పాలసీని అనుకూలీకరించడానికి అనుమతిస్తుంది. ప్రతి నెలా రూ.1358 పెట్టుబడి పెడితే35 ఏళ్లలో మొత్తం రూ.5 లక్షల 70వేల500 డిపాజిట్ అవుతుంది. పాలసీ మెచ్యూరిటీపై రూ.5 లక్షల సమ్ అష్యూర్డ్ రూ. 8 లక్షల 60 వేలు బోనస్‌గా,రూ. 1 లక్షల 50 వేలు కూడా ఫైనల్ బోనస్‌కు అదనంగా ఇవ్వనున్నారు. పాలసీ వ్యవధి కనీసం 15సంవత్సరాలు ఉంటే పాలసీ వ్యవధిలో బోనస్ రెండుసార్లు చెల్లించబడుతుందని గమనించాలి. పన్ను మినహాయింపు జీవన్ ఆనంద్ పాలసీ పన్ను-రహిత ప్రయోజనాలనుఅందించనప్పటికీ, ఇది పాలసీదారులకు ప్రమాదవశాత్తు మరణం, వైకల్యం కలిగిన రైడర్, ప్రమాద ప్రయోజన రైడర్, కొత్త టర్మ్ ఇన్సూరెన్స్ రైడర్, కొత్త క్రిటికల్ బెనిఫిట్ రైడర్‌తో సహా నాలుగు రకాల రైడర్‌లను అందిస్తుంది. పాలసీదారు మరణించిన సందర్భంలో పాలసీ డెత్ బెనిఫిట్‌లో 125 శాతం పొందేందుకు నామినీకి అర్హత ఉంటుంది.

## మార్కెట్‌లోకి నయా ఈవీ లాంచ్.. తక్కువ ధరలోనే అధునాతన ఫీచర్స్

భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం బాగా పెరిగింది. ముఖ్యంగా ఈవీ వాహనాల్లో ఈవీ స్కూటర్లను అధికంగా కొనుగోలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్టార్టప్ కంపెనీ దగ్గర నుంచి టాప్ కంపెనీలు వరకూ సరికొత్త ఫీచర్లతో స్కూటర్లను లాంచ్ చేస్తున్నాయి. తాజాగా హర్యానాకు చెందిన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ జీటీ ఫోర్స్ భారత మార్కెట్లో కొత్త శ్రేణి ఎలక్ట్రిక్ స్కూటర్లను విడుదల చేసింది. ఇప్పుడు ఆఫర్లో ఉన్న కొత్త మోడల్లు జీటీ వెగాస్, టీడీ రైడ్ ప్లస్, జీటీ వన్ ప్లస్ ప్రో, జీటీ డ్రైవ్ ప్రో స్కూటర్ల ధరలు రూ.55,555 నుంచి రూ.84,555 వరకు ఉన్నాయి. ఈ నేపథ్యంలో జీటీ ఫోర్స్ విడుదల చేసిన స్కూటర్ల గురించి వివరాలను తెలుసుకుందాం. జీటీ వేగాస్ జీటీ ఫోర్స్ లాంచ్ చేసిన జీటీ వెగాస్ రూ.55,555 ఎక్స్-షోరూమ్. ఎలక్ట్రిక్ స్కూటర్ %దీూణజ% మోటార్ మరియు 1.5 లిథియం-అయాన్ బ్యాటరీ ప్యాక్ను ఉపయోగిస్తుంది, ఇది పూర్తిగా ఛార్జ్ చేయడానికి నాలుగు నుండి ఐదు గంటలు పడుతుంది. ఇది స్లో-స్పీడ్ స్కూటర్ కాబట్టి గరిష్ట వేగం గంటకు 25 కిమీకి పరిమితం చేయబడింది. %+ు% ఫోర్స్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 70 కిలోమీటర్ల రైడింగ్ రేంజ్‌ను అందిస్తుంది. జీటీ రైడ్ ప్లస్ తక్కువ-స్పీడ్ స్కూటర్. కాబట్టి ఇది గరిష్టంగా 25 కిలో మీటరల్ల వేగాన్ని అందుకోగలదు. దీని ధర రూ.65,555 (ఎక్స్-షోరూమ్)గా ఉంది. బ్యాటరీ ప్యాక్ 2.2 కేడబ్ల్యూహెచ్ యూనిట్‌తో వచ్చే ఈ స్కూటర్ 95 కిమీ పరిధిని అందిస్తుంది జీటీ రైడ్ ప్లస్ 680 ఎంఎం శాడిల్ ఎత్తు, 180 ఎంఎం గ్రౌండ్ క్లియరెన్స్ మరియు 90 కిలోల కర్బ్ బరువును కలిగి ఉంది. జీటీ వన్ ప్లస్ ప్రో రూ.76,555 (ఎక్స్-షోరూమ్)గా ఉంది. ఇది హై-స్పీడ్ ఎలక్ట్రిక్ స్కూటర్. ఈ స్కూటర్ గరిష్టంగా 70 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుంది. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 110 కి.మీల రైడింగ్ రేంజ్ ఉంటుంది. బ్యాటరీ ప్యాక్ పూర్తిగా ఛార్జ్ కావడానికి 4 నుంచి 5 గంటల సమయం పడుతుందని కంపెనీ పేర్కొంది. జీటీ డ్రైవ్ ప్రో జీటీ ఫోర్స్ విక్రయిస్తున్న అత్యంత ఖరీదైన ఎలక్ట్రిక్ స్కూటర్. ఈ స్కూటర్ ధర రూ.84,555 (ఎక్స్- షోరూమ్)గా ఉంది. ఈ స్కూటర్‌లో 2.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌ను ఉపయోగిస్తుంది. ఈ స్కూటర్ క్లెయిమ్ చేసిన రైడింగ్ రేంజ్ 110 కిలోమీటర్లు. బీఎల్‌డీసీ మోటార్ ఉంది. ఈస్కూటర్ గరిష్టంగా 70కిలోమీటర్ల వేగాన్నిఅందుకోవడానికి సహాయపడుతుంది.

## హెచ్‌డీఎఫ్‌సీ నయా క్రెడిట్ కార్డ్ లాంచ్.. అన్ని అవసరాలను తీర్చే ది బెస్ట్ కార్డ్

ప్రస్తుత రోజుల్లో బ్యాంకింగ్ రంగంలో పెరిగిన టెక్నాలజీ వినియోగదారులుకు కొత్త సౌకర్యాలను అందిస్తున్నాయి. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో బ్యాంకులు అందించే క్రెడిట్ కార్డులు చెల్లింపుల విషయంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. తాజాగా ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ పిక్సెల్ ప్లే క్రెడిట్ కార్డ్ పేరుతో కొత్త డిజిటల్ క్రెడిట్ కార్డ్‌ను పరిచయం చేసింది. వినియోగదారులకు వారి జీవనశైలి ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్రయోజనాలను అందించడానికి సౌలభ్యాన్ని అందిస్తోంది. వినియోగదారులు కార్డ్ నుండి అనేక ప్రయోజనాలను పొందవచ్చు. వాటిలో కొన్ని క్యాష్ బ్యాక్, కార్డ్ డిజైన్లను వ్యక్తిగతీకరించడం, వారి ప్రాధాన్య బిల్లింగ్ సైకిల్ తేదీని ఎంచుకోవడం వంటి ఉన్నాయి. ఈ నేపథ్యంలో హెచ్‌డీఎఫ్‌సీ పిక్సెల్ ప్లే క్రెడిట్ కార్డు గురించి వివరాలను తెలుసుకుందాం. హెచ్‌డీఎఫ్‌సీ పిక్సెల్ ప్లే క్రెడిట్ కార్డ్ లక్షణాలు డైనింగ్ వినోదం, ప్రయాణం, కిరాణా, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్ వంటి వివిధ వర్గాల నుండి ఏదైనా రెండు ప్యాక్‌ల ఎంపికపై 5 శాతం క్యాష్ బ్యాక్ అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, పేజాప్ నుంచి ఏదైనా ఒక ఇ-కామర్స్ వ్యాపారి ఎంపికపై 3 శాతం క్యాష్ బ్యాక్ అన్ని ఇతర ఖర్చులపై 1 శాతం అపరిమిత క్యాష్ బ్యాక్. హెచ్‌డీఎఫ్‌సీ పిక్సెల్ ప్లే క్రెడిట్ కార్డ్ సభ్యత్వ రుసుము పిక్సెల్ ప్లే క్రెడిట్ కార్డ్లో చేరడానికి లేదా పునరుద్ధరణ రుసుము రూ. 500తో పాటు వర్తించే పన్నులు వర్తిస్తాయి. అయితే ఈ రుసుమును జారీ చేసిన 90 రోజులలోపు రూ.20,000 వెచ్చించడం ద్వారా లేదా అంతకుముందు సంవత్సరంలో రూ. 1 లక్ష లేదా అంతకంటే ఎక్కువ ఖర్చు చేయడం ద్వారా మినహాయించవచ్చు. ఇది స్వయంచాలకంగా తదుపరి సంవత్సరానికి పునరుద్ధరణ సభ్యత్వ ఛార్జీని మాఫీ చేస్తుంది. లాస్ట్ కార్డ్ ప్రొటెక్షన్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పిక్సెల్ ప్లే క్రెడిట్ కార్డు పోగొట్టుకుంటే ఎలాంటి రుసుము లేకుండా కొత్త కార్డును అందిస్తుంది. కస్టమర్లు తమ పిక్సెల్ ప్లే క్రెడిట్ కార్డ్ని ఉపయోగించి చేసిన మోసపూరిత కొనుగోళ్లకు బాధ్యత వహించరని నిర్ధారిస్తుంది. ఈ సదుపాయాన్ని పొందేందుకు వినియోగదారులు కార్డు పోగొట్టుకున్న 24 గంటల లోపు కాల్ సెంటర్‌కు నివేదించాల్సి ఉంటుంది. పేజాప్‌తో అనుసంధానం కస్టమర్లు పేజామ్ ద్వారా క్రెడిట్ కార్డ్ కోసం ఆన్‌బోర్డ్ చేస్తారు. అక్కడ వారు తక్షణమే డిజిటల్ క్రెడిట్ కార్డ్ ని అందుకుంటారు. పేజాప్ ద్వారా వినియోగదారులు తమ పిక్సెల్ ప్లే క్రెడిట్ కార్డ్‌ని కార్డ్ నియంత్రణలు, రివార్డు, ఈఎంఐ డాష్ బోర్డ్, స్టేట్‌మెంట్లు, రీపేమెంట్లు, లావాదేవీలు, వివాదాలు, హాట్ లిఫ్టింగ్, సహాయ కేంద్రం, నోటిఫికేషన్లతో సహా వివిధ అంశాలను సౌకర్యవంతంగా నిర్వహించవచ్చు. అప్లికేషన్ ప్రాసెస్ పిక్సెల్ ప్లే క్రెడిట్ కార్డ్ కోసం దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా డిజిటల్ మోడ్‌లో ఉంటుంది. ఈ ప్రక్రియ డాక్యుమెంటేషన్, ఈ-మెయిల్లు లేదా ఫోన్ కాల్ల అవసరాన్ని తొలగిస్తుంది. ఆసక్తి ఉన్న వ్యక్తులు రెండు సాధారణ దశలను అనుసరించడం ద్వారా కార్డ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. గూగుల్ ప్లే స్టోర్ లేదా యాప్ స్టోర్ నుంచి పే జాప్ యాప్‌ను డౌన్లోడ్ చేయాలి. అనంతరం పేజాప్ హోరీమ్ పేజీలో 'పిక్సెల్ ప్లే కోసం ఇప్పుడే వర్తించు' బ్యానర్పై క్లిక్ చేసి నూతన కార్డు అప్లికేషన్‌ను సమర్పించవచ్చు.

## అక్కడ మెట్రో ప్రయాణికులకు బంపర్ ఆఫర్.. రూ.100తో రోజంతా ప్రయాణించవచ్చు!

ప్రయాణికులకు ముఖ్యమైన మార్గాల్లో మెట్రో రైలు ఒకటి. తక్కువ సమయంలోనే ఎలాంటి ట్రాఫిక్ లేకుండా ప్రయాణించవచ్చు. ఈ మెంట్రో సేవలు దేశంలోని చాలా ప్రాంతాల్లో అందుబాటులోకి వచ్చాయి. ప్రయాణికులకు మరింత సౌకర్యం కల్పించేందుకు సరికొత్త ఆఫర్లతో ముందుకు వస్తున్నాయి. తాజాగా ఓ ప్రాంతంలో కేవలం వంద రూపాయలతోనే రోజంత మెట్రో రైలులో ప్రయాణించే విధంగా ఆఫర్ తీసుకువచ్చింది. చెన్నైలో అత్యంత ముఖ్యమైన రవాణా మార్గం మెట్రో రైలు సేవ ఒకటి. ఇందులో రోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రయాణిస్తున్నారు. చెన్నైలో ట్రాఫిక్ రద్దీని పరిష్కరించేందుకు మెట్రో రైలు సర్వీసును ప్రారంభించింది. చెన్నైలో ఇప్పటి వరకు రెండు మార్గాల్లో మెట్రో రైళ్లు నడుస్తున్నాయి. సెంట్రల్ రైల్వే స్టేషన్ నుండి తిరుమంగళం, కోయింబేడు, వడపళని మీదుగా అలందూర్ చేరుకోవడానికి ఒక మార్గం ఉంది. అదేవిధంగా సైదాపేట, వేయి దీపం, నందం మీదుగా మరో మార్గం ఉంది. ఈ మెట్రో రైళ్లను వినియోగించే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఎక్కువ మంది ప్రజలు మెట్రోను ఉపయోగించుకునేలా మెట్రో అడ్మినిస్ట్రేషన్ వివిధ ప్రోత్సాహకాలను కూడా అందిస్తోంది. మీరు టోకెన్, ట్రావెల్ కార్డ్, మొదలైన వాటి ద్వారా టిక్కెట్లను పొందవచ్చు. ఈ స్థితిలో చెన్నై మెట్రో అడ్మినిస్ట్రేషన్ ప్రయాణికులను ఆకర్షించేందుకు సరికొత్త ఆఫర్ ప్రకటించింది. దీని ప్రకారం.. వారాంతాల్లో రూ.100 రుసుము చెల్లించి ట్రావెల్ కార్డు పొంది రోజంతా ప్రయాణించవచ్చని చెన్నై మెట్రో యంత్రాంగం ప్రకటించింది. ప్రయాణికులు శని, ఆదివారాల్లో రూ.100 చెల్లించి వారాంతపు ప్రయాణ కార్డును పొందవచ్చు. ఈ కార్డు పొందాలంటే రూ.150 చెల్లించాలి. ట్రిప్ తర్వాత మీరు కార్డును తిరిగి ఇచ్చినప్పుడు రూ.50 మీకు తిరిగి పొందవచ్చు. మీరు రోజంతా మెట్రోలో ప్రయాణించడానికి ఈ రూ.100 ట్రావెల్ కార్డ్‌ని ఉపయోగించవచ్చు. ఈ కొత్త సదుపాయం ప్రయాణికుల నుంచి మంచి ఆదరణ పొందింది.

# వ్యాపారం

## సిబిల్ స్కోర్ తక్కువ ఉన్నా పర్సనల్ లోన్ సాధ్యమే.. ఈ టిప్స్‌తో లోన్ పొందడం మరింత సులభం



క్రెడిట్ స్కోర్ అనేది మీ ఆర్థిక శ్రేయస్సుకు కీలకమైన కొలమానం. ఇది రుణదాతలకు మీరు మీ మునుపటి లోన్‌లను ఎలా నిర్వహించారనే దాని గురించి స్పష్టమైన అంచనాను అందిస్తుంది. అలాగే భవిష్యత్ లోన్‌లను తిరిగి చెల్లించే మీ సామర్థ్యాన్ని నిర్ణయిస్తుంది. క్రెడిట్ స్కోర్‌లు సాధారణంగా 300 నుంచి 850 వరకు ఉంటాయి. 700 కంటే ఎక్కువ క్రెడిట్ స్కోర్ అనుకూలమైనదిగా పరిగణిస్తారు. అయితే 400 %-% 500 మధ్య స్కోర్ తక్కువగా పరిగణిస్తారు. మీ క్రెడిట్ స్కోర్ 600 నుంచి 700 మధ్య ఉంటే మీరు లోన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. కాబట్టి తక్కువ క్రెడిట్ స్కోర్ ఉన్నా లోన్ పొందడానికి నిపుణులు సూచించే టిప్స్ గురించి వివరాలను తెలుసుకుందాం. సంపాదన మీరు ప్రస్తుతం మంచి ఆదాయాన్ని కలిగి ఉంటే లేదా భవిష్యత్తులో అధిక సంపాదనకు అవకాశం ఉంటే మీరు మీ రుణాలను తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని ఇది చూపిస్తుంది. ఇది మీ లోన్ ఆమోదం అవకాశాలను బాగా మెరుగుపరుస్తుంది. దరఖాస్తుదారులు మీ జీవిత భాగస్వామి లేదా కుటుంబ సభ్యుడు మంచి క్రెడిట్ స్కోర్‌ను కలిగి ఉంటే కలిసి రుణం కోసం దరఖాస్తు చేయడం వల్ల మీ లోన్ ఆమోదం పొందే అవకాశాలు పెరుగుతాయి. వారి బలమైన క్రెడిట్ చరిత్ర మీ తక్కువ క్రెడిట్ స్కోర్‌ను భర్తీ చేయగలదు. అధిక వడ్డీ రేట్లు కొంతమంది రుణదాతలు తక్కువ క్రెడిట్ స్కోర్‌లతో కానీ అధిక వడ్డీ రేట్లతో వ్యక్తులకు రుణాలను అందిస్తారు. మీకు తక్షణ నగదు అవసరమైతే ఇది పరిగణించవలసిన ఎంపిక. పీర్-టు-పీర్ లెండింగ్ కూడా ప్రజాదరణ పొందుతుంది. అందువల్ల లోన్ కావాలనుకునే వారు ఈ విధానంపై కూడా ఆసక్తి చూపించవచ్చు. కొలేటరల్ ఆధారిత లోన్‌లు తక్కువ క్రెడిట్ స్కోర్‌తో కూడా మీరు కొలేటరల్‌ను అందిస్తే, నిర్దిష్ట రుణదాతలు మీ వ్యక్తిగత రుణాన్ని ఆమోదించవచ్చు. ఇందులో షేర్లు, ఆస్తి, ఫిక్స్‌డ్ డిపాజిట్లు లేదా బంగారం వంటి ఆస్తులు ఉండవచ్చు. క్రెడిట్ స్కోర్ మెరుగు మీ క్రెడిట్ స్కోర్ మెరుగుపర్చడానికి సమయం పట్టినప్పటికీ మీ క్రెడిట్ ఆరోగ్యాన్ని సరిదిద్దడంపై దృష్టి పెట్టడం ఉత్తమ దీర్ఘకాలిక పరిష్కారం. ఇప్పటికే ఉన్న అప్పులను తిరిగి చెల్లించాలి. అలాగే మీ ఖర్చు అలవాట్లను మెరుగుపర్చాలి. సకాలంలో ఈఎంఐ చెల్లింపులు చేయాలి. అలాగే యుటిలిటీ బిల్లులను సకాలంలో చెల్లించాలి. ఈ చిన్న దశలు మీ క్రెడిట్ ఆరోగ్యాన్ని క్రమంగా పునరుద్ధరిస్తాయి. భవిష్యత్ లోన్‌లకు మిమ్మల్ని మరింత అర్హులుగా చేస్తాయి.

## కారు లోన్ తీసుకునే వారికి గుడ్ న్యూస్.. ఆ బ్యాంకుల్లో తక్కువ వడ్డీకే లోన్లు

సొంత కారు అనేది ప్రతి మధ్యతరగతి ఉద్యోగి కల. ఈ కలను నెరవేర్చుకోవడానికి ప్రతి ఒక్కరూ తాము పొదుపు చేసుకునే సొమ్ముతో పాటు బ్యాంకు లోన్ల ద్వారా కార్లను కొనుగోలు చేస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో అన్ని బ్యాంకులు కార్ల లోన్లపై ప్రత్యేక ఆఫర్లను ఇస్తున్నాయి. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసీఐసీఐ బ్యాంక్ తక్కువ వడ్డీకి కార్ లోన్లను ఆఫర్ చేస్తున్నాయి. ఈ బ్యాంకులు 8.70 శాతం నుంచి 9.10 శాతం వరకు వడ్డీ రేట్ల వద్ద నాలుగు సంవత్సరాల కాలానికి రూ.10 లక్షల వరకు కార్ లోన్లను అందిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏయే బ్యాంకులు కార్ల లోన్లపై ఎంత శాతం వడ్డీకు లోన్లు ఆఫర్ చేస్తున్నాయో? ఓ సారి తెలుసుకుందాం. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రభుత్వ రంగ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నాలుగు సంవత్సరాల కాలానికి రూ. 10 లక్షల కొత్త కారు రుణాల పై 8.70 శాతం వరకు వడ్డీని వసూలు చేస్తోంది. అందువల్ల ఈఎంఐ రూ.24,565 అవుతుంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారతదేశపు అతి పెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్ లోన్ పై 8.75 శాతం వడ్డీని వసూలు చేస్తోంది. పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్, ఇండియన్ బ్యాంక్లతో సహా ఇతర బ్యాంకులు కూడా నాలుగేళ్ల కాలానికి 8.75 శాతం వడ్డీకి కార్ లోన్లను అందిస్తున్నాయి. ఇందులో ఈఎంఐ రూ.24,587. బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ఆఫ్ ఇండియా కారు లోన్లపై 8.85 శాతం వడ్డీని వసూలు చేస్తుంది. దీని ఈఎంఐ రూ. 24,632గా ఉంటుంది. బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ ఆఫ్ బరోడా నాలుగు సంవత్సరాల కాలవ్యవధికి రూ. 10 లక్షల కొత్త కారు రుణంపై 8.90 శాతం వడ్డీ రేటును వసూలు చేస్తుంది. ఈ సందర్భంలో ఈఎంఐ రూ. 24,655 అవుతుంది. ఐసీఐసీఐ బ్యాంక్ ప్రైవేట్ బ్యాంక్ ఐసీఐసీఐ బ్యాంక్ నాలుగు సంవత్సరాల కాలానికి 10 లక్షల రూపాయల కొత్త కారు రుణం పై 9.10 శాతం వడ్డీని వసూలు చేస్తుంది. అందువల్ల నెలకు రూ. 24,745 ఈఎంఐ కింద చెల్లించాల్సి ఉంటుంది. యాక్సిస్ బ్యాంక్ యాక్సిస్ బ్యాంక్ నాలుగు సంవత్సరాల కాలానికి 9.30 శాతం వడ్డీ రేటుతో రూ. 10 లక్షల కారు రుణాన్ని అందిస్తోంది. కాబట్టి రూ. 24,835 అవుతుంది. హెచ్‌డీఎఫ్‌సీ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నాలుగు సంవత్సరాల కాలానికి 9.40 శాతం వడ్డీ రేటుతో కార్ లోన్ అందిస్తోంది. రూ. 10 లక్షల కారు రుణంపై ఈఎంఐ రూ. 24,881 అవుతుంది.

## సిబిల్ స్కోర్ తక్కువ ఉన్నా పర్సనల్ లోన్ సాధ్యమే.. ఈ టిప్స్‌తో లోన్ పొందడం మరింత సులభం

క్రెడిట్ స్కోర్ అనేది మీ ఆర్థిక శ్రేయస్సుకు కీలకమైన కొలమానం. ఇది రుణదాతలకు మీరు మీ మునుపటి లోన్‌లను ఎలా నిర్వహించారనే దాని గురించి స్పష్టమైన అంచనాను అందిస్తుంది. అలాగే భవిష్యత్ లోన్‌లను తిరిగి చెల్లించే మీ సామర్థ్యాన్ని నిర్ణయిస్తుంది. క్రెడిట్ స్కోర్‌లు సాధారణంగా 300 నుంచి 850 వరకు ఉంటాయి. 700 కంటే ఎక్కువ క్రెడిట్ స్కోర్ అనుకూలమైనదిగా పరిగణిస్తారు. అయితే 400 %-% 500 మధ్య స్కోర్ తక్కువగా పరిగణిస్తారు. మీ క్రెడిట్ స్కోర్ 600 నుంచి 700 మధ్య ఉంటే మీరు లోన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. కాబట్టి తక్కువ క్రెడిట్ స్కోర్ ఉన్నా లోన్ పొందడానికి నిపుణులు సూచించే టిప్స్ గురించి వివరాలను తెలుసుకుందాం. సంపాదన మీరు ప్రస్తుతం మంచి ఆదాయాన్ని కలిగి ఉంటే లేదా భవిష్యత్తులో అధిక సంపాదనకు అవకాశం ఉంటే మీరు మీ రుణాలను తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని ఇది చూపిస్తుంది. ఇది మీ లోన్ ఆమోదం అవకాశాలను బాగా మెరుగుపరుస్తుంది. దరఖాస్తుదారులు మీ జీవిత భాగస్వామి లేదా కుటుంబ సభ్యుడు మంచి క్రెడిట్ స్కోర్‌ను కలిగి ఉంటే కలిసి రుణం కోసం దరఖాస్తు చేయడం వల్ల మీ లోన్ ఆమోదం పొందే అవకాశాలు పెరుగుతాయి. వారి బలమైన క్రెడిట్ చరిత్ర మీ తక్కువ క్రెడిట్ స్కోర్‌ను భర్తీ చేయగలదు. అధిక వడ్డీ రేట్లు కొంతమంది రుణదాతలు తక్కువ క్రెడిట్ స్కోర్‌లతో కానీ అధిక వడ్డీ రేట్లతో వ్యక్తులకు రుణాలను అందిస్తారు. మీకు తక్షణ నగదు అవసరమైతే ఇది పరిగణించవలసిన ఎంపిక. పీర్-టు-పీర్ లెండింగ్ కూడా ప్రజాదరణ పొందుతుంది. అందువల్ల లోన్ కావాలనుకునే వారు ఈ విధానంపై కూడా ఆసక్తి చూపించవచ్చు. కొలేటరల్ ఆధారిత లోన్‌లు తక్కువ క్రెడిట్ స్కోర్‌తో కూడా మీరు కొలేటరల్‌ను అందిస్తే, నిర్దిష్ట రుణదాతలు మీ వ్యక్తిగత రుణాన్ని ఆమోదించవచ్చు. ఇందులో షేర్లు, ఆస్తి, ఫిక్స్‌డ్ డిపాజిట్లు లేదా బంగారం వంటి ఆస్తులు ఉండవచ్చు. క్రెడిట్ స్కోర్ మెరుగు మీ క్రెడిట్ స్కోర్ మెరుగుపర్చడానికి సమయం పట్టినప్పటికీ మీ క్రెడిట్ ఆరోగ్యాన్ని సరిదిద్దడంపై దృష్టి పెట్టడం ఉత్తమ దీర్ఘకాలిక పరిష్కారం. ఇప్పటికే ఉన్న అప్పులను తిరిగి చెల్లించాలి. అలాగే మీ ఖర్చు అలవాట్లను మెరుగుపర్చాలి. సకాలంలో ఈఎంఐ చెల్లింపులు చేయాలి. అలాగే యుటిలిటీ బిల్లులను సకాలంలో చెల్లించాలి. ఈ చిన్న దశలు మీ క్రెడిట్ ఆరోగ్యాన్ని క్రమంగా పునరుద్ధరిస్తాయి. భవిష్యత్ లోన్‌లకు మిమ్మల్ని మరింత అర్హులుగా చేస్తాయి.





# డిసెంబరు 20న విడుదల కానున్న 'శారీ'

## భారీగా ప్లాన్ చేసిన దర్శకుడు రాంగోపాల్ వర్మ

ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ డెన్ నుంచి వస్తున్న 'శారీ' చిత్రం డిసెంబరు 20న థియేటర్‌లో విడుదలకానుంది. ఈ మేరకు మేకర్స్ అధికారికంగా రిలీజ్ డేట్ వెల్లడించారు. ఇందులో యువనటి ఆరాధ్య దేవి హీరోయిన్‌గా నటించగా, సత్య యాదు హీరో. పలు వాస్తవిక సంఘటనల ఆధారంగా ఈ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీగా రూపొందించారు. తమిళం, తెలుగు, హిందీ, మలయాళ భాషల్లో రూపొందిన ఈ చిత్రానికి గిరి కృష్ణ కమల్ దర్శకుడు. ఆర్జీవీ ఆర్వీ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మితమైంది. అతి ప్రేమ భయంకరంగా ఉంటుందనేది ఈ సినిమా మూల కథ. సోషల్ మీడియాలో జరిగే కొన్ని ఊహించని విషయాల వల్ల సమాజంతో పాటు వ్యక్తిగత జీవితంలో జరిగే మార్పులు ఇందులో ప్రధానంగా ప్రస్తావించారు. ఇందులో భయపెట్టే ప్రేమికుడి పాత్రలో సత్య యాదు నటించారు. %కాగా.. ఈ చిత్రంలో నటించిన ఆరాధ్య దేవి కేరళకు చెందిన వర్ధమాన నటి. గతంలో శ్రీలక్ష్మి అనే పేరుతో పరిశ్రమకు పరిచయమైంది. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఎవరో తనకు ఫార్వార్డ్ చేసిన ఆరాధ్య రీల్స్ చూసి ఈమెను కనిపెట్టి కొత్త పేరు పెట్టి మరీ ఈ 'శారీ' చిత్రంలో హీరోయిన్‌గా రాంగోపాల్ వర్మ ఎంపిక చేయడం గమనార్హం. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం పోస్టర్లు ప్రేక్షకులను అమితంగా ఆకర్షించిన విషయం తెల్సిందే.



# రెండు పడవల మీద నీల్ ప్రయాణం

## సలార్.2 స్టార్ట్..మరోవైపు ఎన్టీఆర్‌తో

నీల్ రెండు పడవల మీద ప్రయాణం చేస్తున్నారు. త్వరలోనే ఆయన డార్లింగ్ సినిమా విషయంలో గుడ్ న్యూస్ చెప్పబోతున్నారు. ఈ ఏడాదే షూటింగ్ జరుగుతుందట.. అంటూ నిన్న మొన్నటిదాకా వైరల్ అయిన న్యూస్.. ఇప్పుడు నిజంగానే నిజమైంది. డార్లింగ్ బర్త్ డే రోజు కొబ్బరికాయ కొట్టేశారు నీల్.. సలార్2 ఇప్పుడు యమా స్పీడుగా జరుగుతోంది. ఇద్ధరు ప్రాణ స్నేహితుల కథను సలార్ సీజ్ ఫైర్ చూపిస్తే, డార్లింగ్ బర్త్ డే రోజు కొబ్బరికాయ కొట్టేశారు నీల్.. సలార్2 ఇప్పుడు యమా స్పీడుగా జరుగుతోంది. ఇద్ధరు ప్రాణ స్నేహితుల కథను సలార్ సీజ్ ఫైర్ చూపిస్తే, వారు బద్ధ శత్రువులుగా మారిన స్టోరీతో సెకండ్ పార్ట్ శౌర్యాంగపర్వం సిద్ధమవుతోంది. డార్లింగ్ పుట్టినరోజు సందర్భంగా కొబ్బరికాయ కొట్టేశారు మేకర్స్. సలార్2 ఆల్రెడీ స్టార్ట్ అయిపోయింది. వారు బద్ధ శత్రువులుగా మారిన స్టోరీతో సెకండ్ పార్ట్ శౌర్యాంగపర్వం సిద్ధమవుతోంది. డార్లింగ్ పుట్టినరోజు సందర్భంగా కొబ్బరికాయ కొట్టేశారు మేకర్స్. సలార్2 ఆల్రెడీ స్టార్ట్ అయిపోయింది. ఇదే స్పీడు కంటిన్యూ అయితే 2025 ఎండింగ్‌కి శౌర్యాంగపర్వం రిలీజ్ ప్లాన్ చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదన్నది రెబల్ ఫ్యాన్స్ ని ఖుషీ చేస్తున్న న్యూస్. ఆ మధ్య కాస్త డల్‌గా సాగిన డార్లింగ్ కెరీర్‌లో ఊపు తెచ్చిన సినిమాగా సలార్ మీద స్పెషల్ ప్రేమ ఉంది రెబల్ ఆర్మీలో. ఇదే స్పీడు కంటిన్యూ అయితే 2025 ఎండింగ్‌కి శౌర్యాంగపర్వం రిలీజ్ ప్లాన్ చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదన్నది రెబల్ ఫ్యాన్స్ ని ఖుషీ చేస్తున్న న్యూస్. ఆ మధ్య కాస్త డల్‌గా సాగిన డార్లింగ్ కెరీర్‌లో ఊపు తెచ్చిన సినిమాగా సలార్ మీద స్పెషల్ ప్రేమ ఉంది రెబల్ ఆర్మీలో. ఓ వైపు సలార్ సీక్వెల్ షూటింగ్ చేస్తూనే మరోవైపు ఫౌజీ చేస్తున్నారు ప్రభాస్. హను రాఘవపూడి డైరక్ట్ చేస్తున్న ఈ సినిమా మీద కూడా చాలా హోప్స్ ఉన్నాయి ఫ్యాన్స్ కి. ఓ వైపు సలార్ సీక్వెల్ షూటింగ్ చేస్తూనే మరోవైపు ఫౌజీ చేస్తున్నారు ప్రభాస్. హను రాఘవపూడి డైరక్ట్ చేస్తున్న ఈ సినిమా మీద కూడా చాలా హోప్స్ ఉన్నాయి ఫ్యాన్స్ కి. ఇటు కల్కి సీక్వెల్ న్యూ ఇయర్‌లో స్టార్ట్ అయ్యే సూచనలు బాగానే కనిపిస్తున్నాయి. సో బ్యాక్ టు బ్యాక్ మూడు సినిమాల షూటింగులు చేయాలంటే, డార్లింగ్ ఎన్ని షిఫ్టులు పనిచేయాలి? అని లెక్కలేసుకుంటున్నారు అభిమానులు.



# శ్రీముఖి అందం ముందు హీరోయిన్లు కూడా దిగదూడుపే


## వైరల్ అవుతున్న శ్రీముఖి ఫొటోలు

బుల్లితెరపై స్టార్ యాంకర్లలో శ్రీముఖి ఒకరు. ఈ అమ్మడి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఓవైపు టీవీల్లో వరుసగా రియాల్టీ షోస్ చేస్తూనే.. మరోవైపు సినిమాల్లో కీలకపాత్రలు పోషిస్తుంది. స్టార్ యాంకర్ గా రాణిస్తున్న ఈ చిన్నదానికి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. స్టేజ్ అల్లరి.. చలాకీ తనంతో యాంకర్?గా తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఈ బ్యూటీకి సోషల్ మీడియాలో భారీగా ఫాలోయింగ్ ఉంటుంది.స్టార్ యాంకర్ గా రాణిస్తున్న ఈ చిన్నదానికి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. స్టేజ్ అల్లరి.. చలాకీ తనంతో యాంకర్?గా తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఈ బ్యూటీకి సోషల్ మీడియాలో భారీగా ఫాలోయింగ్ ఉంటుంది. టీవీ షోలతో ఫుల్ బిజీగా ఉంటున్న ఈ బ్యూటీ.. సినిమాల్లోనూ నటిస్తూ ఆకట్టుకుంటుంది. మొన్నామధ్య మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన భోళాశంకర్ సినిమాలో హీరోయిన్ ఫ్రెండ్ గా నటించి మెప్పించింది ఈ వయ్యారి భామ. టీవీ షోలతో ఫుల్ బిజీగా ఉంటున్న ఈ బ్యూటీ.. సినిమాల్లోనూ నటిస్తూ ఆకట్టుకుంటుంది మొన్నామధ్య మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన భోళాశంకర్ సినిమాలో హీరోయిన్ ఫ్రెండ్ గా నటించి మెప్పించింది ఈ వయ్యారి భామ. రోజూ నెట్టింట సందడి చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. రీల్స్.. ఫన్నీ వీడియోస్ చేస్తూ ఫ్యాన్స్ కు టచ్ లో ఉంటుంది. ఈ అమ్మడు ఇన్ స్టాలో షేర్ చేసే ఫోటోలకు మంది క్రేజ్ ఉంటుంది. ఈ ఫోటోలకు వేలల్లో లైక్స్ , షేర్స్ ఉంటాయి. రోజూ నెట్టింట సందడి చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. రీల్స్.. ఫన్నీ వీడియోస్ చేస్తూ ఫ్యాన్స్ కు టచ్ లో ఉంటుంది. ఈ అమ్మడు ఇన్ స్టాలో షేర్ చేసే ఫోటోలకు మంది క్రేజ్ ఉంటుంది. ఈ ఫోటోలకు వేలల్లో లైక్స్ , షేర్స్ ఉంటాయి.



# సంక్రాంతి పోటీ నుంచి తండేల్ ఔట్

'కస్టడీ' సినిమా తర్వాత అక్కినేని నాగ చైతన్య నటిస్తోన్న కొత్త చిత్రం తండేల్. మెచ్చుటగా మూడోసారి దర్శకుడ చందూ మొండేటితో జత కట్టిన ఆయన ప్రస్తుతం ఆ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. సాయి పల్లవి రెండోసారి చైతూతో చేస్తుండగా దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమాని పాన్ ఇండియా ప్రాజెక్ట్ రిలీజ్ చేయడానికి గీత ఆర్ట్స్ ప్లాన్ చేసింది. అయితే ఈ సినిమా విడుదల విషయంలో అనేక వార్తలు వినిపిస్తున్న సమయంలో ఈ చిత్ర దర్శకుడు ఓ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌లో తంగేల్ రిలీజ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జనవరికి తండేల్ సినిమా విడుదలకు సిద్దంగా ఉంటుందని, మరో 10 రోజుల చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉందని అన్నారు. ఈ డిసెంబర్ 25కి సినిమా రిలీజ్‌కు రెడీ కాదని స్పష్టం చేశారు. అయితే ఒకవేళ రామ్ చరణ్ సినిమా గేమ్ చేంజర్ విడుదల ఉందని ఉందని అల్లు అరవింద్, వెంకీ మామ సినిమా వస్తుందని చైతన్య ఆలోచిస్తే సంక్రాంతికి కూడా తండేల్ మూవీ రిలీజ్ ఉండదని అన్నారు. దీంతో ఇప్పుడు ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. అక్కినేని ఫ్యామిలీకి ఎంతో కలిసొచ్చే సంక్రాంతికి తండేల్ సినిమా విడుదలపై అనుమానాలు రావడంతో సినిమా రిలీజ్ డేట్‌పై అప్డేట్ ఇవ్వాలంటూ నాగచైతన్య ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ సినిమాలపైన ఉన్న శ్రద్ధ మీ సినిమా రిలీజ్‌పై లేదు అటూ చురకలు పెడుతునే సినిమా థియేటర్ రిలీజ్ ఏమొద్దు డైరెక్టు ఓటీటీ రిలీజ్ చేయడంటూ ఓ రేంజ్‌లో కామెంట్లు చేస్తున్నారు. ఇదిలాఉండగా.. ఇప్పటికే సంక్రాంతి పోటీలో నుంచి చిరంజీవి 'విశ్వంభరస తప్పుకోవడంతో రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్ విడుదలకు రెడీ అవుతుండగా, బాలయ్య, బాబీ సినిమా, మరోవైపు వెంకీ, అనిల్ రావిపూడి సినిమాలు బరిలో ఉన్నాయి.



# సిగ్గుపడే సూర్య కంగువా చేశాడు

## సీనియర్ నటుడు, సూర్య తండ్రి శివకుమార్

తన కుమారుడు, హీరో సూర్య సినీ కెరీర్‌లోనే ది బెస్ట్ సినిమాగా 'కంగువా' ఉంటుందని 'కోలీవుడ్ మార్కండేయగా' గుర్తింపు పొందిన సీనియర్ నటుడు, సూర్య తండ్రి శివకుమార్ కితాబిచ్చారు. సిరుత్తై శివ దర్శకత్వంలో సూర్య – దిశా పటానీ జంటగా నటించిన చిత్రం 'కంగువా' తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, హిందీ సహా పదికిపైగా భాషల్లో తెరకెక్కింది. స్టూడియో గ్రీన్ పతాకంపై బడా నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మించారు. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ప్రతినాయకుడు. నవంబరు 14వ తేదీ ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ వేడుకకు చిత్ర బృందంతో పాటు శివకుమార్, కేఎస్ రవికుమార్, ఏఎల్ విజయ్, ఆర్‌జే బాలాజీ, కార్తీక్ సుబ్బరాజ్, శక్తివేల్, ధనుంజయన్, హీరో కార్తీ, ప్రముఖ హాస్య నటుడు యోగిబాబు, నటులు నట్టికుమార్, బోస్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. 'నలుగురు మధ్య మాట్లాడేందుకు ఎంతో సిగ్గు, బెరుకుతో వణికిపోయే మా కుట్టిపయ్య (చిన్నోడు) ఇపుడు 'కంగువా' చిత్రంలో నటించాడు. కెరీర్ ఆరంభానికి ముందుకు కుటుంబ పోషణ కోసం అనేక పనులు చేశారు. అనేక మంది అనేక మాటలు అన్నారు. వాటినన్నింటినీ దిగమింగి, అంకితభావంతో ఈ స్థాయికి చేరుకున్నాడు. రెండు దశాబ్దాల సూర్య సినీ కెరీర్‌లో 'కంగువా' ది బెస్ట్ మూవీగా ఉంటుంది' అన్నారు. హీరో కార్తీ మాట్లాడుతూ.. 'అభిమానులను సంతృప్తి పరిచేందుకు అన్న సూర్య చాలా శ్రమిస్తారు. ఆయన ఈ స్థాయికి చేరుకోవడం కారణం ఆయన అంకితభావమే అన్నారు. దర్శకుడు సిరుత్తై శివ మాట్లాడుతూ, 'లొకేషన్‌లో నేను ప్రశాతంగా, ఆత్మవిశ్వాసం, నిగ్రహం, ధైర్యంతో ఉంటానని ప్రతి ఒక్కరూ చెబుతుంటారు. దీనికి కారణం అగ్రహీరో అజిత్ కుమార్. ఆయనతో పనిచేసిన సమయంలో నన్ను అర్థం చేసుకుని ప్రోత్సహించిన తీరే నన్ను ఇలా నిలబెట్టింది. ఆ తర్వాత నా వద్ద పనిచేసే నలుగురు అసిస్టెంట్ దర్శకులు. ఆ నలుగురే 15 మంది అసిస్టెంట్ డైరెక్టర్లు చేసే పనిని రేయింబవుళ్ళు శ్రమించి చేస్తారు. ఈ చిత్రం ఇంత గ్రాండ్‌గా వచ్చిందంటే దానికి కారణం ఆ నలుగురు అసిస్టెంట్ డైరెక్టర్లే. ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చడానికి ప్రధాన కారణం నా స్నేహితుడు ఆదినారాయణ. రెండోది చిత్ర నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా. భారీ బడ్జెట్, పీరియాడిక్ చిత్రమైనా ఏమాత్రం వెనుకంజ వేయలేదు. జ్ఞానవేల్ రాజా నిర్మాతగా సిరుత్తై సినిమా తెరకెక్కించాను. అప్పటి నుంచి నా పేరు సిరుత్తై శివగా మారిపోయింది. 'కంగువా' తర్వాత మరో కొన్నేళ్ళ వరకు నా పేరు ఇండస్ట్రీలో నిలబడిపోతుందన్నారు. హీరో సూర్య మాట్లాడుతూ, 'ఈ చిత్రంలో విలన్‌గా బాబీ డియోల్ నటించడం మరిచిపోలేనిది. గొప్ప నటుడైనప్పటికీ ప్రతి ఒక్కరినీ కలుపుకుపోయారు. దేవీశ్రీ ప్రసాద్ సంగీతం సినిమాను మరో స్థాయికి తీసుకెళ్ళింది. ఇందులో నటించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు' అన్నారు. ఈ సందర్భంగా దేవీశ్రీ ప్రసాద్ ఆలపించిన పాట అభిమానులతో పాటు ఆహుతులను అలరించింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com